సూర్య www.suryaa.com 19 వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం | 7 నవంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 17

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం విదియ మ.2.28 వరకు, కృత్తిక ఉ.6.59, వర్జ్యం రా.9.53 నుంచి 11.22 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.19 నుంచి 9.05 వరకు తిరిగి మ.12.06 నుంచి 12.51 వరకు

## ముమ్మరంగా బీహార్

# తొలి విడత పోలింగ్

- ఓటు వేసిన జేడీయూ అధినేత, సీఎం నితీశ్ కుమార్, విపక్ష సీఎం అభ్యర్థి, ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్
- 14న కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందని తేజస్వీ ధీమా
- ఇద్దరు కొడుకులకు నా ఆశీర్వాదాలు ఉంటాయన్న రబ్రీ దేవి
- మోడీ, నీతీశ్ టీమే గెలుస్తుందంటూ సంజయ్ ఝా వ్యాఖ్యలు




6 లో


బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌లో జేడీయూ అధినేత, సీఎం నీతీశ్ కుమార్, విపక్ష సీఎం అభ్యర్థి, ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ సహా పలు పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు ఓట్లు వేశారు. తన సొంత జిల్లా బఖ్తియార్‌పుర్‌లోని మంజు సిన్హా ప్రాజెక్ట్ గర్ల్స్ హైస్కూల్‌లో ఉదయం 10:05 గంటలకు ముఖ్యమంత్రి నీతీశ్ ఓటు వేశారు. అనంతరం తన పూర్వీకుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడి నుంచి పట్నాకు తిరిగి వెళ్లారు. ఓటు వేయడం అనేది హక్కు మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్యంలోని పౌరుడి బాధ్యత కూడా అని పేర్కొంటూ సీఎం నీతీశ్ ట్వీట్ చేశారు. పట్నా వెటర్నరీ కళాశాలలోని పోలింగ్ బూత్‌లో విపక్ష సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్, ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, లాలూ సతీమణి రబ్రీ దేవి, రోహిణి ఆచార్య, మీసా భారతి, తేజస్వి యాదవ్ సతీమణి రాజశ్రీ ఓట్లు వేశారు.

## సంక్షేమంలో

# చంద్రబాబే టాప్

- సంక్షేమ పథకాల అమలులో జగన్ రికార్డు బద్దలు
- ఓబీసీ,బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమానికి భారీగా నిధులు వెచ్చింపు
- పీఆర్ఎస్ స్టేట్ ఫైనాన్స్ కమిటీ రిపోర్టు


సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర చంద్రబాబు నాయుడు ముందంజలో ఉన్నట్లు కొన్ని రిపోర్టులు తెలియజేస్తున్నాయి. ప్రజల అవస రాలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారు. దీనిపై ఇటీవల స్టేట్ ఫైనాన్స్ కమిటీ ఒక రిపోర్టును అందజేసింది. దీని ప్రకారం గత వైకాపాలనలోని వైయస్ జగన్ కంటే చంద్రబాబు ముందు వరసలో నిలవడంతో పాటు జగన్ రికార్డును తుడిపేశాడు. ఆ 2025ం26 సంవత్సరం స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నివేదికను పరిశీలిస్తే ఈ అంశాలు తెలుస్తాయి.ఈ రిపోర్టును ద్వారా తెలుస్తోంది. పీఆర్ఎస్ స్టేట్ ఫైనాన్స్ రిపోర్టు ప్రకారం ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షే మంలో భారీ పెరుగుదల కనిపిస్తోంది. సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా చెప్పుకునే మాజీ ముఖ్యమంత్రి జగన్మో హనరెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబు వెనక్కి నెట్టేస్తున్నారా? అంటే ఔననే సమాధానమే లభిస్తోంది.




2 లో

## న్యూయార్క్‌కు సాయం చేస్తాం

- మమ్దానీ గెలుపు తర్వాత వెనక్కి తగ్గిన ట్రంప్
- న్యూయార్క్ మేయర్ ఎన్నికల ఫలితాల తర్వాత ట్రంప్ వైఖరిలో మార్పు



6 లో



5 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు

- సెన్సెక్స్ 140 పాయింట్లపైగా, నిఫ్టీ 87 పాయింట్ల నష్టం
- మళ్లీ 4వేల డాలర్ల మార్కు ఎగువన ఔన్సు బంగారం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### ప్రభుత్వం "డ్రగ్స్ వద్దు బ్రో" అంటుంటే

## "డ్రగ్స్ తీసుకో బ్రో"అంటున్న వైసీపీ


- యువత జీవితాలను నాశనం చేసే పనిలో ఉన్న వైసీపీ నేతలు
- హెూం మంత్రి వంగల పూడి అనిత మండిపాటు



2 లో

నేటి యువతే రేపటి భవిష్యత్తు అని నమ్మిన సిద్ధాంతంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు, రాష్ట్ర ప్రజాప్రతినిధులంతా ఏకమై విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయిని సమూలంగా అంతమొందించాలని కట్టుబడి ఉన్నారని హెూం మంత్రి అనిత తెలిపారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది, అందుకే గత ఒకటిన్నర సంవత్సరంగా ఈ దిశలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తల్లిదండ్రులు ఒక పూట తిని మరొక పూట తినకుండా పిల్లలను చదివించి భవిష్యత్తు బాగుండాలని ఆశపడతారు. వారికి భరోసా, ధైర్యం కల్పించడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం. ఇందులో భాగంగా ఈగల్ వ్యవస్థను స్థాపించాం.

## అంతా ఇంతే!




జగన్ పేరు లేకుండా చేయడమే మన విజనా సార్

## ఉల్లి రైతులు


# ఆందోళన చెందొద్దు


- ఉల్లి రైతులు నష్టపోకూడదనే సంకల్పంతో సీఎం చంద్రబాబు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు
- కేవలం మార్కెట్ జోక్యం ద్వారా ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతుల్ని ఆదుకోలేదని హెక్టార్‌కి 50,000 ప్రకటించారు
- ఉల్లి రైతులు ధైర్యంగా ఉండాలి ప్రభుత్వం మీ వెంటే, మీ పక్షానే నిలుస్తోంది
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా

రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఆధైర్యపడాల్సిన అవసరం లేదని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం పక్కా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఉల్లి ధరలు పతనమైనప్పుడు రైతులు పడిన శ్రమ వృథా కాకుండా ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఉల్లిని కొనుగోలు చేసింది. రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఏ విధంగానూ నష్టపోకుండా రక్షించాలనే భావనతో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, ఒక క్వింటాకు ?1200 పెట్టి మార్కెటింగ్ శాఖ మరియు మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్‌లో సుమారు 18 కోట్ల విలువ గల ఉల్లిని ప్రభుత్వం సేకరించిందని, ఇప్పటికే 10 కోట్ల నగదును రైతుల ఖాతాలలో జమ చేసామని, మిగిలిన 8 కోట్లను అతి త్వరలోనే రైతులకు అందచేయనున్నట్లు మంత్రి తెలిపారు.




2 లో



"నీ ఆలోచనలు నీ జీవితం అవుతాయి."
- మహాత్మా గాంధీ




"విజయం కోసం ప్రయత్నం ఆపొద్దు."
- ఏపీజే అబ్దుల్ కలాం



"నువ్వు మారితే ప్రపంచం మారుతుంది."
- స్వామి వివేకానంద

# సంక్షేమంలో చంద్రబాబే టాప్

**● సంక్షేమ పథకాల అమలులో జగన్ రికార్డు బద్ధలు ● ఓబీసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమానికి భారీగా నిధులు వెచ్చింపు ● పీఆర్ఎస్ స్టేట్ ఫైనాన్స్ కమిటీ రిపోర్టు**



అమరావతిః సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర చంద్రబాబు నాయుడు ముందంజలో ఉన్నట్లు కొన్ని రిపోర్టులు తెలియజేస్తున్నాయి. ప్రజల అవస రాలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారు. దీనిపై ఇటీవల స్టేట్ ఫైనాన్స్ కమిటీ ఒక రిపోర్టును అందజేసింది. దీని ప్రకారం గత వైకాపాలనలోని వైయస్ జగన్ కంటే చంద్రబాబు ముందు వరసలో నిలవడంతో పాటు జగన్ రికార్డును తుడిపేశాడు. ఆ 2025ం26 సంవత్సరం స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నివేదికను పరిశీలిస్తే ఈ అంశాలు తెలుస్తాయి. ఈ రిపోర్టును ద్వారా తెలుస్తోంది. పీఆర్ఎస్ స్టేట్ ఫైనాన్స్ రిపోర్టు ప్రకారం ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమంలో భారీ పెరుగుదల కనిపిస్తోంది. సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా చెప్పుకునే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబు వెనక్కి నెట్టేస్తున్నారా? అంటే ఔననే సమాధానమే లభిస్తోంది. పీఆర్ఎస్ స్టేట్ ఫైనాన్స్ రిపోర్టు 2025-26 పరిశీలిస్తే కూటమి, వైసీపీ ప్రభుత్వాల మధ్య స్పష్టమైన తేడా కనిపిస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం కంటే ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎక్కువ నిధులు కేటాయిస్తున్నట్లు ఆ నివేదిక బయటపెట్టింది. దీంతో సంక్షేమ పథకాల పంపిణీ అంటే జగన్ మాత్రమే అని ఇన్నాళ్లు చెప్పుకున్న వైసీపీ.. ఇకపై వెనక్కి తగ్గాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయని అంటున్నారు. పీఆర్ఎస్ స్టేట్ ఫైనాన్స్ రిపోర్టు ప్రకారం ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమంలో భారీ పెరుగుదల కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం బడ్జెట్ లో మొత్తం 38 శాతాన్ని వెనకబడిన, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికే వెచ్చిస్తున్నట్లు స్పష్టమైంది. జగన్ హయాంలో ఈ మొత్తం చాలా తక్కువగా ఉందని ఆ నివేదిక బయటపెట్టింది. 2022-23 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం ఆయా వర్గాల సంక్షేమం కోసం 19 శాతం, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 17 శాతం మాత్రమే వెచ్చించింది. ఇది మొత్తం బడ్జెట్ లో 11 శాతం మాత్రమేనని చెబుతున్నారు. ఈ విషయంలో జగన్ ప్రభుత్వం కన్నా కూటమి ప్రభుత్వం 6 నుంచి 8 శాతం అదనంగా ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించింది ఈ అంకెలు చూస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రెట్టింపు సంక్షేమం జరిగినట్లేనని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. నిజానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వడం లేదని వైసీపీ నేతలు తరచూ విమర్శలు గుప్పిస్తున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలి ఏడాది సంక్షేమ పథకాలను ఎగ్గొట్టారని ఆరోపిస్తున్నారు. కానీ, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ రిపోర్టు ప్రకారం చూస్తే జగన్ ప్రభుత్వంలో కేటాయింపులు కన్నా, చంద్రబాబు సర్కారు చేసిన ఖర్చే ఎక్కువనే విషయం స్పష్టమవుతోంది. సామాజిక భద్రతా పెన్షన్లను ఏకకాలంలో రూ.వెయ్యి పెంచిన ముఖ్యమంత్రి ప్రతి ఒక్కరికీ రూ.4 వేలు చొప్పున పంపిణీ చేస్తున్నారు. ఈ విషయంలో దేశంలో అగ్రగామిగా రాష్ట్రం నిలిచింది. అదేవిధంగా తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15 వేలు చొప్పున పంపిణీ చేశారు. మరోవైపు మత్స్యకార భరోసా, అన్నదాతా సుఖీభవ, ఆటోడ్రైవర్ల సేవలో, స్త్రీశక్తి, దీపం-2 ఇలా ఒక్కో హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ వచ్చింది. తన ఎన్నికల హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం రెండో ఏడాదిలోకి అడుగు పెట్టిన వెంటనే సంక్షేమ పథకాల జాతరకు తెరతీయడంతో చంద్రబాబు గొప్ప రికార్డు సృష్టించినట్లు ప్రచారం జరుగుతోంది. తన పాలనలో బటన్లు నొక్కుతూ చాలా కష్టపడుతున్నానని జగన్ చెప్పేవారు. ఐదేళ్లలో రూ.2.70 లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల అకౌంట్లకే జమ చేసినట్లు వైసీపీ ప్రచారం చేసింది. అయితే చంద్రబాబు పాలనలో ఈ రికార్డులు అన్నీ చెరిగిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయని తాజా నివేదిక ప్రకారం అంచనా వేస్తున్నారు. ఒక్క ఏడాదిలోనే వైసీపీ ప్రభుత్వం కన్నా 6 నుంచి 8 శాతం అదనంగా ఖర్చుచేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం.. రానున్న కాలంలో మరింత ఎక్కువ ఖర్చు చేసే పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు. ఇదే సమయంలో జగన్ నిర్లక్ష్యం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నట్లు గుర్తు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థంగా వాడుకోవడం ద్వారా ఈ ఏడాది రూ.7,902 కోట్ల నిధులను ఏపీ రాబట్టుకుంది. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వానికి అదనపు శక్తి కలిగినట్లైందని అంటున్నారు. గత సెల్ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నేతలు సంయుక్తంగా విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం 50 సంవత్సరాలు నిండిన బీసీలకు సామాజిక పింఛన్లు అందజేస్తే ఇప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రికార్డులు ఎవరు అధిగమించలేరు అని చెప్పాలి. నిరుద్యోగ భృతి, మహిళలకు భరోసా నెలకు రూ.1500 చొప్పున ఇస్తే అది కూడా ఒక రికార్డే అవుతుంది.

# ప్రభుత్వం "డ్రగ్స్ వద్దు బ్రో" అంటుంటే "డ్రగ్స్ తీసుకో బ్రో"అంటున్న వైసీపీ

**● యువత జీవితాలను నాశనం చేసే పనిలో ఉన్న వైసీపీ నేతలు ● హెూం మంత్రి వంగల పూడి అనిత మండిపాటు**



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్,నవంబర్ 06 :- నేటి యువతే రేపటి భవిష్యత్తు అని నమ్మిన సిద్ధాంతంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు, రాష్ట్ర ప్రజాప్రతినిధులంతా ఏకమై విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయిని సమూలంగా అంతమొందించాలని కట్టుబడి ఉన్నారని హెూం మంత్రి అనిత తెలిపారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది, అందుకే గత ఒకటిన్నర సంవత్సరంగా ఈ దిశలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తల్లిదండ్రులు ఒక పూట తిని మరొక పూట తినకుండా పిల్లలను చదివించి భవిష్యత్తు బాగుండాలని ఆశపడతారు. వారికి భరోసా, ధైర్యం కల్పించడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం. ఇందులో భాగంగా ఈగల్ వ్యవస్థను స్థాపించాం, దీని ఫలితంగా గంజా సాగును జీరో స్థాయికి తగ్గించాం. ముఖ్యమంత్రి దిశానిర్దేశంతో "డ్రగ్స్ వద్దు బ్రో" నినాదాన్ని స్కూల్ స్థాయికి తీసుకెళ్లాం. 50 వేల స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, డ్రగ్స్ నష్టాలు, ఎన్డీపీఎస్ చట్టాల గురించి విద్యార్థులకు తెలియజేశామని వివరించారు. యువగళం పాదయాత్ర సమయంలో చిత్తూరు జిల్లాలో ఒక తల్లి మొహం ముసుగు వేసుకొని తన ఆడబిడ్డను తీసుకొచ్చి, గంజా అలవాటు కారణంగా స్కూలు దూరమై లైంగిక దాడులు ఎదుర్కొంటున్న విషయం వెల్లడించి, "నా బిడ్డను కాపాడండి" అని వేడుకుంది. ఆ ఆవేదన చూసి రాష్ట్రంలో డ్రగ్స్ పేరు కూడా వినిపించకుండా చేయాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని వివరించారు. ఈగల్ సంస్థను ఐజీ స్థాయి అధికారితో ఏర్పాటు చేసి పూర్తి అధికారాలు కల్పించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం "డ్రగ్స్ వద్దు బ్రో" అంటుంటే, "డ్రగ్స్ తీసుకో బ్రో" అని యువతను నాశనం చేస్తున్నది వైసీపీ అని దుయ్యబట్టారు. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చి, పాఠశాల విద్యార్థుల బ్యాగుల్లోకి డ్రగ్స్ కల్చర్ తీసుకొచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తు గురించి మాట్లాడే అర్హత లేని పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి ఏ మొహం పెట్టుకొని యువతతో ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని ప్రశ్నించారు. వైసీపీ విద్యార్థి విభాగం విశాఖ జిల్లా అధ్యక్షుడు పులగం కొండారెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులను టార్గెట్ చేసి డ్రగ్స్ దందా నడిపిస్తూ ఈగల్ విభాగానికి పట్టుబడ్డాడు. ఇది జగన్‌కు తెలియదా? ఆయనకు తెలియకుండానే విద్యార్థి విభాగాధ్యక్షుడు దందా నడిపాడా అని ప్రశ్నించారు. విశాఖ కాలేజీల్లో తల్లిదండ్రులు కడుపు కట్టుకొని చదివిస్తుంటే, విద్యార్థి సంఘాల ముసుగులో డ్రగ్స్ అలవాటు చేస్తున్న వైసీపీ నాయకులతో మీటింగ్ పెడుతున్న జగన్మోహన్ రెడ్డికి సిగ్గు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క రోజైన యువత భవిష్యత్తు కోసం ఆలోచించాడా జగన్మోహన్ రెడ్డి అని ప్రశ్నించారు. రాష్ట్ర యువతపై ప్రేమ ఉంటే డ్రగ్స్ దందాలో దొరికిన కొండారెడ్డిని ఎందుకు సస్పెండ్ చేయలేదు? కొండారెడ్డి జగన్మోహన్ రెడ్డికి దగ్గరి వ్యక్తి కాదా అని దుయ్యబట్టారు. ఇలాంటి వారితోనే గంజాయిని పెంచి పోషిస్తున్నారు. సిగ్గులేకుండా యువతతో మీటింగ్ పెట్టుకుంటున్నాడా జగన్ అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండేవి. ఐదేళ్లలో డ్రగ్స్ మీద ఒక్క రివ్యూ మీటింగ్ కూడా నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ఆరుగురు మంత్రులతో సబ్ కమిటీ ఏర్పాటు చేసి, ఈగల్, టాస్క్‌ఫోర్స్, రైల్వేలతో సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్, గంజా ఎక్కడ దొరికినా పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైసీపీ పాలనలో అమాయక విద్యార్థులను టార్గెట్ చేసి యూనివర్సిటీల్లో దందా నడిపి జీవితాలు నాశనం చేశారు. ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం శిక్ష పడితే వారి భవిష్యత్తు పోతుందని జగన్మోహన్ రెడ్డి ఆలోచించాడా అని ప్రశ్నించారు. వైసీపీ ముఠా ధనదాహం వల్లే విద్యార్థుల జీవితాలు నాశనం అయినాయని దుయ్యబట్టారు. డ్రగ్స్, భూకబ్జాలు, రౌడీయిజం, హత్యలకు నడిపించుకోవడానికే విశాఖను రాజధాని చేస్తానన్నాడా జగన్ అని ప్రశ్నించారు. విశాఖను ఎకనామిక్, ఇండస్ట్రియల్ హబ్‌గా తయారు చేయడానికి ముఖ్యమంత్రి, ఐటీ మంత్రి నారా లోకేష్ గారు ప్రపంచ దేశాలు తిరిగి కంపెనీలు తీసుకొస్తున్నారని ప్రస్తావించారు. టీసీఎస్, స్టీల్ ఫ్యాక్టరీ, ఏటీసీ టైర్స్ వంటి సంస్థలతో లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని తెలిపారు. కూటమి పాలనలో రాష్ట్రం చుట్టుపక్కల రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. వైసీపీ లాంటి పార్టీలు, వ్యక్తులతో పిల్లలను దూరంగా ఉంచండని ఆమె హితవు పలికారు. జగన్ తప్పుడు ప్రచారాలు, ఫేక్ న్యూస్‌తో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. ఏలూరు, కర్నూలు ఘటనల్లో తప్పుడు ఆర్టికల్స్ రాసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై కేసులు పెడతామని హెచ్చరించారు. కొండారెడ్డిని సస్పెండ్ చేయకపోవడం డ్రగ్స్‌కు జగన్మోహన్ రెడ్డి పరోక్ష మద్దతే అని దుయ్యబట్టారు. ఎవరైనా డ్రగ్స్‌తో దందా నడిపిస్తే ఈగల్ కన్ను గమనిస్తుందని ఆమె హెచ్చరించారు. యువత భవిష్యత్తు కాపాడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ


**● ఏపీ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు సమావేశంలో - సిఎస్ విజయా నంద్**
**● 974 కి.మీల సుదూర సముద్ర తీరం మనకి అనుకూలం**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు శరవేగంగా ప్రయత్నాలు జరుగుతున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు మొదటి సమావేశం గురువారం ఎపి సచివాలయంలో జరిగింది. ఈసమావేశంలో ఎపిలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అందుకు సంబంధించి చేపట్టిన ప్రాజెక్టులు తదితర అంశాలపై ఈఅడ్వయిజరీ కమిటీ చర్చించింది. ముఖ్యంగా 2030 నాటికి ఎపిని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో భారతదేశంలో అగ్రగామిని చేయాలనే లక్ష్యంతో ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ను ప్రకటించడం తోపాటు ప్రత్యేకంగా ఒక అడ్వయిజరీ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. 2027 నాటికి 2 గిగావాట్ ఎలెక్ట్రోలైజర్ తయారీ సామర్థ్యం ఏర్పర్చడం,2029 నాటికి సుమారు 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ) గీన్ హైడ్రోజన్" ఉత్పత్తి లక్ష్యంతో పనిచేయడం జరుగుతోంది. ఈసందర్భంగా నీతి ఆయోగ్ సభ్యులు మరియు ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు చైర్మన్ డా.వికె సరస్వత్ మాట్లాడుతూ ఎపి బయోమాస్ విషయంలో దేశంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి బయోమాస్ ఎంతో ఉపయోగపడుతుందని తద్వారా రైతుల ఆదాయం పెరగడం తోపాటు ఉపాది అవకాశాలు కూడా మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ను స్థానికంగా గల స్టీల్ ప్లాంట్లు,ఎరువుల తయారీ పరిశ్రమలు,ఓడరేవులు పెద్దఎత్తున వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. గ్రీన్ హైడ్రోజన్ వినియోగించే పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం కూడా నేషనల్ హైడ్రోజన్ మిషన్ కింద తగిన ప్రోత్సాహకాలను అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు కో చైర్మన్ కె.విజయానంద్ మాట్లాడుతూ ఎపిని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ను చేయడం జరిగిందని తెలిపారు. ఎపిలో సోలార్,విండ్,పంప్డ్ ఎనర్జీ స్టోరేజికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని వివరించారు. అదే విధంగా 974 కి.మీల సుదూర సముద్రతీరాన్ని కలిగి ఉండడం కూడా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఒక మంచి అవకాశంగా పేర్కొన్నారు. ఇప్పటికే కర్నూల్ లో ఒక గిగావాట్ సామర్ధ్యంతో కూడిన పంప్డ్ స్టోరేజి ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ద్వారా విశాఖపట్నం సమీపంలోని "పూడిమడక" వద్ద హైడ్రోజన్ హబ్ రూపొందించబడుతోంది. రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడితో 20 %+ఔ% రీన్యువబుల్ ఎనర్జీ సామర్థ్యంతో రోజుకు సుమారు 1,500 టన్నుల "గీన్ హైడ్రోజన్" ఉత్పత్తికి కృషి జరుగుతోందని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్"ను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా విదేశీ దిగుమతులు తగ్గి స్థానిక వినియోగం గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అదే విధంగా రీన్యువబుల్ ఎనర్జీ వనరులు అధికంగా ఉన్న రాష్ట్రంగా ఎపికి మరింత గుర్తింపు వస్తుందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. ఎపి గ్రీన్ కో ఎయం డా.రామ్ కుమార్ మాట్లాడుతూ కాకినాడలోని ఎన్ఎప్సిఎల్ ఎరువుల కర్మాగారాన్ని 1 మిలియన్ టన్నుల అమోనియా ప్లాంట్ గా కన్వర్ట్ చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా కాకినాడ కేంద్రంగా గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. ఈనెల 14,15 తేదీల్లో విశాఖలో జరిగే సిఐఐ సదస్సులో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి కొన్ని ఎంఓయులు జరగనున్నట్టు చెప్పారు. అంతకు ముందు ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ దాని రోడ్ మ్యాప్(2025-29) గురించి మెంబర్ సెక్రటరీ ప్రొ.డి.నారాయణ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఇంధన ఉత్పత్తికి గల అవకాశాలు తదితర అంశాలను వివరించారు. ఈసమావేశంలో అడ్వయిజరీ బోర్డు సభ్యులు డా.ఆర్కె మల్హోత్ర,డా.ఆశిస్ లెలే,సుజిత్ పిళ్లై,జెకె శ్రీవాస్తవ తదితరులు హైడ్రోజన్ ఇంధన ఉత్పత్తికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఇంకా ఈసమావేశంలో న్యూ రెన్యువల్ ఎనర్జీ డెవల్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఎపి(నెరెడ్ క్యాప్)విసి అండ్ ఎండి డా.కమలాకర్ బాబు,రాష్ట్ర ఐఅండ్ఐ కార్యదర్శి డా.ఎన్. యువరాజ్,డిఎంఆర్ పాండా తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతులు ఆందోళన చెందొద్దు

**● ఉల్లి రైతులు నష్టపోకూడదనే సంకల్పంతో సీఎం చంద్రబాబు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు ● కేవలం మార్కెట్ జోక్యం ద్వారా ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతుల్ని ఆదుకోలేదని హెక్టార్‌కి 50,000 ప్రకటించారు ● ఉల్లి రైతులు ధైర్యంగా ఉండాలి ప్రభుత్వం మీ వెంటే, మీ పక్షానే నిలుస్తోంది ● వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఆధైర్యపడాల్సిన అవసరం లేదని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం పక్కా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఉల్లి ధరలు పతనమైనప్పుడు రైతులు పడిన శ్రమ వృథా కాకుండా ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఉల్లిని కొనుగోలు చేసింది. రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఏ విధంగానూ నష్టపోకుండా రక్షించాలనే భావనతో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, ఒక క్వింటాకు ?1200 పెట్టి మార్కెటింగ్ శాఖ మరియు మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్‌లో సుమారు 18 కోట్ల విలువ గల ఉల్లిని ప్రభుత్వం సేకరించిందని, ఇప్పటికే 10 కోట్ల నగదును రైతుల ఖాతాలలో జమ చేసామని, మిగిలిన 8 కోట్లను అతి త్వరలోనే రైతులకు అందచేయనున్నట్లు మంత్రి తెలిపారు. కేవలం మార్కెట్ జోక్యం ద్వారా ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతులని ఆదుకోలేదని సీఎం చంద్రబాబు గ్రహించి గతంలో ఏ ప్రభుత్వం తీసుకోనటువంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని ప్రతి హెక్టారుకు 50 వేలు అందచేయాలని నిర్ణయించారని, దీనితో వేలాది మంది ముఖ్యంగా కర్నూలు ,కడప రైతులు పంట పాడై భారీ నష్టాల బారిన పడకుండా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుందని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా, ఉల్లి రైతులకు హెక్టార్‌కు ?50,000 చొప్పున నష్టపరిహారం అందించేందుకు తీసుకున్న నిర్ణయం రైతుకు నిజమైన అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో కర్నూలు జిల్లాలో 15232 హెక్టార్లలో, 23316 మంది రైతులకు 76.16 కోట్లు, కడప జిల్లాలో 5681 హెక్టార్లలో, 6400 మంది రైతులకు 28.41 కోట్లు మొత్తంగా 20,913 హెక్టార్లలో, 29,716 మంది రైతులకు ?104.57 కోట్ల రూపాయల లబ్ధి పొందబోతున్నారని, త్వరలోనే డబ్బులను రైతులకు అందచేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉల్లి పంటకు సంబంధించిన సమస్యలను ఆయా జిల్లాలో ప్రత్యేకంగా మానిటర్ చేయడానికి ప్రక్రియ మొదలుపెట్టామని అన్నారు. వాతావరణ మార్పులు, అనుకోని మార్కెట్ పరిస్థితులు వచ్చినా కూడా ప్రభుత్వం రైతు పక్షానే నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఉల్లి రైతులు ధైర్యంగా ఉండాలి. మీ సమస్యలు మా సమస్యలే. పంటకు తగిన రక్షణ, సరైన ధర కల్పించేందుకు ప్రభుత్వం మీతో ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. 2020లో వైసీపీ ప్రభుత్వం ఉల్లి ధర పడిపోయినప్పుడు కేవలం క్వింటాకు ?770 మద్దతు ధర ప్రకటించి రైతులు దగ్గర ఉల్లి కొనుగోలు చేయకుండా మోసం చేశారు అని మంత్రి విమర్శించారు. జగన్ హయాంలో మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుండి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే కొనుగోలు చేసి, రైతులకు కేవలం ?75 లక్షలు మాత్రమే చెల్లించారని ఆయన తీవ్రమైన విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం క్వింటాకు 770 రూపాయలు నిర్ణయఇస్తే , రైతుల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు ప్రత్యేక నిర్ణయంతో క్వింటాకు ?1200 పెట్టి మార్క్‌ఫెడ్ ద్వారా భారీగా కొనుగోలు జరిపించారని అది సరిపోదని హెక్టార్ కి రూ.50,000 సహాయంగా ఇస్తున్నాము అని మంత్రి గుర్తుచేశారు.

## రెండేళ్ళలో కీలక ప్రాజెక్టులు పూర్తి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించి పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిచేసేలా అధికారులకు దిశా, నిర్దేశం చేయనున్నారని తెలిపారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. గురువారం అమరావతి సచివాలయంలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల పురోగతిపై సంబందిత అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష, సమావేశం నిర్వహించారాయన. గత 5ఏళ్ళ వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర లో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా, నాడు 2014-19 టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు చేపట్టిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను సైతం జగన్ నిలిపేశాడు అని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం చంద్రబాబు ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, రాబోయే రెండేళ్ళలో రూ.2వేల కోట్లు పైగా ఖర్చు చేసి, కీలక ప్రాజెక్టులు పూర్తి చేయాలని సూచించారని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు. బిఆర్ఆర్ వంశధార, తోటపల్లి, వంశధార-నాగావళి లింక్, జంఝావతి రిజర్వాయర్, హిరమండలం లిఫ్ట్, నాగావళి- చంపావతి, మహేంద్ర తనయ, తారకరామతీర్థసాగర్, మడ్డువలస రిజర్వాయర్, వంటి కీలకమైన ప్రాజెక్టులను పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాం అని అన్నారు. ఈ 9 ప్రాజెక్టులను ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా గుర్తించి, ఆయా ప్రాజెక్టుల పనులతో పాటు, ఆర్అండ్ఆర్ మరియు మిగిలిన పనులపై సైతం ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రలో 1.24 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి రావడంతో పాటు, మరో 2.48లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమౌతుంది అని గుర్తించామన్నారు. ఇలా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడంతో పాటు, కరువుప్రాంతాలకు ప్రయోజనం కల్గించే ఈ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందిని, గత వైసిపి ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని విధ్వంసం చేస్తే, కూటమి ప్రభుత్వం చివరి ఎకరం వరకు సాగు నీరందించేలా ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతోందని తెలిపారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు సిఈ, ఎస్ఈలు, ఈఈలు మరియు ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.


## ఏపీలో గ్రామ సచివాలయాల పేరు మార్పు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో గ్రామ సచివాలయాల పేరు మారబోతోంది. గత వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయాల వ్యవస్థలో కీలక మార్పులు చేస్తున్న కూటమి సర్కార్ ఇప్పుడు వాటి పేరు మార్చేందుకు సిద్ధమైంది. ఇవాళ మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో నిర్వహించిన డేటా డ్రివెన్ సదస్సులో సీఎం చంద్రబాబు ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. దీన్ని త్వరలోనే అమల్లోకి తీసుకొచ్చేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న గ్రామ సచివాలయాల పేరును విజన్ యూనిట్స్ గా మార్చాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు ఇవాళ జరిగిన సమావేశంలో ప్రకటన చేశారు. గ్రామ సచివాలయాల పేరు మార్చుతున్నామని, ఇక నుండి వీటిని విజన్ యూనిట్స్ గా పిలుస్తామని ఆయన తెలిపారు. సమర్థంగా ప్రజలకు సేవలు అందించే కేంద్రాలుగా వీటిని రూపొందిస్తామని చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రంలో 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థతో పాటు వాలంటీర్ల వ్యవస్థను కూడా తీసుకొచ్చింది. ఐదేళ్ల పాటు విజయవంతంగా సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందించడం, సర్వేల నిర్వహణతో పాటు పలు అంశాల్లో ఇవి ప్రజలకు ఉపయోగపడ్డాయి. అయితే జగన్ తెచ్చిన వాలంటీర్ల వ్యవస్థ వైసీపీకి అనుకూలంగా మారడంతో అప్పట్లో విపక్షంలో ఉన్న కూటమి పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీ దీనిపై తీవ్ర విమర్శలు చేసేవి. సచివాలయ వ్యవస్థ విషయంలో మాత్రం అంతగా విమర్శలు రాలేదు. కానీ గత ఎన్నికల్లో కూటమి సర్కార్ విజయం తర్వాత వాలంటీర్లకు ఇచ్చిన 10 వేలకు జీతం పెంపు సహా పలు హామీల్ని చంద్రబాబు పక్కనబెట్టేశారు. అనంతరం సచివాలయ వ్యవస్థలో ప్రక్షాళన చేపట్టారు. ఉద్యోగుల మార్పులతో పాటు సచివాలయాల పనితీరులోనూ మార్పులు చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు ఏకంగా గ్రామ సచివాలయాల పేరును మార్చాలని తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశమవుతోంది. ఇప్పటికే వైసీపీ హయాంలో పెట్టిన పలు ఊర్ల పేర్లను మార్చేసిన కూటమి సర్కార్ ఇప్పుడు సచివాలయాల పేరును కూడా మారుస్తుండటం చర్చకు దారి తీస్తోంది.

## రాజకీయ రంగులు లేకుండా విద్యార్థులకు యూనిఫార్మ్

**● రూ. 4.75 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన ● 90 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ● ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి**




అద్దంకి: రాష్ట్ర చరిత్రలో రాజకీయ రంగులతో సంబంధం లేకుండా పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫార్మ్, బెల్ట్, బ్యాగ్ అందించామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మెరుగైన విద్య వ్యవస్థను నెలకొల్పేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని తెలిపారు. గురువారం నాడు అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ మండలం కొప్పెరపాడు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు 430 సైకిళ్లను ఉచితంగా మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో పాటు నెడ్ క్యాప్ సంస్థల సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించామని అన్నారు. వీటితో పాటు మరో 9 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని మంత్రి విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించేందుకు మెగా డీఎస్సీ ద్వారా 16,300 కు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం 90 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు, ఎల్వోసీలను అందజేశారు. లిరూ. 4.75 కోట్లతో బీటీ రోడ్డులి బల్లికురవ మండలం కొత్తూరు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రూ. 4.75 కోట్ల వ్యయంతో కొప్పెరపాడు %-% జమ్మలమడక గ్రామాల మధ్య నిర్మించనున్న ఈ బీటీ రోడ్డు పూర్తయితే స్థానిక ప్రజల రాకపోకలు మరింత సులభతరం కానున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గంలో బీటీ రోడ్ల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కోరిన వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు. అనంతరం కొత్తూరులో వ్యవసాయ సహకార పరపతి సంఘం గోడౌన్‌లో ఎరువుల నిల్వలను మంత్రి గొట్టిపాటి స్వయంగా పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి వారికి అవసరమైన ఎరువులు సమయానికి అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



"జ్ఞానం అంటే శక్తి."
- ఫ్రాన్సిస్ బేకన్



"నిజాయితీ గల జీవితం ఎప్పుడూ గెలుస్తుంది."
- అబ్రహం లింకన్



"మార్పు ఒక సహజ ప్రక్రియ."
- చార్ల్స్ డార్విన్



# నాకు హార్డ్ వర్క్ అవసరం లేదు.. స్మార్ట్ వర్క్ కావాలి

**అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు**



అమరావతి : పౌరులకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక ప్రణాళికలతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వచ్చే జనవరి నుంచి అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ ప్రారంభించబోతున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. అమరావతిలోని సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%౯౦% "గత ప్రభుత్వం చేసిన తప్పులను దిద్దుతూ ముందుకు వెళ్తున్నాం. నాకు హార్డ్ వర్క్ అవసరం లేదు.. స్మార్ట్ వర్క్ కావాలి. అధికారులు ఈ విధానాన్ని అమలు చేసే విధంగా చూడాలన్నారు. సందేహాలుంటే ఆర్టీజీఎస్ లో నివృత్తి చేసుకోవాలి. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకం. " అని అన్నారు."డేటా ఆధారిత పాలన"పై నిర్వహించిన సదస్సులో ఆయన కీలక సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి గ్రామ సచివాలయాలను "విజన్ యూనిట్లు"గా మార్చి, సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. టెక్నాలజీని ఉపయోగించడం వల్లే ఇటీవల సంభవించిన తుఫాన్ సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని ఆయన గుర్తుచేశారు.డేటా ఆధారిత పాలన భవిష్యత్తుకు అత్యంత కీలకమని నొక్కిచెప్పిన సీఎం, వచ్చే జనవరి నుంచే అమరావతిలో క్వాంటం కంప్యూటర్లు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా వనరులను సమర్థంగా వినియోగిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ విధ్వంసాన్ని చక్కదిద్దుతూ, "2047 విజన్ డాక్యుమెంట్" లక్ష్యాలకు అనుగుణంగా నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలని అధికారులను కోరారు. "సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలి. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్గా మార్చి సమర్థంగా వాడాలి. ఇటీవల తుపానులో సాంకేతికతతో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగాం. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకమైన అంశంగా మారింది. రియల్టైమ్ గవర్నెన్స్తో పౌరుల డేటా పొందుపరిచాం. 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చాం. డిజిలాకర్లో విద్యార్థుల అన్ని ధ్రువపత్రాలు, ప్రజల హెల్త్ రికార్డులు ఉండాలి. వైద్యుడి వద్దకు వెళితే డిజిలాకర్లో హెల్త్ రికార్డులు లభించాలి. వీలైనంత త్వరగా దస్త్రాలు పూర్తి చేస్తే ప్రభావవంతంగా ఉంటుంది. డేటా లేక్లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా టెక్నాలజీని వినియోగించాలి. రూల్ ప్రకారం లేకపోవడం వల్ల 60-70 శాతం పనులు లిటిగేషన్లలోఉంటున్నాయి. ఏఐని వాడితే జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చు. దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలు రూపొందించాం. 2017 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల మేరకు అందరూ పనిచేయాలి. టాస్కోఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ను అమలు చేస్తాం. ప్రతి నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్కోఫోర్స్ పనిచేస్తుంది" అని సీఎం చంద్రబాబు చెప్పారు.ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారితో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి, ఆయా శాఖలు వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు.

# 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 20న తిరుచానూరు అమ్మవారిని, 21న శ్రీవారి దర్శనం ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు.పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు.రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీనే

**● దగదర్తిలో మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ చిత్రపటాలకు మంత్రి లోకేష్ నివాళులు ● కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి ● మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలిచి రాజకీయంగా పైకి తీసుకువస్తామని హామీ**

దగదర్తి : నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీనే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన సోదరుని కుమారుడు భానుచందర్ చిత్రపటాలకు పూలదండ వేసి మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. సుబ్బానాయుడు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కానీ కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీకే బలమైన కార్యకర్తలు ఉన్నారు. ఆ పసుపు జెండా చూస్తేనే తెలుగుదేశం కార్యకర్తలకు ఒక ఎమోషన్. మొన్నటి మహానాడులో కూడా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడేది తెలుగుదేశం పార్టీ. 2014లో కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటుచేశాం. ఇప్పటికే కార్యకర్తల సంక్షేమం కోసం రూ.135 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. అంతేకాకుండా గతంలో ఫ్యాక్షన్ దాడుల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్ లో ఓ మోడల్ స్కూల్ ఏర్పాటుచేసి కార్పోరేట్ విద్య అందిస్తున్నాం. అందులో చదువుకున్న వారు ప్రయోజకులుగా మారారు. నా యువగళం పాదయాత్రలో కూడా కళ్లారా చూశా. ఆనాడు ప్రభాకర్ అన్నను వారి పిల్లల ముందే నరికి చంపితే.. పిల్లలను పార్టీ చదివించింది. వారు డెలాయిట్ లో, యాక్సెంచర్ కంపెనీల్లో పనిచేసే పరిస్థితి.

**క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు మాలేపాటి సుబ్బానాయుడు గారు**

సుబ్బానాయుడు అన్న ఈ రోజు మన మధ్య లేరు. మనం ఆయన్ను కోల్పోయాం. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు సుబ్బానాయుడు గారు. నేను ప్రత్యక్ష రాజకీయాల్లోకి 2013లో వచ్చాను. సుబ్బానాయుడు గారు నాకు దగ్గరగా ఉండేవారు. ఆయనతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడుకునే వాళ్లం. మొన్న కేబినెట్ మీటింగ్ లో ఉన్నప్పుడు సుబ్బానాయుడు అన్నకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని సమాచారం తెలిసిన వెంటనే వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించాను. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చెప్పాను. ఆయన్ను కోల్పోవడం చాలా బాధాకరం. అది చూసి భానుని కూడా తెలుగుదేశం పార్టీ కోల్పోవడం చాలా బాధాకరం. రాష్ట్రంలో, నియోజకవర్గంలో బలమైన నాయకుడిని కోల్పోయాం. మండల పార్టీ అధ్యక్షుడిగా, పార్టీ ఉపాధ్యక్షుడిగా, ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ గా పార్టీకి, ప్రజలకు అనేక సేవలు అందించారు. 2019 నుంచి 2024 వరకు ఇఆనాటి పాలకులపై పెద్దఎత్తున పోరాటం చేశారు. అందులో నన్ను కూడా భాగస్వామిగా చేశారు. దారి విషయంలో ఆనాడు టీడీపీ కార్యకర్త కరుణాకర్ కుటుంబాన్ని వైసీపీ నేతలు వేధింపులకు గురిచేసినప్పుడు ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. ఆనాడు సుబ్బానాయుడు గారి నాయకత్వంలో మేమందరం ఆ కుటుంబానికి అండగా నిలిచాం. ఎవరి దగ్గర భూమి పత్రాలు తాకట్టుపెట్టించారో దానిని సుబ్బానాయుడు గారు సొంత నిధులతో విడిపించారు. తర్వాత చంద్రబాబునాయుడు గారు నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చినా, ఏ కార్యక్రమం చేసినా పెద్దఎత్తున జయప్రదం చేసేందుకు ఒక ఇంఛార్జ్ గా ఆయన చాలా కష్టపడ్డారు. నేను యువగళం పాదయాత్రలో నియోజకవర్గానికి వచ్చినప్పుడు నాతో ఐదు రోజులు.. మూడు పూటలా నాతోనే ఉన్నారు. నియోజకవర్గ, జిల్లా సమస్యలపై మేం చర్చించాం. జిల్లాలో ఎక్కడ పాదయాత్ర చేసినా నాతో కలిసి నడిచారు. పది రోజులకు ఒకసారి వచ్చి పాదయాత్ర ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకునేవారు.

సుబ్బానాయుడు గారి కుటుంబానికి అండగా నిలిచి రాజకీయంగా పైకి తీసుకువస్తాం. ఇది మాకో పరీక్ష, కుటుంబానికో పరీక్ష. మాకు దేవుడు జయించే శక్తి ఇచ్చాడు. సుబ్బానాయుడు గారి కుటుంబానికి అండగా నిలబడటమే కాదు.. కుటుంబాన్ని



రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నా బాధ్యతలు నిర్వర్తిస్తా. కొంతమంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారు. అన్నీ గమనిస్తున్నాం. దీనివెనుక ఎవరున్నా కఠిన చర్యలు తీసుకుంటాం. కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. కుటుంబానికి అండగా నిలబడతాం. రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత వ్యక్తిగతంగా తాను తీసుకుంటానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్, ఎమ్మెల్సీలు బీద రవిచంద్రయాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కావలి పర్యటనకు బయలుదేరిన మంత్రి నారా లోకేష్ కు పార్టీ నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా స్వాగతం పలికారు.

# ఇకపై "విజన్ యూనిట్స్"గా గ్రామ సచివాలయాలు

**పేరు మార్చాలని ఏపీ సర్కార్ సంచలనం..**



అమరావతి : ఆంధ్రప్రదేశ్లో గ్రామ సచివాల యాల వ్యవస్థకు కొత్త రూపురేఖలు ఇవ్వడానికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గ్రామ సచివాలయాలకు కొత్త పేరు పెట్టే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. ఇకపై వాటిని "విజన్ యూనిట్స్" పిలవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జరిగిన మంత్రులు, అధికారుల సమీక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఆయన మాట్లాడుతూ, "గ్రామ సచివాలయాల వ్యవస్థ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించే విధంగా రూపకల్పన చేయాలి. అందుకే వాటిని విజన్ యూనిట్స్గా మార్చుతున్నాం. ఇవి భవిష్యత్తులో ప్రజా సేవలకు కేంద్ర బిందువుగా నిలుస్తాయి" అని చెప్పారు.ఇకపై ఈ విజన్ యూనిట్స్ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా, సమర్థంగా అందించేందుకు ప్రత్యేక సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. పౌరులకు అవసరమైన సంక్షేమ పథకాలు, రికార్డులు, సర్టిఫికేట్లు, ప్రభుత్వ సహాయ పథకాలను ఒకే వేదికపై అందించే విధంగా ఈ యూనిట్స్ పని చేయనున్నాయి. సీఎం చంద్రబాబు విజన్ యూనిట్స్ రాష్ట్ర భవిష్యత్ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తాయని, గ్రామస్థాయి పాలనను ఆధునిక సాంకేతికతతో మిళితం చేస్తామని తెలిపారు.

# పత్తి రైతుల ఇబ్బందులు నివారించాలి

**కేంద్రానికి లేఖ రాసిన మంత్రి అచ్చెన్నాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని, వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాల మరియు మత్స్య శాఖల మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ గకి లేఖ రాశారు. 2025-26 ఖరీఫ్ సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు జరగగా, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందని తెలిపారు. అయితే మొంథా తుఫాన్ ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతినడంతో రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తిని విక్రయించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం యాప్ మరియు ఆధార్ ఆధారిత ఈ-పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు పూర్తిగా డిజిటలైజ్ చేయబడిన విధానంలో నిర్వహిస్తున్నదని. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాపాస్ కిసాన్ యాప్ ను రాష్ట్ర సీఎం యాప్ తో అనుసంధానం చేసిన తర్వాత కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

**రైతుల సౌకర్యం కోసం ఈ చర్యలు తీసుకోవాలని వినతి**

1. కాపాస్ కిసాన్ యాప్ నుండి సీఎం యాప్కు రైతు వివరాలు రియల్ టైమ్లో సమన్వయం అయ్యేలా చేయాలి. 2. రైతులు తమ సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునే విధంగా మ్యాపింగ్ చేయాలి. 3. L1, L2, L3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. 4. కాపాస్ కిసాన్ యాప్ కోసం గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలి.

# వసతి గృహాల విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యంపై దృష్టి

**● సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ ● కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 143 కోట్ల కేటాయింపు ● గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేశాం ● అంబేద్కర్ గురుకులాల్లో నీట్, ఐఐటీ ఎక్సలెన్సీ సెంటర్లు 10కి పెంచాం ● పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నది సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం ● కూటమి ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ఎంత ఖర్చునైనా భరిస్తుంది : మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



ఒంగోలు: లిపల్నాడు జిల్లా అమరావతిలోని డా.బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రిలి పల్నాడు/ అమరావతి, నవంబర్ 06 : డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. గురువారం నాడు పల్నాడు జిల్లా అమరావతిలోని డా.బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మంత్రి డీఎస్ బీవీ స్వామి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది, మరుగుదొడ్లు, తరగతి గదులు మంత్రి పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.....కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే అంబేద్కర్ గురుకులాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల కోసం రూ 400 కోట్లు కేటాయించాం.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. రాష్ట్రంలోని గురుకులాల్లో నీట్, ఐఐటీ ఎక్సలెన్సీ సెంటర్లు 10 కి పెంచాం. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఉమ్మడి జిల్లాకొక ప్రత్యేక వైద్య అధికారిని నియమించాం.పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నది సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని, కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు కోసం ఎంతకైనా ఖర్చునైనా భరిస్తుందన్నారు. విద్యార్థుల తన దృష్టికి తీసుకు వచ్చిన పాఠశాలలోని సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.



# 8న రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల ఎనిమిదో తేదీన భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పం దుగగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభు త్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్ర భుత్వం బుధవారం ఉత్తర్వులు జా రీచేసినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. భక్త కనకదాస జయంతిని రాష్ట్ర స్థాయి ఉత్సవాన్ని అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఉత్సవానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాల్లోనూ భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలని ఆ ఉత్తర్వులు ప్రభుత్వం పేర్కొనట్లు మంత్రి సవిత వెల్లడించారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస తన కీర్తనలు, రచనలతో సమాజంలో అసమానతులపైనా, కుల వ్యవస్థపైనా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు కనకదాస చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. అటువంటి మహనీయుని జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం ఆనందకరమన్నారు. గతేడాది అనంతపురంలో భక్త కనకదాస రాష్ట్ర స్థాయి జయింతిని నిర్వహించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు.

# ఏపీలో 2 కొత్త జిల్లాలు, 6 రెవెన్యూ డివిజన్లు!

**● జిల్లాల పునరవ్యవస్థీకరణ కసరత్తు కొలిక్కి ● ఎన్టీఆర్ జిల్లాలోకి నూజివీడు పరిశీలనలో గన్నవరం ● కృష్ణా జిల్లాలోకి కైకలూరు, నెల్లూరు జిల్లాలోకి గూడూరు ● కొత్తగా తెరపైకి నక్కపల్లి, బనగానపల్లి రెవెన్యూ డివిజన్లు**



అమరావతి : మార్కాపురం, మదనపల్లె కేంద్రాలుగా కొత్త జిల్లాలకు ఓకే ఏలూరు జిల్లాలోని నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో, కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో, గూడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లా నుంచి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో తిరిగి చేర్చే ప్రతిపాదనలకూ మంత్రివర్గ ఉపసంఘం సానుకూలత వెలిబుచ్చింది. గన్నవరం నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలిపే అంశంపై స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనుంది. పీలేరు, అద్దంకి, గిద్దలూరు, మడకశిరతోపాటు మరో రెండు కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకూ సానుకూలంగానే ఉంది.పాలనా సౌలభ్యం, ప్రజల ఆకాంక్షల మేరకే ఇవన్నీ అంటున్నా అదే ప్రజలు కోరుతున్నట్లు విజయవాడలో భాగమైన పెనమలూరు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలిపే అంశాన్ని అసలు పరిశీలనకే తీసుకోలేదు. జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పుచేర్పులపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం సచివాలయంలో సమావేశమైంది. ఒక నియోజకవర్గంలోని మండలాలన్నింటినీ ఒకే రెవెన్యూ డివిజన్లోకి చేర్చడం, మండలాల మధ్య ఉన్న దూరం తదితర అంశాలపై 4 గంటలపాటు చర్చించింది. మూడు రోజుల్లో నివేదిక తయారుచేయాలని రెవెన్యూశాఖకు సూచించింది.పెనమలూరు స్థానిక ప్రజాప్రతినిధులే మోకాలడ్డు? : పెనమలూరు నియోజకవర్గం విజయవాడలో భాగమే అయినా వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లాను కాదని కృష్ణా జిల్లాలో చేర్చింది. పెనమలూరు నుంచి జిల్లా కేంద్రమైన మచిలీపట్నం వెళ్లాలంటే 65 కి.మీ. ప్రయాణించాల్సిన దుస్థితి కల్పించింది. పనిపై అక్కడికి వెళ్లిరావాలంటే ఛార్జీలు, ఖర్చులు కలిపితే రూ.500 అవుతోంది. పెనమలూరు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. అయితే స్థానిక ప్రజాప్రతినిధులు దీనికి మోకాలడ్డుతున్నారు. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన తప్పులు సరిదిద్దాలని, పాలనా సౌలభ్యమే ప్రాతిపదికగా నిర్ణయం తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించినా మంత్రివర్గ ఉపసంఘం కూడా దీన్ని పరిశీలించట్లేదు.

ఆ **రెండు డివిజన్లతో పోలవరం అథారిటీ!** : చింతూరు, రంపచోడవరం రెవెన్యూ డివిజన్లతో ప్రత్యేక అథారిటీ ఏర్పాటుచేసి అభివృద్ధి చేయాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన. అందుకు అనుగుణంగా మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదనల్ని రూపొందిస్తోంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఈ రెండు డివిజన్ల ప్రజలు జిల్లా కేంద్రమైన పాడేరు వెళ్లాలంటే ఒక రోజంతా ప్రయాణమే. అలాగని రెండు డివిజన్లతో ప్రత్యేక జిల్లా ఏర్పాటుచేస్తే మరీ చిన్నదైపోతుంది. తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని తొలుత ప్రతిపాదించారు. గిరిజన ప్రాంత జిల్లా నుంచి తప్పించి, మైదాన ప్రాంత జిల్లాలో కలిపితే ఏమైనా సమస్యలొస్తాయా అని ఇప్పుడు అధ్యయనం చేస్తున్నారు. అల్లూరు జిల్లాలోనే కొనసాగిస్తూ అథారిటీ ఏర్పాటును పరిశీలిస్తున్నారు.రాష్ట్రంలో 77 రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. కొత్తగా మరో ఆరు డివిజన్ల వరకు ఏర్పాటయ్యే అవకాశం ఉంది. యలమంచిలి, పాయకరావుపేట నియోజకవర్గాల్లోని మండలాలతో నక్కపల్లి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుచేయాలని అక్కడి ఎమ్మెల్యే, హోం మంత్రి అనిత చేసిన ప్రతిపాదనకు మంత్రివర్గ ఉపసంఘం సానుకూలంగా ఉంది. రెండు నియోజకవర్గాల్లోని 8 మండలాలతో ఒక ఆప్షన్ యలమంచిలి, నక్కపల్లి, పాయకరావుపేట, కోటవురట్ల, ఎస్.రాయవరం మండలాలతో ఏర్పాటు చేయడమనే మరో ప్రత్యామ్నాయాన్ని పరిశీలిస్తున్నారు. మంత్రి బీసీ జనార్దన్రెడ్డి ప్రతిపాదన మేరకు బనగానపల్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపైనా చర్చించారు. అవనిగడ్డ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపైనా చర్చ జరిగింది.

**రెవెన్యూ డివిజన్ల మార్పుచేర్పులపై కొన్ని ప్రధాన ప్రతిపాదనలు**

శ్రీకాకుళం జిల్లా పలాస రెవెన్యూ డివిజన్లోని నందిగాం మండలం టెక్కలి డివిజన్లోకి పెదబయలు మండలాన్ని విభజించి గోమంగి కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న మండపేట నియోజకవర్గంలోని మండపేట, కపిలేశ్వరం, రాయవరం మండలాల్ని తూర్పుగోదావరి జిల్లాలోకి తెచ్చి రాజమహేంద్రవరం డివిజన్లో కలపాలి.రామచంద్రాపురం నియోజకవర్గంలోని కాజులూరు మండలాన్ని అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రాపురం డివిజన్లో కలపాలి.కాకినాడ జిల్లా పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సామర్లకోట మండలాన్ని పెద్దాపురం డివిజన్లోకి తేవాలి.భీమవరం డివిజన్లోని గణపవరం మండలాన్ని ఏలూరు డివిజన్లో కలపాలి.నూజివీడు డివిజన్లోని చింతలపూడి, లింగపాలెం మండలాల్ని జంగారెడ్డిగూడెం డివిజన్లో చేర్చాలి.నూజివీడు నియోజకవర్గంలోని 4 మండలాలతోపాటు గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు, గన్నవరం, ఉంగుటూరు మండలాల్ని నూజివీడు డివిజన్లో కలపాలి. వీరులపాడు మండల కేంద్రాన్ని జుజ్జూరు నుంచి వీరులపాడుకు మార్చాలి.

ఏలూరు డివిజన్లోని మండవల్లి, కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి మండలాల్ని గుడివాడ డివిజన్లో కలపాలి.బాపట్ల జిల్లాలోని అద్దంకి, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గాలను తిరిగి ప్రకాశం జిల్లాలో చేర్చాలి.కొత్తగా అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి, ఆ నియోజకవర్గంలోని 5 మండలాలతోపాటు ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్ని కలపాలి.దర్శి, దొనకొండ, కురిచేడు మండలాల్ని కందుకూరు డివిజన్లో చేర్చాలి.బాపట్ల రెవెన్యూ డివిజన్లోని పర్చూరు, మార్టూరు, యద్దనపూడి మండలాల్ని చీరాల రెవెన్యూ డివిజన్లో చేర్చాలి.

ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు, కొండాపురం, జలదంకి, కలిగిరి, దుత్తలూరు, వింజమూరు, ఉదయగిరి, సీతారామపురం మండలాల్ని కావలి డివిజన్లోకి తేవాలి. విడవలూరు, కొడవలూరు మండలాల్ని కావలి నుంచి నెల్లూరు డివిజన్కు మార్చాలి.వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి, రాపూరు, సైదాపురం మండలాల్ని గూడూరు డివిజన్లోకి తేవాలి.వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి మండలాల్ని శ్రీకాళహస్తి డివిజన్లో కలపాలి.చిత్తూరు జిల్లాలోని పలమనేరు నియోజకవర్గాన్ని మదనపల్లె జిల్లాలో కలపాలి.నగరి నియోజకవర్గంలోని నగరి, విజయపురం, నిండ్ర మండలాల్ని తిరుపతి జిల్లాలోకి తేవాలి.వడమాలపేట, పుత్తూరు మండలాలను నగరి డివిజన్లో కలపాలి.నగరి డివిజన్లోని కార్వేటినగరం, పాలసముద్రం మండలాల్ని పలమనేరు డివిజన్లోని బంగారుపాళ్యం మండలాన్ని చిత్తూరు డివిజన్లో కలపాలి.మడకశిర, గుడిబండ, రోళ్ల, అమరాపురం, అగలి మండలాలతో మడకశిర కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు.కదిరి డివిజన్లోని అమడగూరు మండలాన్ని పుట్టపర్తి డివిజన్లలోకి తేవాలి.పుట్టపర్తి డివిజన్లోని గోరంట్ల మండలాన్ని పెనుగొండ డివిజన్లో కలపాలి.

**రెండు, మూడు రోజుల్లో సమగ్ర నివేదిక**

రెండు, మూడు రోజుల్లో సమగ్ర నివేదిక : జిల్లా, రెవెన్యూ డివిజన్, మండలాల సరిహద్దుల్లో మార్పుచేర్పులపై రెండు, మూడు రోజుల్లో నివేదిక రూపొందించి సీఎం చంద్రబాబుకు అందిస్తామని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. సమావేశం అనంతరం మంత్రులు నాదెండ్ల మనోహర్, అనిత, బీసీ జనార్దన్రెడ్డి, రామానాయుడు తదితరులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. 'ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం, మదనపల్లె జిల్లాల ఏర్పాటుపై మంత్రివర్గ ఉపసంఘం సానుకూలంగా ఉంది. ఎమ్మెల్యేలు, వివిధ సంఘాలు, పెద్దల నుంచి వచ్చిన ప్రతి వినతిపై కూలంకషంగా చర్చించాం. జిల్లా, రెవెన్యూ డివిజన్లు, మండలాలకు మధ్య దూరాన్ని పరిశీలించాం. సమగ్ర నివేదిక తయారు చేస్తున్నాం. రాష్ట్రంలో 7- 8 కొత్త జిల్లాల ఏర్పాటు ప్రతిపాదనలు అందాయి. ఇప్పటికే చిన్న జిల్లాలు అయ్యాయి. రెవెన్యూ డివిజన్లలో మార్పుచేర్పులు, కొత్త వాటి ఏర్పాటుపై వినతులు చాలా వచ్చాయి. చాలావాటికి ఆచరణలో సాధ్యమయ్యే పరిస్థితి లేదు' అని పేర్కొన్నారు.

**COROMANDEL INTERNATIONAL LIMITED**
నమోదిత కార్యాలయం: "కోరమండల్ హౌస్", 1-2-10, సర్దార్ పటేల్ రోడ్
సికింద్రాబాద్ - 500003, తెలంగాణ, CIN : L24120TG1961PLC000892

24 అక్టోబర్ 2015 నాటి ఆర్డర్ నెం. S.O.2900(E), దాని సవరణలు S.O.4120(E) డిసెంబర్ 30, 2017 మరియు S.O.2001(E), జూన్ 22, 2020 తేదీల వ్యవసాయ సహకారం మరియు రైతు సంక్షేమ శాఖ, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ప్రకారం, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బీచ్ రోడ్, వాకలపూడి(V), కాకినాడ-533005, AP) ను తయారు చేసి, క్రింద ఇవ్వబడిన స్పెసిఫికేషన్ల ప్రకారం 100% నీటిలో కరిగే ఎరువుల మిశ్రమాన్ని గ్రేడ్లలో విక్రయించాలని భావిస్తున్నట్లు ఇందుమూలంగా తెలియజేస్తోంది:

(1) N:P:K:S:Zn:Mn:B-24:24:0:2.8:1.2:1:0.15 మొత్తం నత్రజని: 24%, మొత్తం భాస్వరం ($P_2O_5$ గా): 24%, మొత్తం పొటాషియం ($K_2O$ గా): 0%, మొత్తం సల్ఫర్ (S గా): 2.8%, మొత్తం జింక్ (Zn గా): 1.2% మొత్తం మాంగనీస్ (Mn గా): 1%, మొత్తం బోరాన్ (B గా): 0.15%.
(2) N:P:K:S 20:15:15:6 మొత్తం నత్రజని: 20%, మొత్తం భాస్వరం ($P_2O_5$ గా): 15%, మొత్తం పొటాషియం ($K_2O$ గా): 15%, మొత్తం సల్ఫర్ (S గా): 6%.
(3) N:P:K:S:Zn 10:12:32:6:1 మొత్తం నత్రజని: 10%, మొత్తం భాస్వరం ($P_2O_5$ గా): 12%, మొత్తం పొటాషియం $K_2O$ గా: 32%, మొత్తం సల్ఫర్ S: 6%, మొత్తం జింక్ Zn 1%.
(4) N:P:K:S:Mg:Zn:B- 5:30:15:5:2:1:0.4 మొత్తం నత్రజని: 5%, మొత్తం భాస్వరం ($P_2O_5$ గా): 30%, మొత్తం పొటాషియం ($K_2O$ గా): 15%, మొత్తం సల్ఫర్ (S గా): 5%, మొత్తం మెగ్నీషియం (Mg గా): 2%, మొత్తం జింక్ (Zn గా): 1%, మొత్తం బోరాన్ (B గా): 0.4%.
(5) N:P:K:S:Mg:Zn:B- 9:7:31:5:2:1:0.2 మొత్తం నత్రజని: 9%, మొత్తం భాస్వరం ($P_2O_5$ గా): 7%, మొత్తం పొటాషియం ($K_2O$ గా): 31%, మొత్తం సల్ఫర్ (S గా): 5%, మొత్తం మెగ్నీషియం (Mg గా): 2%, మొత్తం జింక్ (Zn గా): 1%, మొత్తం బోరాన్ (B గా): 0.2%.
(6) N:P:K:S:Mg-10:20:15:6:3 మొత్తం నత్రజని: 10%, మొత్తం భాస్వరం ($P_2O_5$ గా): 20%, మొత్తం పొటాషియం ($K_2O$ గా): 15%, మొత్తం సల్ఫర్ (S గా): 6%, మొత్తం మెగ్నీషియం (Mg గా): 3%.
(7) N:P:K:S:Mg-7:9:29:8:2 మొత్తం నత్రజని: 7%, మొత్తం భాస్వరం ($P_2O_5$ గా): 9%, మొత్తం పొటాషియం ($K_2O$ గా): 29%, మొత్తం సల్ఫర్ (S గా): 8%, మొత్తం మెగ్నీషియం (Mg గా): 2%.

Email ID : mail@coromandel.murugappa.com
Website : www.coromandel.biz/
Tel : 91-40-27842034 / 27847212, Fax : 91-40-27844117

## ట్రంప్‌కి చుక్కెదురు!

అమెరికాలో ఇటీవల జరిగిన కీలక రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు మరియు రిపబ్లికన్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లుగా స్పష్టం చేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ముఖ్యంగా, భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమదానీ న్యూయార్క్ మేయర్గా ఎన్నికై చరిత్ర సృష్టించారు. కేవలం 34 ఏళ్ల వయస్సున్న ఈ డెమోక్రాట్ అభ్యర్థి విజయాన్ని ట్రంప్ వర్గానికి ప్రతీకాత్మక ఓటమిగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నగరాల్లోని ఓటర్లు మార్పును కోరుకుంటున్నారని ఈ ఫలితం సూచిస్తోంది. మేయర్ ఎన్నికల్లో ట్రంప్ పేరు బ్యాలెట్లో లేకపోయినా, ఈ ఫలితాలు ఆయన విధానాలపై ఉన్న వ్యతిరేకతను సూచిస్తున్నాయి. అదే విధంగా, గవర్నర్ ఎన్నికలు జరిగిన వర్జీనియా మరియు న్యూజెర్సీ రాష్ట్రాలలో కూడా డెమోక్రాట్ పార్టీ తమ హవాను కొనసాగించింది. వర్జీనియాలో డెమోక్రాట్ అభ్యర్థి అబిగైల్ స్పాన్బెర్గర్ విజయం సాధించగా, న్యూజెర్సీలో మైకీ షెరిల్ రిపబ్లికన్ అభ్యర్థిపై విజయాన్ని నమోదు చేశారు. ఈ రెండు కీలక రాష్ట్రాలలో డెమోక్రాట్ల విజయం, రిపబ్లికన్ల ఓటమిని అమెరికన్ ఓటర్లు ట్రంప్ పాలనకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పుగా భావిస్తున్నారు. పెరుగుతున్న జీవన వ్యయం మరియు ద్రవ్యోల్బణం వంటి ఆర్థిక సమస్యలపై ఓటర్లలో ఉన్న అసంతృప్తిని ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయి. ఈ విజయాలు డెమోక్రాట్లకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇవ్వగా, 2026లో జరగబోయే మిడ్-టర్మ్ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి ఎదురయ్యే సవాళ్లను ఈ ఫలితాలు ముందస్తుగా సంకేతిస్తున్నాయి. మొత్తం మీద, అమెరికా రాజకీయాలపై ట్రంప్ ప్రభావం క్రమంగా తగ్గుతోందనే సందేశాన్ని ఈ ఎన్నికలు పంపాయి. గత తొమ్మిది నెలల్లో (2025లో) డెమొక్రాటిక్ అధ్యక్షుడు తీసుకున్న కొన్ని చర్యలు ఓటర్లను పార్టీకి దూరం చేశాయి. ముఖ్యంగా, ఆర్థిక వ్యవస్థలో పెరిగిన ధరల పెరుగుదల (ద్రవ్యోల్బణం) మరియు జీవన వ్యయం మధ్యతరగతి మరియు శ్రామిక వర్గంలో తీవ్ర ఆందోళన సృష్టించాయి. ఈ సమస్యలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందనే భావన బలంగా ఉంది. దీంతో పాటు, సరిహద్దు వద్ద వలసలను నియంత్రించడంలో పాలకపక్షం తీసుకున్న సరళమైన వలస విధానాలు దేశ భద్రత మరియు వనరులపై ఒత్తిడిని పెంచాయని, ఇది ఓటర్ల వ్యతిరేకతకు దారితీసిందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రభుత్వ ఖర్చును భారీగా పెంచడం కూడా ద్రవ్యోల్బణానికి కారణమైందని విమర్శలు రావడంతో, ప్రజలు డెమొక్రాటిక్ పార్టీకి పూర్తి మద్దతు ఇవ్వకుండా, కేవలం స్వల్ప ఆధిక్యతను మాత్రమే ఇచ్చారు. అయితే, ఈ ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలవడం ట్రంప్ పట్ల శాశ్వత వ్యతిరేకత ఇంకా బలంగా ఉందని నిరూపిస్తుంది. ఎన్నికల ముందు ట్రంప్ చేసిన తీవ్రమైన ప్రకటనలు మరియు వివాదాస్పద వ్యాఖ్యలు మధ్యేవాద మరియు విద్యార్థి ఓటర్లను రిపబ్లికన్ పార్టీకి దూరం చేశాయి. ట్రంప్ అనుసరించే 'మాగా' ఉద్యమ భావజాలం ఎన్నికల్లో తిరస్కరణకు గురైందని ఈ ఫలితాలు చూపిస్తున్నాయి. న్యూయార్క్ మేయర్గా విజయం సాధించిన జోహ్రాన్ మమదానీ పూర్తి వామపక్ష భావాలు కలిగిన డెమొక్రాట్. ట్రంప్ మరియు రిపబ్లికన్లు తరచుగా వ్యతిరేకించే విధానాలను మమదానీ సమర్థించారు. ఆయన విజయం ట్రంప్కు మాత్రమే కాదు, సాంప్రదాయ డెమొక్రాటిక్ నాయకత్వంపై కూడా యువత మరియు ప్రగతిశీల ఓటర్ల అసంతృప్తిని సూచిస్తుంది. మొత్తంమీద, ఈ ఎన్నికలు ట్రంప్ విధానాలకు తిరస్కరణతో పాటు, ప్రస్తుత డెమొక్రాట్ పాలనపై ఆర్థిక అసంతృప్తిని కూడా సూచిస్తూ, రాబోయే మిడ్-టర్మ్ ఎన్నికలకు అన్ని పార్టీలకు ఒక గట్టి హెచ్చరిక జారీ చేశాయి. నవంబర్ 2025లో జరిగిన ఎన్నికల ఫలితాలు (వర్జీనియా, న్యూజెర్సీ మరియు న్యూయార్క్) డెమొక్రాటిక్ పార్టీకి కొంత ఊరటనిచ్చినప్పటికీ, అధికారంలో ఉన్న డెమొక్రాటిక్ అధ్యక్షుడి పాలనపై ఆర్థిక అసంతృప్తి ఉందని స్పష్టమైంది. ఈ నేపథ్యంలో, 2026లో జరగబోయే మిడ్-టర్మ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని డెమొక్రాటిక్ పార్టీ తమ పట్టును నిలబెట్టుకోవడానికి మరియు ప్రజలఅసంతృప్తిని తగ్గించడానికి ఆర్థిక సమస్యలపై తక్షణ దృష్టి సారించే అవకాశం ఉంది. ద్రవ్యోల్బణం మరియు పెరుగుతున్న ధరలను నియంత్రించడానికి తక్షణ చర్య లు తీసుకోవడం, అలాగే సరఫరా గొలుసు సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టడం ముఖ్యంగా జరుగుతుంది. అంతేకాకుండా, ప్రభుత్వం ఖర్చును తగ్గిం చి, ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇచ్చే మధ్యేవాద ఆర్థిక విధానాలను ప్రకటిం చడం ద్వారా తాము సంపన్నుల కోసం కాకుండా, సామాన్య కుటుంబాల ఆర్థిక కష్టాలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తారు. పార్టీ అనుసరించే మరో ముఖ్యమైన వ్యూహం, వలస విధానంలో కొంత కఠినతను ప్రదర్శించడం. ఎన్నికల్లో వలస విధానాలపై విమర్శలు బలంగా రావడంతో, సరిహద్దు భద్రతను బలోపేతం చేయడానికి దృఢమైన చర్యలను ప్రకటించే అవకాశం ఉంది. ఒకవైపు మానవతా దృక్పథాన్ని కొనసాగి స్తూనే, మరోవైపు దేశీయ భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తారు, తద్వారా మధ్యేవాద ఓటర్లను తిరిగి ఆకర్షించాలని చూస్తారు. అంతర్గతంగా, డెమొక్రాటిక్ పార్టీలో ఉన్న ప్రగతిశీల మరియు మధ్యే వాద వర్గాల మధ్య విభేదాలను తగ్గించి, పార్టీలో ఐక్యత బలంగా ఉందని ప్రజల కు చూపించడం కూడా ఒక ప్రధాన వ్యూహంగా ఉంటుంది. మాజీ అధ్యక్షుడు ట్రంప్ రాజకీయాల్లో చురుకుగా ఉన్నంత వరకు, ఆయనపై ఉన్న వ్యతిరేకతను ఓట్లుగా మార్చుకోవడానికి ప్రయత్నించడం కొనసాగుతుంది. రాష్ట్ర స్థాయి నాయకత్వాన్ని ప్రోత్సహించడంపై డెమొక్రాటిక్ పార్టీ దృష్టి పెట్టే అవకాశం ఉంది. రాష్ట్రాల ఎన్నికల్లో గెలిచిన గవర్నర్లు మరియు మేయర్ల విజయాలను ఉదహరిస్తూ, డెమొక్రాటిక్ పార్టీ స్థానిక అంశాలపై దృష్టి పెడుతుందని, పౌరుల సమస్యలను పరిష్కరించగలదని చూపించడం. జోహ్రాన్ మమదానీ వంటి యువ మరియు వైవిధ్యభరితమైన నాయకులను ప్రోత్సహించడం ద్వారా పార్టీలో కొత్త ఆలోచనలు శక్తి ఉన్నాయని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఈ మార్పుల ద్వారా డెమొక్రాటిక్ పార్టీ తమపై ఉన్న ఆర్థిక అసంతృప్తిని తగ్గించుకుని, మిడ్-టర్మ్ఎన్నికల్లో మెరుగైన ఫలితాలకోసం కృషి చేయనుంది. ట్రంప్కు వ్యతిరేకంగా ఈ మధ్యంతర ఎన్నికల్లో (వర్జీనియా, న్యూజెర్సీ గవర్నర్ ఎన్నికలు, న్యూయార్క్ మేయర్ ఎన్నిక) వచ్చిన ఫలితాలు రిపబ్లికన్ పార్టీకి గట్టి హెచ్చరిక. ఈ ఓటమి డొనాల్డ్ ట్రంప్ వ్యక్తిగత ప్రభావం పార్టీ అభ్యర్థుల విజ యానికి గ్యారెంటీ కాదని స్పష్టం చేసింది. ఈ నష్టాన్ని నియంత్రించడానికి అధ్యక్షుడు ట్రంప్ తక్షణమే కొన్ని కీలక చర్యలు తీసుకోవడం అవసరం. మొట్ట మొద టగా, దేశవ్యాప్తంగా ప్రజలను వేధిస్తున్న ఆర్థిక సమస్యలు మరియు ద్రవ్యోల్బణంపై ఆయన తన దృష్టిని పూర్తిగా కేంద్రీకరించాలి. కేవలం రాజకీయ ప్రత్యర్థులను విమర్శించడంపై కాకుండా, సామాన్య ప్రజల జీవన వ్యయాన్ని తగ్గిం చడానికి ఒక స్పష్టమైన ఆర్థిక కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలి. అధిక ప్రభుత్వ ఖర్చు కారణంగా ద్రవ్యోల్బణం పెరిగిందనే విమర్శలను ఎదుర్కోవ డానికి, ఆయన తన బడ్జెట్ ప్రతిపాదనలను పునఃపరిశీలించి, ఆర్థిక క్రమశిక్షణ పాటించేలా చర్యలు తీసుకోవాలి. రెండవ ప్రధాన అంశం, సరిహద్దు భద్రత మరియు వలస విధానం. ఈ అంశంపై ఆయన తీసుకున్న చర్యలు కొంత మంది మద్దతుదారులను నిలబెట్టినా, మధ్యేవాద ఓటర్లు సరిహద్దు అస్తవ్యస్తత పట్ల ఆందోళన చెందుతున్నారు. అందువల్ల, ట్రంప్ వలస విధానాన్ని మరింత కఠినతరం చేస్తూనే, సరిహద్దుప్రాంతంలోమానవతా సంక్షోభం లేకుండా చూసుకోవాలి. దీని ద్వారా ఆయన మితవాద స్థావరాన్ని సంతృప్తి పరచడం, అదే సమయంలో సమర్థవంతమైన పాలన అందిస్తున్నారనే భావనను మధ్యేవా దుల్లో కలిగించడం లక్ష్యంగా పెట్టుకోవచ్చు. అంతేకాకుండా, న్యూయార్క్ నగరానికి ఫెడరల్ నిధులను నిలిపివేస్తానని బెదిరించడం వంటి వివాదాస్పద ప్రకటనల నుంచి ఆయన దూరంగా ఉండటం మంచిది. స్థానిక నాయకులపై వ్యక్తిగత దాడులకు బదులుగా, జాతీయ సమస్యలపై మాత్రమే దృష్టిసారించడం ద్వారా ఓటర్లలో విశ్వాసం పెంచడానికి అవకాశం ఉంటుంది. రిపబ్లికన్ పార్టీ ఐక్యతను కాపాడుకోవడం ట్రంప్కు చాలా అవసరం. ఆయన మద్దతుతో గెలవని అభ్యర్థు లను బహిరంగంగా విమర్శించకుండా, పార్టీలో అంతర్గత సమష్టి నాయకత్వా నికి అవకాశం కల్పించాలి. ఈఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు ట్రంప్తో ఎంత దగ్గరగా ఉన్నారనే దానికంటే, స్థానిక ఓటర్లకు ముఖ్యమైన స్థానిక సమస్యల పైదృష్టి సారించడంలో ఎంతవరకు విఫలమయ్యారనే దానిపై ట్రంప్ మరియు పార్టీ విశ్లేషణ చేయాలి. డెమొక్రాటిక్ సోషలిస్టు అయిన జోహ్రాన్ మమదానీ విజయాన్ని కేవలం ఒక చిన్న సంఘటనగా కొట్టిపారేయకుండా, యువత మరి యు పట్టణ ఓటర్లు ఎందుకు రాడికల్ మార్పును కోరుకుంటున్నారో అర్థం చేసుకోవాలి. ఆ విధంగా, నష్టాన్ని నియంత్రించి, 2026లో జరగబోయే మిడ్-టర్మ్ ఎన్నికలకు పార్టీని సిద్ధం చేయడానికి ట్రంప్ నిర్మాణాత్మక మరియు నిశ్శబ్ద వైఖరిని అనుసరించడం అవసరం.

# విశ్వనగరాలలో భారతీయ మూలాల నాయకుల చారిత్రాత్మక విజయాలు



డా. ముచ్చుకోట సురేష్ బాబు
9989988912

- చిన్న వయస్సులోనే సమకాలీన అంశాలను విశ్లేషించే జోహ్రాన్
- ఇప్పుడు ప్రపంచమంతా తన వైపు తిప్పుకునేంత ఎత్తు ఎదిగిన వైనం
- న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికలలో జోహ్రాన్ మమ్దాని ఘన విజయం
- సిన్సినాటి నగర మేయర్ గా అఫ్తాబ్ ప్యూరవాల్ రెండోసారి ఎన్నిక
- రాబోయే రోజుల్లో మెరుగైన పౌర సమాజం మూలస్తంభాలుగా ఎదిగటం ఖాయం

ప్రపంచ దేశాల్లో మార్పు తథ్యం అనిపిస్తుంది. అమెరికాలో భారతీయ మూలాలున్న నాయకులు కీలక రాజకీయ పదవులు అధిరోహిస్తున్న నేపథ్యంలో ఇది మరింత బలపడుతోంది. ఇటీవలి ఎన్నికల్లో పలువురు భారతీయ-అమెరికన్లు విజయాలు సాధించడం, అమెరికాలో 44 లక్షలకు పైగా ఉన్న భారతీయ వంశీయుల రాజకీయ ప్రభావం పెరుగుతున్నదనే సంకేతాలు ఇస్తోంది. అత్యంత ప్రధానంగా న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికలలో జోహ్రాన్ మమ్దాని విజయం సాధించి నగర మేయర్గా బాధ్యతలు స్వీకరించనున్నారు. 34 ఏళ్ల వయసులో, ఒక శతాబ్దం తరువాత న్యూయార్క్కు అత్యంత యువ మేయర్గా ఆయన నిలవనున్నారు. ఉగాండా భారతీయ మూలాల తల్లిదండ్రులకు జన్మించిన మమ్దాని, గృహ వసతి, వలసదారుల హక్కులు, ప్రజా రవాణా వంటి అంశాలపై పనిచేసినందుకు సిద్ధపడుతున్నారు. ప్రపంచంలో ఏది తప్పుగా జరుగుతోంది? ఏ అన్యాయానికి పరిష్కారం అవసరం? ఏ కథ లోకానికి చెప్పడం లేదు?' అన్న అంశాలపై జోహ్రాన్ చర్చించారు. ఆ విశ్లేషణలను వింటూ పెరిగిన వాడు ఇప్పుడు ప్రపంచమంతా తన వైపు తిప్పుకునేంత ఎత్తు ఎదిగారు. అమెరికా గడ్డపై న్యూయార్క్ పట్టణ మేయర్గా తొలిసారి ఓ సోషలిస్టుగా ఎన్నికై తన పేరును చరిత్ర పుటల్లో లిఖించాడు. జోహ్రాన్ చిన్న వయస్సులోనే సమకాలీన అంశాలను విశ్లేషించే వారు. మతతత్వ శక్తులపై నిరసనలు తెలియచేసారు. భారత్ లో రామ్ మందిర్ నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు, గాజా లోని ముస్లింలపై దాడులను నిరసన వ్యక్తం చేసారు.

జోహ్రాన్ 1991లో ఉగాండాలోని కంపాలలో జన్మించారు. తల్లి మీరానాయర్, తండ్రి మహ్మద్ మమ్దానీ. ఇద్దరూ భారతీయులే. మీరా బాలీవుడ్ చిత్రరంగంలో అవార్డులు కొల్లగొట్టిన ప్రముఖ చిత్రాలు 'సలాం బాంబే', 'మాన్సూన్ వెడ్డింగ్' వంటి సినిమాలని తెరకెక్కించారు. ఈ కుటుంబం జోహ్రాన్కి ఐదేళ్లప్పుడు దక్షిణా ఫ్రికాకి వెళ్లి, ఆ తరువాత న్యూయార్క్ నగరంలో స్థిరపడ్డారు. బాల్యం నుండి న్యూయార్క్ వీధుల్లో పెరిగిన జోహ్రాన్ ఎన్నోసార్లు వివక్షని ఎదుర్కొన్నాడు. ఆ సందర్భాన్ని ఒకసారి ఆయన ఇలా చెప్పారు. 'నా స్నేహితుడు ఒకసారి నన్ను 'మీరు సనాతన వాదులు కారు' అని చెప్పాడు. జోహ్రాన్ బదులిస్తూ మేము బుద్ధిమంతులం, తెలివి పరులమని తెలియజేసారు. మా కుటుంబంలో ప్రార్థన ఉంది. కవిత్వమూ ఉంది. మా ఇంట్లో ఉర్దూ గజల్స్ ఉంటాయి. ఆఫ్రికన్ జానపద కథలు వినిపిస్తాయి' అని చెప్పాడు. ఎన్నో చేదు అనుభవాలు అతనికి ఎదురయ్యాయి.

'తనని ఇంతటి శక్తిమంతుడిగా తీర్చిదిద్దింది అమ్మానాన్నే' అని జోహ్రాన్ గర్వంగా చెబుతారు. 'వలస వెతలు, బాల కార్మికులు, గుర్తింపు, సంస్కృతి వంటి ఇతివృత్తాలను అద్భుతంగా తెరపై తెరకెక్కించిన తల్లి పెంపకంలో తాను ఉన్నతంగా ఎదిగానని జోహ్రాన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. మరోసారి తన తల్లి గురించి ఆయన ఇలా అన్నారు. 'హ్యారీ పోర్టర్ లాంటి సినిమాలని ఏ మంచి దర్శకుడైనా రూపొందిస్తారు. కానీ అమ్మ తీసిన చిత్రాలు కేవలం ఆ వ్యక్తులు, వాళ్ల బాధలను పట్టించుకునే వ్యక్తులకు మాత్రమే సాధ్యం. సమాజంలో వివక్షకు గురవుతున్న వర్గాల పట్ల నా తల్లిదండ్రీ నిలబడడం నిజంగా నాకు గర్వకారణం. వాళ్లు చెప్పిన కథలు గ్లామర్గా ఉండవు. అవి సృజనాత్మకతని, విలువైన విషయాలు, ప్రపంచం చూడని కథలని ఎత్తి చూపుతాయి. వాటి శక్తిని అర్థం చేసుకోవడం అంటే ప్రజా విధానాన్ని అర్థం చేసుకోవడమే అని నా అభిప్రాయం' అని చెబుతున్న జోహ్రాన్, తల్లిదండ్రుల సంరక్షణలో క్రియాశీలకమైన భావజాలంతో పెరిగారు. ప్రపంచంలో నెలకొన్న అసమానతలని చిన్నప్పటి నుండి అతను అవగతం చేసుకోవడం మొదలుపెట్టారు. జోహ్రాన్ మాటల్లో చెప్పాలంటే 'కళ', 'క్రియాశీలత' వేరు కాదని నేర్పించారు' అంటారు.

భారతదేశం, ఇజ్రాయెల్ మరియు పాలస్తీనా వంటి ప్రపంచ రాజకీయ అంశాలపై ఆయన వ్యక్తపరచిన అభిప్రాయాలు కొంత వివాదాస్పదంగా మారాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మమ్దాని పాలన శైలి, స్థానిక సమస్యలపై ఆయన ప్రాధాన్యత, రాబోయే కాలంలో ప్రధానంగా గమనించబడనుంది. ఇదిలా ఉండగా, వర్జీనియా రాష్ట్రంలో ఘజాలా హష్మీ లెఫ్టినెంట్ గవర్నర్గా ఎన్నికై ఆ రాష్ట్రంలో తొలి ముస్లిం మరియు దక్షిణాసియా మూలాల నాయకురాలిగా చరిత్ర సృష్టించారు. 61 ఏళ్ల డెమోక్రాట్ నాయకురాలు హష్మీ, 54%కు పైగా ఓట్లు సాధించారు. ఆమె తన లెజిస్లేచర్ గా పనిచేసిన కాలంలో ప్రజా విద్య, ఓటు హక్కులు, ఆరోగ్య సేవలు, పర్యావరణ సంరక్షణ అంశాలపై చురుకుగా పని చేశారు.

అలాగే, ఓహియో రాష్ట్రం సిన్సినాటి నగర మేయర్గా అఫ్తాబ్ ప్యూరవాల్ రెండోసారి ఎన్నికయ్యారు. ఆయన 2021లో తొలి ఆసియా మూలాల మేయర్గా ఎన్నికై, ఈసారి రిపబ్లికన్ ప్రత్యర్థిని ఓడించి రెండోసారి బాధ్యతలు కొనసాగిస్తున్నారు. ప్యూరవాల్ తల్లి టిబెటన్ శరణార్థి కాగా తండ్రి పంజాబీ. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, అమెరికన్ నగరాలు మరియు రాష్ట్రాలలో భారతీయ మూలాల నాయకులు ఎదగడం, వలసదారుల కృషి, విద్య మరియు సామాజిక సేవల రంగాలలో వారి బలమైన పాత్రను ప్రతిబింబిస్తోంది. ఈ నాయకుల ఎదుగుదల, అమెరికా రాజకీయ వ్యవస్థ పైనే కాక ప్రపంచ సమగ్రత వైపు సాగుతున్నదనే సంకేతాన్ని ఇస్తున్నది. మమ్దాని న్యూయార్క్ నగర పాలనలో అడుగుపెడుతుండగా, హష్మీ వర్జీనియా రాష్ట్ర రాజకీయాల్లో కీలక బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ప్యూరవాల్ తన రెండో పదవీకాలాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ముగ్గురు నాయకుల పాలనా నిర్ణయాలు రాబోయే సంవత్సరాల్లో మరింత ప్రాధాన్యతను సంతరించుకోనున్నాయి. రాబోయే రోజుల్లో మెరుగైన పౌర సమాజం మూలస్తంభాలైన సామాజిక సమగ్రత, సోషలిజం, ప్రజాస్వామ్యం వైపు ప్రపంచం కదలాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# హైడ్రోజన్ బాంబ్ - హరియాణా ఓటు చోరీ ఆరోపణలు

డా. ముచ్చుకోట సురేష్ బాబు
9989988912


- భారత రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతున్న రాహుల్ వ్యాఖ్యలు
- బ్రెజిలియన్ మోడల్ ఫొటోను ఉపయోగించి పలు ఓట్లు తయారు చేసారని ఆగ్రహం
- హర్యానా అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యి దాదాపు ఏడాది
- తాజాగా 25 లక్షల నకిలీ ఓట్లతో బీజేపీ గెలిచిందని చెప్పటం వెనుక ఆంతర్యం ఏమిటో?
- ఇదే అంశంపై ఘాటుగా స్పందించిన భారత ఎన్నికల కమిషన్
- తన ఫోటో అక్రమంగా వినియోగించారని బ్రెజిలియన్ మోడల్ ఆందోళన

హరియాణా శాసనసభ ఎన్నికలు ముగిసిన తర్వాత భారత రాజకీయాల్లో తీవ్ర కలకలం. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 'హైడ్రోజన్ బాంబ్' పేరుతో బీజేపీపై ఓటు చోరీ ఆరోపణలు చేశారు. ఈఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాం శమైంది. ప్రఖ్యాత మీడియా చానెల్స్ ఈ విషయంపై తీవ్రంగా స్పందించాయి. దేశీయ, విదేశీ మీడియా కవరేజ్ ఈ ఆరోపణల లోతును తెలియజేస్తోంది. ఎన్ని కల కమిషన్పైనా ప్రశ్నలు లేవనెత్తారు. ఈ వ్యాసం ఆ ఆరోపణలు, మీడియా ప్రతిస్పందనలను పరిశీలిస్తుంది.

రాహుల్ గాంధీ ఆరోపణలు తీవ్రమైనవి. హరియాణాలో 25 లక్షల నకిలీ ఓట్లతో బీజేపీ గెలిచిందని చెప్పారు. ఓటర్ జాబితాల్లో డూప్లికేట్లు, తప్పు చిరునామాలు, నకిలీ ఫొటోలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒకే ఫొటోతో 22 ఎంట్రీలు, బ్రెజిలియన్ మోడల్ ఫొటోను ఉపయోగించి స్వీటీ, సీమ, సరస్వతి వంటి పేర్లు పెట్టారని ఆరోపించారు. ఈ మహిళ ఫొటో 10 పోలింగ్ బూత్లో కనిపించిందని, అక్కడ కాంగ్రెస్ ఓడిపోయిందని చెప్పారు. ఒకే నియోజకవర్గంలో 100 ఓటర్ కార్డులు ఒకే ఫొటోతో ఉన్నాయని హైలైట్ చేశారు. మరో మహిళ ఫొటో 223 సార్లు కనిపించిందని తెలిపారు. ఒక ఇంట్లో 501 మంది ఓటర్లు, ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చినవారికి ఓటు హక్కు కల్పించారని ఆరోపణ. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ప్రధాని మోదీ, అమిత్ షా మధ్య సంప్రదింపులు జరిగాయని కూడా చెప్పారు. ఎగ్జిట్ పోల్స్లో కాంగ్రెస్ గెలుపు అంచనా వచ్చినా, ఫలితాలు బీజేపీకి ఎక్కువని గుర్తుచేశారు. హర్యాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ "ఏర్పాట్లు హర్తాలు, బీజేపీ గెలవబోతుంది" అన్న వీడియోను రుజువుగా చూపించారు. పోస్టల్ ఓటింగ్లో అసాధారణ తేడాలు, 8 నియోజకవర్గాల్లో స్వల్ప తేడాతో ఓడిపోవడం, మొత్తం 22,779 ఓట్ల తేడాతో పరాజయం - ఇవన్నీ 'ఆపరేషన్ సర్కార్ చోరీ'లో భాగమని ఆరోపించారు.

దేశీయ మీడియా ఈ ఆరోపణలపై తీవ్రంగా స్పందించింది. ఎన్.డీ.టీ.వీ.లో ఎడిటర్ రవిష్ కుమార్ "రాహుల్ గాంధీ ఆరోపణలు భారత ప్రజాస్వామ్యానికి ముప్పు. 25 లక్షల నకిలీ ఓట్లు అంటే ప్రతి 8 మందిలో ఒకరు నకిలీ. ఎన్నికల కమిషన్ ఈ ఆరోపణలకు సమాధానం చెప్పాలి" అని కామెంట్ చేశారు. ఇండియా టుడే చానెల్లో రజత్ శర్మ "హైడ్రోజన్ బాంబ్ పేరు భయపెట్టేలా ఉంది. కానీ ఆధారాలు రుజువవుతే, ఇది ఎన్నికల వ్యవస్థపై పెద్ద ప్రశ్న. బీజేపీ ఖండన తప్పుడు మాత్రమే కాదు, విచారణ కావాలి" అని మండిపడ్డారు. టైమ్స్ నౌ డిబేట్లో అర్నబ్ గోస్వామీ "రాహుల్ ఓటు చోరీ ఆరోపణలు ఎక్కువ, ఆధారాలు తక్కువ అని అన్నారు. కానీ బ్రెజిల్ మోడల్ ఫొటో విషయం ఆసక్తికరం. ఎక్స్పోజ్ చేయాలి" అని ప్రశ్నించారు. ఏబీపీ న్యూస్లో ప్రణబ్ రాయ్ "కాంగ్రెస్ ఘనవిజయాన్ని ఓటమిగా మార్చారు. ఎన్నికల కమిషన్ బీజేపీ సాధీభావం చూపిందా? 35 లక్షల ఓట్లు తొలగించారని ఆరోపణ తీవ్రమైంది" అని అన్నారు. రిపబ్లిక్ టీవీలో అర్నబ్ మళ్లీ "రాహుల్ వైఫల్యాలను కవర్ చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ను టార్గెట్ చేస్తున్నారు. కానీ నకిలీ ఓట్ల ఆధారాలు వెరిఫై అవుతే, దేశానికి షాక్" అని హెచ్చరించారు. సీఎన్.ఎన్.-న్యూస్18లో రఘవ్ బాపట్ల "పోస్టల్ ఓటింగ్ అసాధారణత్వం, ఒక ఇంట్లో 501 ఓటర్లు - ఇవి రిగ్గింగ్ సంకేతాలు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాలి" అని సూచించారు.

విదేశీ మీడియా కూడా ఈ ఆరోపణలను పట్టుకుని చర్చించింది. బీబీసీ న్యూస్లో సౌమ్యా గుప్తా రాహుల్ గాంధీ చేసిన "హైడ్రోజన్ బాంబ్" వ్యాఖ్యలు భారత ఎన్నికల సమగ్రతలో ఉన్న పగుళ్లను బహిర్గతం చేశాయి. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లు బయటపడటంతో, ఎన్నికల కమిషన్ (ఈ.సీ.ఐ.) తటస్థతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది మోదీ యొక్క ప్రజాస్వామ్య ప్రతిఛాయను ప్రపంచవ్యాప్తంగా దెబ్బతీయవచ్చు. అని కామెంట్ చేసింది. అల్ జజీరాలో మెహ్దీ హసన్ " "హర్యానాలో, బిజెపి నకిలీ ఓటర్ల ద్వారా విజయాన్ని దొంగిలించిందని కాంగ్రెస్ ఆరోపించింది. రాహుల్ బ్రెజిలియన్ మోడల్ ఫోటోలతో నకిలీ ఐడిల ఆధారాలను చూపించాడు - అంతర్జాతీయ పరిశీలన అవసరమయ్యే కుంభకోణం. భారత ఎన్నికల కమిషన్ కాదా?" అని ప్రశ్నించారు. రాయటర్స్ రిపోర్ట్లో "ఆపరేషన్ సర్కార్ చోరీ'లో ప్రధాని మోదీ మరియు సీఈసీ కుట్రపూరితంగా వ్యవహరించారని గాంధీ ఆరోపించారు. ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ గెలుస్తుందని అంచనా వేసింది, కానీ బీజేపీ స్వల్ప ఓట్ల తేడాతో విజయం సాధించింది. నకిలీల ద్వారా 125% ఓటర్ల ద్రవ్యోల్బణం ప్రజాస్వామ్యంపై ఎర్ర జెండాలు ఎగురవేస్తోంది" అని పేర్కొన్నారు. న్యూస్వీక్ మ్యాగజైన్లో"హర్యానాలో బిజెపి విజయంపై రాహుల్ గాంధీ 'హెచ్-బాంబ్' పేల్చారు, 25 లక్షల బోగస్ ఓట్లను ఆరోపిస్తున్నారు. యుపి వలసదారుల నుండి జీరో అడ్రస్ ఇళ్ల వరకు, ఆరోపణలు వ్యవస్థాగత మోసాన్ని చిత్రీకరిస్తున్నాయి. ఈసీఐ పారదర్శకంగా స్పందించాలి" అని విశ్లేషించారు. గార్డియన్ పేపర్లో "భారత ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హర్యానా ఎన్నికల్లో ఓట్ల రిగ్గింగ్ జరిగిందని పేలుడు ఆరోపణలు చేస్తున్నారు. 100 కార్డులలో ఒక ఫోటో ఆధారాలతో, ఈ 'హైడ్రోజన్ బాంబు' ఎన్నికల సంస్కరణల కోసం పిలుపులను రేకెత్తించవచ్చు."





అని రాశారు. సిఎన్ఎన్ ఇంటర్నేషనల్లో క్రిస్టియన్ అమపోర్ "హర్యానా ఎన్నికల వివాదం భారతదేశ ఓటింగ్ వ్యవస్థలోని దుర్బలత్వాలను హైలైట్ చేస్తుంది. వీడియోలు మరియు డేటా మద్దతుతో గాంధీ వాదనలు మోదీ పాలనలో న్యాయాన్ని సవాలు చేస్తున్నాయి. గ్లోబల్ వాచ్డాగ్లు దర్యాప్తు చేయాలి" అని అన్నారు. ఫారిన్ పాలసీ మ్యాగజైన్లో "నకిలీ ఓటర్లపై రాహుల్ బహిర్గతం - 5.2 లక్షల నకిలీలు, 98 వేల తప్పుడు చిరునామాలు - బిజెపి 2024 హర్యానా విజయాన్ని ప్రశ్నిస్తుంది. నిరూపిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంపై విశ్వాసాన్ని తగ్గిస్తుంది" అని విశ్లేషణ చేశారు.

ఈ మీడియా కామెంట్స్ ఆరోపణల లోతును తెలియజేస్తున్నాయి. దేశీయ చానెల్స్ రాజకీయ డిబేట్లకు దారి తీశాయి. విదేశీ మీడియా భారత ప్రజాస్వామ్యాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రశ్నిస్తోంది. బీజేపీ ఈ ఆరోపణలను 'తప్పుడు, ఆధారరహితం' అని ఖండించింది. కేంద్రమంత్రి కిరెన్ రిజిజు "రాహుల్ తన వైఫల్యాలను దాచుకోవడానికి ఎన్నికల వ్యవస్థను అసత్యాలతో ఆరోపిస్తున్నారు " అని చెప్పారు. కానీ మీడియా ఆధారాలపై దృష్టి పెట్టింది. రాహుల్ చూపిన వీడియోలు, డేటా రిపోర్టులు విశ్వసనీయమని చాలా చానెల్స్ అభిప్రాయపడ్డాయి. ఎన్నికల కమిషన్ ఇప్పటివరకు సమాధానం చెప్పలేదు. ఇది వివాదాన్ని మరింత పెంచుతోంది.

ఈ ఘటన భారత ఎన్నికల వ్యవస్థపై పెద్ద ప్రశ్నలు లేవనెత్తుతోంది. నకిలీ ఓట్లు, డూప్లికేట్ ఐడీలు ఎలా జరిగాయి? ఎన్నికల కమిషన్ స్వతంత్రమా? ఎగ్జిట్ పోల్స్ ఫలితాల మధ్య తేడా ఎందుకు? ఈ ప్రశ్నలకు సమాధానాలు రావాలి. మీడియా పాత్ర ఇక్కడ కీలకం. దేశీయ చానెల్స్ డిబేట్లు జనాల్లో చర్చకు దారి తీస్తున్నాయి. విదేశీ మీడియా ఒత్తిడి పెంచుతోంది. రాహుల్ ఆరోపణలు నిజమైతే, ఎన్నికల సంస్కరణలు అవసరం. తప్పితే, కాంగ్రెస్ విశ్వసనీయతపై ప్రశ్నలు. ఇది రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి దారి తీస్తుంది. ప్రజాస్వామ్యం బలపడాలంటే, పారదర్శకత ముఖ్యం. ఈ 'హైడ్రోజన్ బాంబ్' పేలుడు దేశాన్ని మేల్కొల్పాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



తేజస్విని
హైదరాబాద్

# కూలిపోతున్న అమెరికా కీర్తి సౌధం

- తాత్కాలికంగా ఊతమిచ్చిన విధానాలే గుదిబండలుగా మారిన వైనం
- భారీ పన్నుల కోతలు దేశ అప్పులను అమాంతం పెంచాయనటం నిస్సందేహం
- కళ్ల ముందు కనిపిస్తున్న ఆర్థిక సంక్షోభం వైపు పూర్తి స్థాయి పరుగులు
- ట్రంప్ విధిస్తున్న టారిఫ్ లు, ఉద్యోగాల తొలగింపులతో పతనం అంచున ఆర్థిక స్థితి
- నాటి కరోనా కష్టకాలంలో ఆర్థిక సంక్షోభం నెట్టుకొచ్చినా నేడు అందుకు భిన్నం

(నిన్నటి సంచిక తరువాయి)

అమెరికా యొక్క ఈ అంతర్గత బలహీనత, చైనా వంటి ప్రత్యర్థి దేశాలకు గొప్ప వ్యూహాత్మక ప్రయోజనంగా మారుతుంది. అమెరికన్ రాష్ట్రాలు అంతర్గత సమస్యలతో, నిధుల కొరతతో కుస్తీ పడుతున్న సమయంలో, చైనా తన భారీ మౌలిక సదుపాయాల పెట్టుబడులు మరియు సుస్థిరమైన తయారీ రంగంపై దృష్టి సారిస్తుంది. అమెరికా యొక్క ఆర్థిక మరియు రాజకీయ అనిశ్చితి ప్రపంచ పెట్టుబడిదారులను చైనా వైపు మళ్లేలా చేస్తుంది. అంతర్జాతీయ వాణిజ్య నియమాలు మరియు సాంకేతికత అభివృద్ధిపై అమెరికా దృష్టి తగ్గితే, చైనా ఆ ఖాళీని పూరిస్తుంది. చైనా ఇప్పటికే ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది, మరియు అది తన యొక్క కొనుగోలు శక్తి సమానత్వం (పిపిపి) ఆధారిత జీడీపీని ఇప్పటికే పెంచుకుంది. అమెరికన్ మార్కెట్ బలహీనపడటం మరియు చైనా యొక్క స్థిరమైన సరఫరా గొలుసులు, డిజిటల్ టెక్నాలజీలు మరియు పారిశ్రామిక నైపుణ్యం కారణంగా, ప్రపంచ పెట్టుబడులు, తయారీ కేంద్రాలు చైనా వైపు భారీగా తరలివస్తాయి.

దీని ఫలితంగా, చైనా జీడీపీ పెరుగుదల మరింత ఊపందుకుంటుంది. అమెరికన్ మార్కెట్లలో కొనుగోలు శక్తి తగ్గడం వల్ల, చైనా ఇప్పుడు తన ఉత్పత్తులను ఆఫ్రికా, ఆసియా మరియు లాటిన్ అమెరికా వంటి నూతన అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల వైపు మళ్లిస్తుంది. అమెరికా అంతర్జాతీయ సంస్థల నుండి వెనక్కి తగ్గిన ప్రతి సందర్భంలోనూ, చైనా డబ్ల్యు టి ఓ , ఐక్యరాజ్యసమితి వంటి వేదికలలో తన ప్రభావాన్ని పెంచుకుంటుంది. ఈ విధంగా, అమెరికా తన అప్పులు, అంతర్గత కలహాలు మరియు ఆర్థిక అస్థిరతలతో పోరాడుతుంటే, చైనా ప్రపంచంలో తన ఆర్థిక మరియు రాజకీయ ఆధిపత్యాన్ని నిశ్శబ్దంగా బలోపేతం చేసుకుంటుంది. ఇది కేవలం ఆర్థికంగానే కాక, వ్యూహాత్మకంగా కూడా అమెరికాను వెనక్కి నెట్టి, చైనా ప్రపంచంలో మొదటి స్థానాన్ని ఆక్రమించేందుకు మార్గం సుగమం చేస్తుంది. ట్రంప్ పరిపాలనలో రాష్ట్రాలకు కేంద్రం నుండి ఆర్థిక సహాయం తగ్గిపోవడం, మెడికేడ్ వంటి కీలక సామాజిక భద్రతా కార్యక్రమాలపై కోతలు పడటం, మరియు పన్ను విధానాల మార్పుల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై పడే భారం కారణంగా అమెరికన్ పౌరులలో తీవ్ర అశాంతి నెలకొనే ప్రమాదం ఉంది. శ్రీలంక, నేపాల్ వంటి దేశాలలో ఆర్థిక సంక్షోభం తలెత్తడానికి ప్రధాన కారణం, ప్రభుత్వాలు అప్పులు పెంచుకుని, నిత్యవసర వస్తువులపై ధరల నియంత్రణ కోల్పోయి, ప్రజలకు అందించే ముఖ్య సేవలను నిలిపివేయడమే. అదే విధంగా, అమెరికాలో కూడా రాష్ట్రాలు విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలపై ఖర్చులను తగ్గించుకోవాల్సి వస్తే, అది పేద మరియు మధ్యతరగతి వర్గాల వారి జీవన నాణ్యతను దారుణంగా దెబ్బతీస్తుంది. మరోవైపు, ట్రంప్ విధించిన వాణిజ్య టారిఫ్ల వల్ల దేశంలో ద్రవ్యోల్బణం పెరిగి, రోజువారీ వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. ధరల పెరుగుదల మరియు ప్రభుత్వ సేవలు క్షీణించడం అనే ఈ రెండు అంశాలు కలిసినప్పుడు, ప్రజలు తమ ప్రభుత్వాలపై విశ్వాసం కోల్పోయి, నిరసనలకు దిగడం అనివార్యం అవుతుంది. ఇది కేవలం ఆర్థిక నిరసన మాత్రమే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థపై అసంతృప్తిగా మారుతుంది.

ఈ సంక్షోభాన్ని మరియు నిరసనలను నివారించాలంటే, ట్రంప్ పరిపాలన తప్పనిసరిగా తక్షణమే మూడు కీలక రంగాలపై దృష్టి సారించాలి. మొదటిది, రాష్ట్రాల ఆర్థిక సుస్థిరతను కాపాడటం. వన్ బిగ్ అండ్ బ్యూటిఫుల్ యాక్ట్ వంటి చట్టాల ద్వారా రాష్ట్రాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించాలి, ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ మరియు విద్య వంటి అత్యవసర సేవలకు నిధులను నిలిపివేయకుండా, బదులుగా వ్యూహాత్మక వ్యయ నియంత్రణపై దృష్టి పెట్టాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు విపత్తు ప్రతిస్పందన మరియు ప్రజారోగ్య కార్యక్రమాలను నిర్వహించడానికి నిధుల భద్రత కల్పించాలి, తద్వారా స్థానిక వ్యవస్థలపై నమ్మకం పెరుగుతుంది. రెండవది, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం. టారిఫ్ల విధానాన్ని తగ్గించడం ద్వారా లేదా అంతర్జాతీయ వాణిజ్య భాగస్వాములతో సామరస్యంగా వ్యవహరించడం ద్వారా సరఫరా గొలుసును సుస్థిరం చేయాలి. ఇది నిత్యవసర వస్తువుల ధరలు పెరగకుండా, సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని కాపాడుతుంది. చివరిది, రాజకీయ సమన్వయాన్ని పెంచడం. కాంగ్రెస్, న్యాయవ్యవస్థ వంటి ఇతర ప్రభుత్వ సంస్థలను గౌరవిస్తూ, ప్రజాస్వామ్య సంస్థల స్థిరత్వాన్ని కాపాడాలి. ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం తిరిగి పెరిగినప్పుడు మాత్రమే ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు చేసే ధోరణి తగ్గుతుంది. ఈ చర్యల ద్వారా మాత్రమే అమెరికాలో అశాంతిని నివారించి, స్థిరత్వాన్ని పునరుద్ధరించవచ్చు.

ట్రంప్ పరిపాలన తీసుకున్న విధానాల వల్ల అమెరికన్ సమాఖ్య వ్యవస్థలో ఏర్పడుతున్న ఈ ఆర్థిక, రాజకీయ అస్థిరత అంతిమంగా ప్రజలలో తీవ్రమైన అశాంతికి దారి తీస్తుంది. శ్రీలంక, పాకిస్తాన్ వంటి దేశాలలో నిరసనలు, ఆందోళనలు చెలరేగడానికి కారణమైన ఆర్థిక దుస్థితి, అధిక ద్రవ్యోల్బణం, మరియు ప్రభుత్వ సేవల క్షీణత వంటి కారణాలు అమెరికాలో కూడా వేళ్లూనుకునే ప్రమాదం ఉంది. ఈ సంక్షోభాన్ని నివారించడానికి, ట్రంప్ పరిపాలన తప్పనిసరిగా రాష్ట్రాల ఆర్థిక భారాన్ని తగ్గించాలి, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలి మరియు రాజకీయ విభేదాలను పక్కన పెట్టి ప్రజాస్వామ్య సంస్థల స్థిరత్వాన్ని కాపాడాలి. ఈ వ్యూహాత్మక మార్పులను వేగంగా అమలు చేయకపోతే, అమెరికన్ పౌరులు తమ దేశం యొక్క సుస్థిరతపై నమ్మకం కోల్పోయి, అశాంతికి దారితీసే విధంగా రోడ్ల మీదకు రావడం ఖాయం. ఇటువంటి పరిస్థితుల్లో, ట్రంప్ కనీసం ఈ నిరసనలను, అశాంతిని నివారించడానికి అయినా యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలి, లేకపోతే ఇది దేశానికి పెను విపత్తుగా మారుతుంది. ఈ విధంగా అమెరికా అంతర్గత సమస్యలతో పోరాడుతుంటే, చైనా వంటి ప్రత్యర్థి దేశాలు ప్రపంచ వేదికపై తమ ఆర్థిక మరియు రాజకీయ ఆధిపత్యాన్ని బలోపేతం చేసుకునే అవకాశం లభిస్తుంది. ట్రంప్ తన మూర?త్వం వదిలి ఇప్పటికైనా వివేకంతో వ్యవహరిస్తాడో లేదో వేచి చూడాల్సిందే!

# ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ యువతకు కొత్త ప్రేరణ ఉద్యమం

విశాఖపట్నం నుంచి ప్రారంభమైన "టైగర్ ఐకెఎఫ్ స్కౌట్ ఆన్ వీల్స్" కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో ఫుట్‌బాల్ అభివృద్ధికి కొత్త దిశ చూపుతోంది. ఈ 45 రోజుల ప్రచారం యువతలో నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, మరియు సామర్థ్యాన్ని పెంపొందించేందుకు రూపొందించబడింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన ట్రయల్స్‌లో 160 మంది పైగా యువ క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.
ప్రచారం సమయంలో బాలురు, బాలికల కోసం ట్రయల్స్, అవగాహన క్లినిక్‌లు, మరియు కెరీర్ 360 వర్క్‌షాప్‌లు నిర్వహించబడ్డాయి. మహిళల క్రీడాభివృద్ధికి ప్రత్యేక దృష్టి ఇచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజ సభ్యులు చురుకుగా పాల్గొని ఫుట్‌బాల్ ద్వారా అవకాశాలు మరియు సాధికారతపై అవగాహన పెంచారు. టైగర్ క్యాపిటల్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, రాజ్ న్యూస్ వంటి భాగస్వాములు యువతకు ఆర్థిక అక్షరాస్యత, కెరీర్ అవకాశాలు, మరియు సమాజంలో ప్రభావాన్ని చూపించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి స్టాప్‌లో ట్రయల్స్, వర్క్‌షాప్‌లు, మరియు తల్లిదండ్రుల భాగస్వామ్య కార్యక్రమాలు జరిగింది. ఈమోటోరాడ్ సహకారంతో ప్రతిభ చూపిన క్రీడాకారులకు పర్యావరణ అనుకూల ఇ-సైకిళ్లు బహుమతిగా ఇవ్వబడ్డాయి. ఇది యువతలో ఆరోగ్యవంతమైన, స్ఫూర్తిదాయకమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆన్‌లైన్ లెర్నింగ్ సిస్టమ్ ద్వారా విద్య మరియు క్రీడల సమతుల్యతను సాధించే మార్గాలను ప్రత్యేక సెషన్‌లో హైలైట్ చేశారు. ఫుట్‌బాల్ ద్వారా యువత సాధికారత, ఆత్మవిశ్వాసం, మరియు పెద్ద కలలను సాధించగలదని ఈ కార్యక్రమం నిరూపిస్తోంది.




అబ్బాయిలతోపాటు అమ్మాయిలకు కూడా వైదానంలో అవకాశాలను అందించడం, తల్లిదండ్రులను క్రీడను వృత్తిగా చూడవంని ప్రేరేపించడం ప్రధాన లక్ష్యం. ఈ ఉద్యమం ఆంధ్రప్రదేశ్‌లో ఫుట్‌బాల్‌ను కేవలం క్రీడగా కాకుండా జీవన మార్గంగా నిలిపింది.

## ఏడబ్ల్యుఎస్ మార్కెట్‌ప్లేస్ భారత్‌లో విస్తరణ ప్రారంభం

అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యుఎస్) భారతదేశంలో తన మార్కెట్‌ప్లేస్ సేవలను విస్తరించింది, దీని ద్వారా భారతీయ వినియోగదారులు ఇప్పుడు రూపాయలలో స్థానిక సాఫ్ట్‌వేర్, సేవలను కొనుగోలు చేయగలరు. ఈ విస్తరణతో స్థానిక పన్ను సౌలభ్యం, స్థానిక బిల్లింగ్ మరియు చెల్లింపుల సదుపాయాలు లభిస్తాయి. సిస్కో, డెలాయిట్, ఫ్రెష్‌వర్క్స్, సేల్స్‌ఫోర్స్, టీసీఎస్, సర్వమ్ వంటి సంస్థలు ఈ వేదికపై తమ పరిష్కారాలను అందించనున్నాయి. ఈ మార్పు భారతీయ స్వతంత్ర సాఫ్ట్‌వేర్ విక్రేతలు, కన్సల్టింగ్ భాగస్వాములు తమ పరిధిని విస్తరించడానికి దోహదపడుతుంది. ఏడబ్ల్యుఎస్ ప్రతినిధులు ఇది భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు వేగవంతమైన సాంకేతిక ప్రవేశాన్ని, సరళమైన కొనుగోలు ప్రక్రియలను అందిస్తుందని పేర్కొన్నారు. ఫోరెస్టర్ అధ్యయనం ప్రకారం, ఏడబ్ల్యుఎస్ మార్కెట్‌ప్లేస్ ద్వారా సంస్థలు గణనీయమైన సమయం, వ్యయాన్ని ఆదా చేస్తూ వేగంగా పరిష్కారాలు అమలు చేస్తున్నారు. ఈ విస్తరణ భారతదేశంలో క్లౌడ్, కృత్రిమ మేధా ఆధారిత ఆవిష్కరణలకు కొత్త దారులు తెరుస్తుందని టీసీఎస్, సేల్స్‌ఫోర్స్ వంటి భాగస్వాములు పేర్కొన్నారు.

### సంజీవని ప్రచారం - విద్యా బాలన్ కేన్సర్ అవగాహనకు కొత్త ఊపు




ఫెడరల్ బ్యాంక్ హార్మిస్ మెమోరియల్ ఫౌండేషన్, న్యూస్ 18 నెట్‌వర్క్, టాటా ట్రస్ట్స్ భాగస్వామ్యంతో ప్రారంభమైన సంజీవని: యునైటెడ్ అగైనెస్ట్ క్యాన్సర్ మూడవ విడతలో నటి విద్యా బాలన్ ప్రధాన స్వరంగా ముందుకు వచ్చారు. "ఫిట్‌గా ఉన్నవారికి క్యాన్సర్ రాదు" అనే అపోహను ఈ ప్రచారం ఛేదిస్తుంది. రెండు భావోద్వేగాత్మక చలనచిత్రాల ద్వారా విద్యా బాలన్ శారీరక ఫిట్‌నెస్ క్యాన్సర్‌కు రక్షణ కాదని, తొందరగా పరీక్షలు చేయించుకోవడం జీవనరక్షణ మార్గమని తెలియజేశారు. క్యాన్సర్ లక్షణాలు కనబడకముందే స్క్రీనింగ్ చేయించుకోవడం ప్రాణాలను కాపాడుతుందనే సందేశాన్ని ప్రచారం అందిస్తోంది. 70 శాతం కేసులు ఆలస్యంగా గుర్తించబడుతున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమం ముందస్తు గుర్తింపు యొక్క ప్రాముఖ్యతను బలంగా ప్రస్తావిస్తోంది. ఫెడరల్ బ్యాంక్ ప్రతినిధులు ఆరోగ్యం వ్యయం కాదని, భవిష్యత్తుకు పెట్టుబడిగా చూడాలని పేర్కొన్నారు. న్యూస్18 మరియు హడ్లర్స్ ఇన్నోవేషన్ సంస్థలు ఈ ప్రచారాన్ని రూపకల్పన చేశాయి. ఈ చిత్రాలు భయాన్ని కాదు, ఆశను, చర్యను ప్రేరేపిస్తూ భారతదేశంలో క్యాన్సర్ అవగాహనను కొత్త స్థాయికి తీసుకెళ్తున్నాయి.

### ఎంజీ మోటర్, యాక్సిస్ బ్యాంక్ చేతి కలిపి ఎలక్ట్రిక్ వాహనాలకు ఊతం




జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్ ఇండియా యాక్సిస్ బ్యాంక్‌తో కలిసి భారతీయ వినియోగదారుల కోసం వినూత్న "డ్యుయల్ లోన్" పద్ధతిని ప్రకటించింది. "బ్యాటరీ-అజ్-ఎ-సర్వీస్" మోడల్ ఆధారంగా రూపొందిన ఈ ప్రణాళికలో వాహనం మరియు బ్యాటరీకి వేర్వేరు రుణాలు పొందే సదుపాయం ఉంటుంది. దీని ద్వారా వాహనం కొనుగోలు సమయంలో వచ్చే భారీ ముందస్తు వ్యయం గణనీయంగా తగ్గుతుంది. బ్యాటరీకి ఎనిమిది సంవత్సరాల వరకు అనువైన రుణ కాలం, వాహనం ధరకు 100% ఫైనాన్సింగ్ సౌకర్యం అందిస్తుంది. ఈ విధానం ద్వారా ఎలక్ట్రిక్ వాహన యాజమాన్యం మరింత ఆర్థికంగా సులభతరం అవుతుంది. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్ మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ మెహ్రోత్రా ఈ ప్రణాళిక వినియోగదారులకు ఆర్థిక స్వేచ్ఛను అందిస్తుందని తెలిపారు. యాక్సిస్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునీష్ శర్దా ఈ భాగస్వామ్యం భారతదేశంలో పర్యావరణహిత వాహనాల వినియోగాన్ని వేగవంతం చేస్తుందని అన్నారు. బ్యాటరీ ఖర్చును వాహనం ధర నుండి వేరు చేయడం ద్వారా ఈ పద్ధతి ఎలక్ట్రిక్ వాహనాల దిశగా దేశాన్ని మరింత స్థిరమైన భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

### కొటక్ మ్యూచువల్ ఫండ్ 'గ్రామీణ అవకాశాల ఫండ్' ప్రారంభం

కొటక్ మహీంద్రా అస్తి నిర్వహణ సంస్థ భారత గ్రామీణ అభివృద్ధి శక్తిని వినియోగించేందుకు కొటక్ రూరల్ ఆపర్చునిటీస్ ఫండ్‌ను ప్రారంభించింది. ఈ ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ పథకం 2025 నవంబర్ 6 నుంచి 20 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. గ్రామీణ మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన కంపెనీల ఈక్విటీ మరియు ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీల్లో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక మూలధన వృద్ధి సాధించడమే లక్ష్యం. నిఫ్టీ రూరల్ ఇండెక్స్ ఈ ఫండ్‌కు బెంచ్‌మార్క్‌గా ఉంటుంది. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నిలేశ్ షా మాట్లాడుతూ, "భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం దాటి కొత్త వృద్ధి దశలోకి ప్రవేశిస్తోంది. ఆదాయ వృద్ధి, మౌలిక సదుపాయాలు, డిజిటల్ కనెక్టివిటీ గ్రామీణ భారతాన్ని శక్తివంతం చేస్తున్నాయి," అన్నారు. సుమారు 40% గ్రామీణ కార్మికులు వ్యవసాయం కాని రంగాల్లో ఉన్నారని, మహిళల ఉపాధి రెట్టింపైనదని నివేదికలు చెబుతున్నాయి. ఈ పథకం గ్రామీణ మార్పు నుండి లాభపడే కంపెనీలలో పెట్టుబడి పెట్టి, విభిన్నమైన, నాణ్యమైన పోర్ట్‌ఫోలియోను నిర్మించనుంది. ఫండ్ మేనేజర్ అర్జున్ ఖన్నా ప్రకారం, ఈ ఫండ్ పెట్టుబడిదారులకు గ్రామీణ భారత వృద్ధి గాథలో భాగస్వామ్యం అవ్వడానికి సదవకాశం ఇస్తుంది. కనీస పెట్టుబడి ₹1,000 కాగా, SIP ద్వారా ₹500 నుండి ప్రారంభించవచ్చు.

### క్యానన్ కొత్త యుగం: ఆర్6 మార్క్ III, ఆర్‌ఎఫ్45 ఎఫ్1.2



క్యానన్ ప్రకటించిన ఈ కొత్త ఈఓఎస్ ఆర్6 మార్క్ III కెమెరా మరియు ఆర్‌ఎఫ్45ఎమ్ఎమ్ ఎఫ్1.2 ఎస్టీఎమ్ లెన్స్ ఫోటోగ్రఫీ మరియు వీడియో ప్రపంచానికి కొత్త శక్తినిస్తుంది. 32.5 మెగాపిక్సెల్ హై రిజల్యూషన్, 7కె 60పి ఇంటర్నల్ రా వీడియో రికార్డింగ్, ఓపెన్ గేట్ షూటింగ్, మరియు ప్రీ-కంటిన్యూస్ షూట్ ఫీచర్‌లతో ఇది వేగం, నాణ్యత, విశ్వసనీయతలో పెద్ద ముందడుగు వేసింది. ఆటోఫోకస్ అల్గోరిథం మెరుగులు, రిజర్వ్ ఫీచర్ ప్రాధాన్యత గుర్తింపు, మరియు కొత్త వీడియో ఆప్షన్లు వంటి కానన్ లాగ్ 2, హెచ్‌ఎల్జీ, కస్టమ్ పిక్చర్ ప్రొఫైల్ మద్దతు ప్రొఫెషనల్ వర్క్‌ఫ్లో కోసం రూపొందించబడ్డాయి. ఆర్‌ఎఫ్45ఎమ్ఎమ్ ఎఫ్1.2 ఎస్టీఎమ్ లెన్స్ తక్కువ వెలుతురు పరిస్థితుల్లో అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడంతో పాటు సహజ దృశ్యాన్ని చూపే ఫోకల్ లెంగ్త్‌తో పోర్ట్రెయిట్ మరియు వీధి ఫోటోగ్రఫీకి సరైనది. కాంపాక్ట్ డిజైన్, తేలికైన బరువు, వేగవంతమైన ఆటోఫోకస్, మరియు అద్భుతమైన బొకే ప్రభావంతో ఇది ప్రొఫెషనల్ స్థాయి ఫలితాలను తక్కువ ఖర్చుతో అందిస్తుంది. విశాలమైన వ్యాప్యరాలు పాటు మరియు సన్నిహిత క్లోజప్ మధ్య సజావుగా కదలుతూ ఈ అద్భుతం. ఈ రెండు కొత్త ఉత్పత్తులు కలిపి అత్యుత్తమ విలువ, గరిష్ఠ పనితీరు, మరియు విస్తృత సృజనాత్మక స్వేచ్ఛను అందించే శక్తివంతమైన సమ్మేళనం.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

**సెన్సెక్స్ 140 పాయింట్ల పైగా , నిఫ్టీ 87 పాయింట్ల నష్టం- మళ్లీ 4వేల డాలర్ల మార్కు ఎగువన ఔన్సు బంగారం**




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత నష్టాల బాటపట్టాయి. ముఖ్యంగా మెటల్, పవర్, రియల్టీ, మీడియా రంగాల్లో అమ్మకాల కారణంగా సూచీలు ఒత్తిడి ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ 140 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 87 పాయింట్ల మేర క్షీణించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు మళ్లీ 4వేల డాలర్ల మార్కు ఎగువన ట్రేడవుతోంది. ఈ ఉదయం సూచీ 83,516.69 పాయింట్ల (క్రితం ముగింపు 83,459.15) వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,237.65 - 83,846.35 మధ్య కదలాడిన సూచీ.. చివరకు 148.14 పాయింట్లు నష్టపోయి 83,311.01 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 87.95 పాయింట్లు నష్టపోయి 25,509.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.61గా ఉంది. సెన్సెక్స్ 30లో పవర్‌గ్రిడ్, ఎటెర్నల్, బీఈఎల్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఏషియన్ పెయింట్స్, రిలయన్స్, మహీంద్రా%% మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, మారుతీ షేర్లు లాభపడ్డాయి.

# హ్యుందాయి వేను న్యూ ఎడిషన్ గ్లోబల్ లాంచ్



హ్యుందాయి మోటార్ ఇండియా కొత్త హ్యుందాయి వేను మరియు వేను ఎన్ లైన్‌ను గ్లోబల్‌గా పరిచయం చేసింది. ఈ కొత్త ఎస్‌యూవీలు పెద్ద, విస్తృతమైన డిజైన్, అధునాతన సాంకేతికత, మరియు ఆకట్టుకునే ప్రదర్శనతో మార్కెట్‌లో విభిన్న స్థానాన్ని స్థాపిస్తున్నాయి. ఇవి యువత, కార్ ప్రియులు, మరియు ఆధారపడే ఆకర్షణీయమైన శైలి మరియు అనుభవాలను అందిస్తాయి. హ్యుందాయి వేను ఎస్‌యూవీ పెద్ద దేహం, పొడవైన వీల్‌బేస్, మరియు డ్యుయల్ కర్వ్ ప్యానొరామిక్ డిస్‌ప్లేతో నవ్యవంతమైన ఇంటీరియర్ సౌలభ్యాన్ని అందిస్తుంది. సిసిఎన్‌సి నావిగేషన్ సిస్టమ్, బోస్ ఆడియో, స్మార్ట్ ఫీచర్స్ మరియు ఓటీఏ అప్డేట్స్ వంటి టెక్నాలజీ ఎస్‌యూవీని కనెక్ట్ చేయబడిన కారులనుభవాన్ని మార్చాయి. భద్రతా విషయంలో హ్యుందాయి వేను మరింత ప్రాముఖ్యత ఇస్తుంది. 65కి పైగా సేఫ్టీ ఫీచర్లు, అడాస్ లెవెల్ 2, సర్కౌండ్ వ్యూ మానిటర్, 6 ఎయిర్‌బ్యాగ్లు మరియు రియిన్‌ఫోర్స్డ్ బాడీ ఎస్‌యూవీ డ్రైవింగ్‌ను సురక్షితంగా చేస్తాయి. ఇది ప్రతి వాహన యాత్రకు నిశ్చింత భద్రతను అందిస్తుంది. పర్ఫార్మెన్స్ పరంగా, వేను విస్తృతమైన పవర్‌ట్రైన్‌లను అందిస్తుంది: 1.2 లీటర్ ఎంపిఐ పెట్రోల్, 1.0 లీటర్ టర్బో జిడిఐ పెట్రోల్, మరియు 1.5 లీటర్ సిఆర్‌డిఐ డీజిల్. అన్ని వేరియంట్లు మాన్యువల్, డిసిటి లేదా ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌లలో అందుబాటులో ఉన్నాయి, శక్తి, ఇంధన సామర్థ్యం మరియు సమర్థవంతమైన హ్యాండ్లింగ్‌ను కలుపుతూ. వేను ఎన్ లైన్ స్పోర్టీ, డైనమిక్ మరియు అథ్లెటిక్ డిజైన్, రెడ్-హైలైట్లతో స్టైలింగ్, స్పోర్టీ ఇంటీరియర్ మరియు ఆధునిక సాంకేతికతతో ఎస్‌యూవీ ప్రేమికులకు ప్రత్యేక అనుభవాన్ని ఇస్తుంది. రెండు ఎస్‌యూవీలు భారతదేశంలో ఉత్పత్తి అవుతున్నాయి మరియు 'ప్రపంచం కోసం భారతదేశంలో తయారు చేయండి' దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి.

# టాటా ప్లే ద్వారా ఆపిల్ మ్యూజిక్ చేరిక





టాటా ప్లే వినియోగదారులు ఇప్పుడు ఆపిల్ మ్యూజిక్ ను అన్ని ప్లాట్‌ఫారమ్‌లలో పొందగలరు. దీని ద్వారా టాటా ప్లే బింగే, మొబైల్ యాప్, మరియు ఫైబర్ వినియోగదారులు ఆపిల్ మ్యూజిక్ సబ్‌స్క్రిప్షన్‌ను సులభంగా యాక్టివ్ చేయవచ్చు.
కొత్త వినియోగదారులు నాలుగు నెలల వరకు ఉచితంగా ఆపిల్ మ్యూజిక్ సబ్‌స్క్రిప్షన్ పొందగలరు, తిరిగి వచ్చే అర్హత పొందిన వినియోగదారులు మూడు నెలల ఉచిత సబ్‌స్క్రిప్షన్ పొందుతారు. ఈ సబ్‌స్క్రిప్షన్‌లో 1 కోట్ల పైగా పాటలు, క్యూరేట్ చేసిన ప్లేలిస్టులు మరియు లైవ్ రేడియో ఉన్నాయి. ఈ ప్రొమోషనల్ ఆఫర్ అన్ని టాటా ప్లే ప్లాన్లలో అందుబాటులో ఉంటుంది, డిటిహెచ్, ఓటిటి, లేదా బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులకు కూడా. ఇది వినియోగదారులకు వినోదానికి ఎక్కువ విలువను అందించే ఒక ముఖ్యమైన ప్రయత్నంగా భావించబడుతుంది.
టాటా ప్లే లో చీఫ్ కమర్షియల్ %% కంటెంట్ ఆఫీసర్ పల్లవి పూరి ప్రకారం, వినియోగదారులకు 100 మిలియన్ల పాటలు, క్యూరేట్ చేసిన ప్లేలిస్టులు మరియు లైవ్ రేడియో సులభంగా అందించడానికి ఈ ఆఫర్ రూపొందించబడింది.
ఆపిల్ మ్యూజిక్ కంటెంట్ %% సర్వీసెస్ డైరెక్టర్ ఆలివర్ షుసర్ ప్రకారం, టాటా ప్లేతో సహకారం పెరుగుతున్నది, ఇది వినియోగదారులకు మరింత వ్యక్తిగతీకరించిన ఆడియో అనుభవాన్ని అందించిందని తెలిపారు. ఆఫర్ కోసం ప్రోమో కోడ్ రిడంప్షన్ ద్వారా సబ్‌స్క్రైబ్ చేయవచ్చు, ట్రయల్ తర్వాత రూ. 119 / నెల చెల్లించాలి.

## హెచ్‌సిఎల్ ఫౌండేషన్ గ్రామీణాభివృద్ధి 10 సంవత్సరాల విజయాలు

HCLTech | Supercharging Progress™


హెచ్‌సిఎల్ ఫౌండేషన్ 2015లో ప్రారంభించిన హెచ్‌సిఎల్‌టెక్ గ్రాంట్ ద్వారా గ్రామీణ భారతంలో సామాజిక మార్పును సాధించింది. గత 10 సంవత్సరాల్లో 2.3 మిలియన్ల జీవితాలను ప్రభావితం చేస్తూ ₹169 కోట్ల పైగా పెట్టుబడులు పెట్టింది. 87,000 మంది సంస్థల నుంచి 13,000 కంటే ఎక్కువ ప్రతిపాదనలు అందుకున్న ఈ కార్యక్రమం 49 పూర్తి, 18 ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టుల ద్వారా స్థాయిలో సమాజాన్ని చేర్చే మార్పును సృష్టించింది. 114 మిలియన్ లీటర్ల నీరు సంరక్షణ, 245 టీటీ శుద్ధి ప్రాజెక్టులు, 67,095 టన్నుల కార్బన్ ఉత్సర్గం తగ్గింపు, 2,722 టన్నుల వ్యర్థాల సాధించింది. 11వ సంచిక నుండి వార్షిక ఖర్చు 45% పెంచి ₹24 కోట్లుగా ఉంది. ముఖ్య కేటగిరీలు నీరు, జీవవైవిధ్యం, విద్య, ఆరోగ్యం. ప్రతి విజేత ఎన్.జి.ఓ. కి 4 సంవత్సరాల ప్రాజెక్టుకు ₹5 కోట్లు, ఎనిమిది రన్నర్-అప్ ఎన్.జి.ఓ.లకు 2 సంవత్సరాల ప్రాజెక్టుకు ₹50 లక్షలు ఇవ్వబడుతుంది. హెచ్‌సిఎల్ ఫౌండేషన్ ఎన్.జి.ఓ. భాగస్వామ్యాల ద్వారా గ్రామీణ స్థాయిలో స్థిరమైన, సమర్థవంతమైన మార్పును సాధించడం కొనసాగిస్తుంది. హెచ్‌సిఎల్‌టెక్ గ్రాంట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య మరియు పర్యావరణ రంగాల్లో అనేక ప్రాజెక్టులు అమలు చేయబడ్డాయి. వ్యర్థనియోగం, 1.77 లక్షల వృక్షాలు నాటడం, 0.12 హెక్టార్ల భూమి శోధన వంటి ఫలితాలను ఈ ప్రాజెక్టులు స్థానిక సమాజాల్లో జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా, మహిళా సాధికారత, యువతా నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయ మరియు పర్యావరణ పరిరక్షణలో కూడా గొప్ప ప్రభావం చూపాయి. ఎన్.జి.ఓ. తో భాగస్వామ్యం ద్వారా స్థానిక సామర్థ్యాలను సమర్థ పరిష్కారాలు సమర్థవంతంగా తీసుకువచ్చే అవకాశం కలిగింది. హెచ్‌సిఎల్ ఫౌండేషన్ భవిష్యత్తులో ప్రాజెక్టులపై మరింత దృష్టి పెట్టి, డిజిటల్ మానిటరింగ్, పరిశోధన మరియు ప్రభావ విశ్లేషణ పెంచనుంది. ఈ కృషి ద్వారా గ్రామీణ సమాజాల్లో స్థిరమైన మార్పు, ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి, మరియు పర్యావరణ పరిరక్షణకు కొత్త ప్రమాణాలు సృష్టించబడతాయి. ఎన్.జి.ఓ. భాగస్వామ్యం ద్వారా సాధించిన ఈ విజయం గ్రామీణ భారతానికి ఒక ప్రేరణాత్మక నమూనాగా మారింది.

# బ్రూక్‌ఫీల్డ్ ఆంధ్రప్రదేశ్ నూతన శక్తి రంగంలో పెట్టుబడి



బ్రూక్‌ఫీల్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక శక్తి రంగంలో వచ్చే మూడు సంవత్సరాలలో %%12 బిలియన్ పెట్టుబడి చేయనుంది. ఇది భారతదేశంలో హరిత శక్తి రంగంలో అత్యంత పెద్ద విదేశీ పెట్టుబడుల్లో ఒకటి. ఈ పెట్టుబడితో ఇండోసోల్ సమగ్ర ఉత్పత్తి కేంద్రం, సమయపూ పునరుత్పాదక శక్తి ప్రాజెక్టులు మరియు గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమల్లో ప్రాజెక్టులు అభివృద్ధి చేయబడతాయి. అదనంగా, ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ మరియు హోటల్ పెట్టుబడులు పునరుద్ధరిస్తూ శక్తి, వాస్తవిక హోటల్, రియల్ ఎస్టేట్ రంగాల్లో స్థిరమైన, సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.
ఈ %%12 బిలియన్ పెట్టుబడికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ ఎనర్జీ మొత్తం చైన్‌లో ప్రాజెక్టులు అమలు చేయబడతాయి. సౌర, గాలి, బయోఎనర్జీ మరియు గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తులు, ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం, మరియు విద్యుత్ సరఫరా వ్యవస్థలలో పెద్ద ప్రాజెక్టులు కొనసాగించబడతాయి. రాష్ట్రంలోని పరిశ్రమలలో సాంకేతికత మరియు పరిశ్రమల ఆధునీకరణకు కూడా ఈ పెట్టుబడులు తోడ్పడతాయి.
రియల్ ఎస్టేట్ రంగంలో, బ్రూక్‌ఫీల్డ్ కొత్త ఆతిథ్య టౌన్‌షిప్ నిర్మాణం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ అభివృద్ధికి దోహదం చేస్తుంది. టౌన్‌షిప్‌లో నివాస, వాణిజ్య, ఆర్థిక, సాంకేతిక, మరియు ఆతిథ్య మౌలిక సదుపాయాలు ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ స్థానిక ఉద్యోగావకాశాలను సృష్టించి, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ప్రేరేపిస్తుంది. హోటల్ రంగంలో, లీలా బ్రాండ్‌తో కొత్త హోటళ్ల నిర్మాణం ద్వారా పర్యాటక రంగం మరియు ఆతిథ్య పరిశ్రమను అభివృద్ధి చేస్తుంది. పునరుత్పాదక శక్తి మరియు హోటల్, టౌన్‌షిప్ ప్రాజెక్టుల సమన్వయం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో సుస్థిర, సమగ్ర అభివృద్ధి కలిగేలా చేయబడుతుంది. దీని ద్వారా రాష్ట్రం భవిష్యత్తులో ఆకర్షణీయమైన పెట్టుబడి కేంద్రంగా
బ్రూక్‌ఫీల్డ్ దీన్ని భారతంలో %%100 బిలియన్ పెట్టుబడి లక్ష్యాన్ని 2030 వరకు చేరడానికి కీలక దశగా భావిస్తోంది.

# వేదాంత పవర్ 500 మెగావాట్ పిపిఎ టిఎన్‌పిడిసిఎల్



వేదాంత్ లిమిటెడ్ యొక్క మీనాక్షి ఎనర్జీ మరియు ఛత్తీస్‌గఢ్ థర్మల్ పవర్ ప్లాంట్లు తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థ నుండి 500 మెగావాట్ విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని పొందాయి. మీనాక్షి ఎనర్జీ 300 మెగావాట్, ఛత్తీస్‌గఢ్ ప్లాంట్ 200 మెగావాట్ విద్యుత్ సరఫరా చేస్తాయి. ఈ ఐదు సంవత్సరాల ఒప్పందం 2026 ఫిబ్రవరి 1 నుండి 2031 జనవరి 31 వరకు, రూ. 5.38/కిలోవాట్ గంట రేటు వద్ద ఉంది. వేదాంత్ ఇటీవల ఈ రెండు ప్లాంట్‌లను పొందింది, త్వరితగతిన పునరుద్ధరించి, పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. ఈ విజయంతో వేదాంత్ పవర్ వ్యాపారం భారత్ విద్యుత్ భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని, భవిష్యత్తులో వ్యాపార వృద్ధికి మద్దతుగా నిలుస్తుందని కంపెనీ తెలిపారు. మొత్తం 1,580 మెగావాట్లలో అత్యధికంగా 500 మెగావాట్లు కేటాయింపును పొందింది. ఇది విద్యుత్ రంగంలో దాని పోటీతత్వానికి, కార్యాచరణ నైపుణ్యానికి నిదర్శనం నిలుస్తుంది. ఈ రెండు విద్యుత్ ప్లాంట్లను ఇటీవలే వేదాంత రికార్డ్ సమయంలో కొనుగోలు చేసి, కార్యాచరణలోకి తీసుకువచ్చింది.
దీని గురించి వేదాంత లిమిటెడ్ పవర్- సీఈఓ రాజిందర్ సింగ్ ఆహూజా మాట్లాడుతూ, "భారతదేశ ఇంధన భద్రతకు విశ్వసనీయమైన బేస్‌లోడ్ శక్తి చాలా ముఖ్యమైనది కాగా, ఆ స్థిరత్వాన్ని నిర్ధారించడంలో థర్మల్ శక్తి కీలక పాత్ర పోషిస్తోంది. ఈ విజయం సమర్థవంతమైన, విశ్వసనీయమైన నమ్మదగిన విద్యుత్ ఉత్పత్తిలో వేదాంత పెరుగుతున్న నాయకత్వాన్ని ప్రతిబింబిస్తుంది. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు ఆదాయ విజిబిలిటీ, ఆర్థిక బలాన్ని మెరుగుపరుస్తాయి. వేదాంత పవర్ గుర్తింపు కింద మా విద్యుత్ పోర్ట్‌ఫోలియో ప్రతిపాదిత విభజన వైపు మేము కదులుతున్నప్పుడు భవిష్యత్ వృద్ధికి పునాది వేస్తాయి" అని వివరించారు. చేసింది. ఆగస్టు 2025లో దాని మొదటి 600 మెగావాట్ల యూనిట్‌ను ప్రారంభించింది.
పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మరియు ఒడిశా వ్యాప్తంగా దాదాపు 5గిగావాట్ల మొత్తంలో పవర్ (ఐపిపి అస్తులతో సహా, వేదాంత తన వ్యాపారం అంతటా దాదాపు 12 గిగావాట్ల థర్మల్ విద్యుత్ సామర్థ్యాన్ని నిర్వహిస్తోంది. వేదాంత పవర్ వ్యాపారం కింద సమిష్టిగా ఉంచబడిన ఈ ఆస్తులు, భారతదేశం ఇంధన భద్రతను, ఆర్థిక స్థితిస్థాపకత వైపు ప్రయాణాన్ని బలపరుస్తాయి.

## ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 'ఎం సర్కిల్' ప్రారంభం

AU SMALL FINANCE BANK | 30 Years of Scale with Sustainability


ముంబై, నవంబర్ 6, 2025: భారతదేశంలో అతిపెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అయిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మహిళల కోసం రూపొందించిన ప్రత్యేక బ్యాంకింగ్ ప్రోగ్రాం 'ఎం సర్కిల్'ను ప్రారంభించింది. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం, ఆరోగ్య సంరక్షణ, మరియు జీవనశైలి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ ప్రణాళిక వ్యక్తిగత ఆర్థిక పరిష్కారాలు, ఆరోగ్య ప్రయోజనాలు, మరియు ప్రత్యేక రివార్డులను అందిస్తుంది. దేశంలో పెరుగుతున్న మహిళా వ్యాపారాలు, మరియు కుటుంబ ఆర్థిక నిర్ణయాలలో మహిళల కీలక పాత్రను గుర్తించిన ఏయూ బ్యాంక్, ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆర్థిక అవగాహన, ఆరోగ్య పరిరక్షణ, మరియు డిజిటల్ నమ్మకాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ముందుకొచ్చింది. 'ఎం సర్కిల్'లో ప్రత్యేక బ్యాంకింగ్ ప్రయోజనాలు (లాకర్ అద్దెపై 25% తగ్గింపు, తక్కువ వడ్డీ రేట్లు), ఆర్థిక అవగాహన కార్యక్రమాలు, హెల్త్ చెకప్‌లు, ఆన్‌లైన్ కన్సల్టేషన్లు, మరియు లైఫ్‌స్టైల్ ఆఫర్లు (జ్రెకా, అజియో లక్స్, కల్యాణ్ జ్యువెలర్స్ వంటి బ్రాండ్లపై ప్రత్యేక తగ్గింపులు) ఉన్నాయి. మహిళా వ్యాపారాల కోసం ఉచిత బిజినెస్ టూల్స్, పన్ను %% అకౌంటింగ్ సపోర్ట్ కూడా అందించబడుతుంది. ఏయూ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ టిబ్రేవాల్ ప్రకారం, "ఎం సర్కిల్ మహిళల వైవిధ్యాన్ని గౌరవిస్తూ, వారి కలలు, విజయాలు, మరియు ఆర్థిక స్వాతంత్ర్య యాత్రను మద్దతు ఇస్తుంది," అని తెలిపారు.

### ఎస్‌బీఐ క్యూ 2ఎఫ్‌వై26 ఆర్థిక ఫలితాల ముఖ్యాంశాలు

SBI

ఆర్థిక సంవత్సరం 26 త్రైమాసికం 2లో ఎస్‌బీఐ వ్యాపారం ₹100 ట్రిలియన్లను దాటింది, ర్యామ్ పోర్ట్‌ఫోలియో ₹25 ట్రిలియన్లను చేరింది. నికర లాభం ₹20,160 కోట్లుగా 9.97%సంవత్సరం పెరుగుదల చూపింది, ఆపరేటింగ్ లాభం ₹31,904 కోట్లుగా 8.91%సంవత్సరం పెరిగింది. ఆర్ఓఏ 1.15%, రో 20.21%గా నమోదైంది. నికర వడ్డీ ఆదాయం 3.28%సంవత్సరం పెరిగింది, మొత్తం బ్యాంక్ నిమ్ 2.97% మరియు డొమెస్టిక్ నిమ్ 3.09%. మొత్తం అప్పులు 12.73%సంవత్సరం పెరిగి, రిటైల్, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు, అగ్రి, వ్యక్తిగత రిటైల్ అప్పులు ప్రత్యేకంగా 14%-%19%సంవత్సరం పెరిగాయి, కార్పొరేట్ అప్పులు 7.10%సంవత్సరం. మొత్తం నిధులు 9.27%సంవత్సరం పెరిగి కాసా నిష్పత్తి 39.63%. స్థూల ఎన్పిఎ 1.73%, నికర ఎన్పిఎ 0.42% తగ్గిన, పిసిఆర్ 75.79%కు పెరిగింది, స్లిపేజ్ రేషియో 0.45%, క్రెడిట్ ఖర్చు 0.39%. సిఎఆర్ 14.62%గా ఉంది. 67.4% ఖాతాలు డిజిటల్‌గా తెరిచారు, మొత్తం లావాదేవీలలో ప్రత్యామ్నాయ చానెల్ వాటా 98.6%కి చేరింది.

### మైండ్‌స్పేస్ ఆర్.ఇ.ఐ.టి. 11 సార్వత్రిక సవర్డ్‌లు గెలిచింది



మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్ ఆర్.ఇ.ఐ.టి. 2025లో బ్రిటిష్ సేఫ్టీ కౌన్సిల్ నుండి 11 సార్వత్రిక సవర్డ్ అవార్డులను పొందింది. ఇది ఆర్.ఇ.ఐ.టి. పోర్ట్‌ఫోలియోలో 7వ సారిగా ఆరోగ్య, భద్రతా నిర్వహణలో ఉన్నత ప్రమాణాలను సాధించిందని సూచిస్తుంది మరియు 2వ సారిగా గ్లోబల్‌గా అత్యధిక సవర్డ్‌లను గెలిచిన లిస్ట్ చేసిన ఆర్.ఇ.ఐ.టి.గా గుర్తించబడింది. ఈ అవార్డులు ఆర్.ఇ.ఐ.టి.లోని 11 ప్రాపర్టీలకు లభించాయి, ఇవి భద్రత, ఆరోగ్యం, మరియు సుస్థిర వర్క్‌ప్లేస్‌లను కల్పించడంలో ఆర్.ఇ.ఐ.టి. యొక్క కట్టుబాటును ప్రతిబింబిస్తాయి. బ్రిటిష్ సేఫ్టీ కౌన్సిల్ 5-స్టార్ రేటింగ్స్ మరియు స్వతంత్ర ప్యానెల్ ద్వారా పరిశీలనను లోబడి ఉన్న సంస్థలకే ఈ అవార్డులు లభిస్తాయి. మైండ్‌స్పేస్ ఆర్.ఇ.ఐ.టి. సురక్షిత, ఆరోగ్యకర, సాంకేతిక పద్ధతుల సహాయంతో విస్తృత సేఫ్టీ నిర్వహణ, మానసిక ఆరోగ్య మరియు ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలతో పని పరిసరాలను మెరుగుపరుస్తూ, గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందింది.

### అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లాభం మరియు ఆదాయం పెరుగుదల

Alembic
Touching Lives over 100 years


అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ 2025 సెప్టెంబర్ 30 వరకు ముగిసిన రెండవ త్రైమాసికం మరియు సగం సంవత్సరానికి కలిపి ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో ఆ కంపెనీ ఆదాయం 16% పెరిగి ₹1,910 కోట్లు చేరింది, ఇబిటిడిఎ 26% పెరిగి ₹325 కోట్లు, మరియు లాభం 20% పెరిగి ₹185 కోట్లు అయింది. భారతీయ బ్రాండెడ్ వ్యాపారం 5% వృద్ధి చూపగా, అమెరికా జనరిక్స్ 21% మరియు ఎక్స్-అమెరికా అంతర్జాతీయ జనరిక్స్ 31% వృద్ధి సాధించాయి. ఏపిఐ వ్యాపారం 15% పెరిగింది. కంపెనీ కొత్త ఉత్పత్తులు ప్రారంభించడం, కాంప్లెక్స్ మరియు హైవాల్యూ ఉత్పత్తులపై దృష్టి పెట్టడం, పరిశోధన మరియు అభివృద్ధిలో ఆదాయం యొక్క 10% పెట్టుబడి చేయడం ద్వారా భవిష్యత్తు వృద్ధి కోసం సిద్ధంగా ఉంది. అమెరికాలో బ్రాండెడ్ ఔషధాలు మరియు ఐరోపాలో ఇతర మార్కెట్లలోకి ప్రవేశించింది. మొత్తం ఆదాయం క్యూ 2ఎఫ్ వై26లో ₹1,910 కోట్లు, హెచ్ 1ఎఫ్‌వై26లో ₹3,621 కోట్లు నమోదు చేసుకుంది.

### బీఎస్ఏ థండర్‌బోల్ట్ అడ్వెంచర్ బైక్ పరిచయం




నవంబర్ 6, 2025 న ఐకమా 2025 లో బీఎస్ఏ కొత్త అడ్వెంచర్ బైక్ "థండర్‌బోల్ట్"ను ప్రదర్శించింది. 1972లో చివరి బీఎస్ఏ మోటార్‌సైకిల్ ఉత్పత్తి తరువాత ఈ మోడల్ ఆధునిక సాంకేతికత, ఆన్-ఆఫ్ రోడ్ సామర్థ్యంతో కొత్త తరం రైడర్ల కోసం రూపొందించబడింది. 334సిసి లిక్విడ్ కూల్డ్ డిఓహెచ్‌సి సింగిల్ సిలిండర్ ఇంజిన్, ట్రాక్షన్ కంట్రోల్, మూడు ఎబిఎస్ మోడ్లు, డాలర్లు ఫోర్కులు, మోనో రియర్ షాక్, స్విచ్ అండ్ అసిస్ట్ క్లచ్ వంటి సాంకేతిక లక్షణాలు కలిగి ఉంది. ఎక్స్‌పోజ్డ్ ట్రెల్లిస్ ఫ్రేమ్, రియర్ రాక్, హ్యాండ్-స్ప్రే బేక్, అధిక గ్రౌండ్ క్లియరెన్స్, రీఇన్‌ఫోర్స్డ్ గార్డ్, సస్పెన్షన్ ద్వారా రైడర్ రక్షణను పెంచింది. 15.5 లీటర్ ఇంధన ట్యాంక్, బ్లూటూత్, యుఎస్‌బి ఛార్జింగ్, టర్న్-బై-టర్న్ నావిగేషన్ వంటి సౌకర్యాలతో ఎర్గోనామిక్ డిజైన్. ఈ మోడల్ మధ్య 2026 నుండి మార్కెట్‌లో అందుబాటులోకి వస్తుంది, మరియు నగర మార్గాలు, మట్టిపాస్, రోడ్లు, ధూళి, మట్టి వంటి అన్ని రకాల ప్రదేశాల్లో వినియోగానికి తగినది. బీఎస్ఏ గ్లోబల్ అడ్వెంచర్ ప్లాట్‌ఫాం ద్వారా భవిష్యత్తులో కొత్త మోడళ్ల విడుదల కూడా రూపొందించబడుతుంది, పాత వారసత్వాన్ని గౌరవిస్తూ ఆధునిక సాంకేతికతతో మిళితం చేయడం లక్ష్యం.


### ఎంఐపి ఎలక్ట్రానిక్స్ ఫండ్ రైజ్, ఎఫ్‌సిసిబి గ్లోబల్ ప్లాన్




హైదరాబాద్ 6 నవంబర్ 2025: ఎంఐపి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ బోర్డు రూ. 250 కోట్ల నిధుల సమీకరణ మరియు 15 మిలియన్ల వరకు ఎఫ్‌సిసిబి ద్వారా ఫండ్స్ రైజ్ చేయడానికి అనుమతి ఇచ్చింది, షేర్‌హోల్డర్ మరియు ఇతర నిబంధనల అనుమతికి లోబడి. కంపెనీ ఇటీవల చిప్స్ టెక్నాలజీస్‌తో అవగాహన ఒప్పందం కుదిర్చింది, దీని ద్వారా రెండు కంపెనీలు కస్టమ్ సెమికండక్టర్ సొల్యూషన్స్ ను ఎంఐపి ప్రొడక్ట్ రోడ్‌మ్యాప్ కు అనుగుణంగా అభివృద్ధి చేయనున్నాయి. కో-డెవలప్ చేయబడిన సిలికాన్ ఉపయోగించడం ద్వారా ఎంఐపి ఉత్పత్తి విభిన్నత, సిస్టమ్ పనితీరు, ఇంధన సామర్థ్యం, మరియు దీర్ఘకాల సరఫరా స్థిరత్వాన్ని పెంచే లక్ష్యంతో ఉంది. 1988 నుండి ఎల్‌ఈడీ వీడియో డిస్ప్లేలు, హై-ఎండ్ ఎలక్ట్రానిక్ మరియు లైటింగ్ సొల్యూషన్స్ రంగంలో ఎంఐపి గ్లోబల్ లీడర్. ఇండోర్, అవుట్‌డోర్, మొబైల్ ఎల్‌ఈడీ వీడియో డిస్ప్లేలు క్రీడా స్టేడియాలు, ట్రాన్స్‌పోర్ట్ హబ్‌లు, డిజిటల్ థియేటర్లు, థీమ్ పార్క్స్, ప్రకటనలు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ డిస్ప్లేలకు వినియోగాలుగా జరిగింది. హైదరాబాద్ కేంద్రంగా ఎంఐపి భారత్ లో విస్తృత మార్కెటింగ్, సేల్స్, సర్వీస్ నెట్‌వర్క్ కలిగి ఉంది, అంతర్జాతీయ మార్కెట్లలో కూడా విస్తరణ కొనసాగిస్తోంది.



"అభ్యాసమే మనిషిని సంపూర్ణంగా చేస్తుంది."
అరిస్టాటిల్



"నమ్మకం లేకుండా గొప్ప పనులు జరగవు."
హెన్రీ ఫోర్డ్



"ప్రపంచాన్ని చూసే విధానం మనల్ని మార్చుతుంది."
ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

# ముమ్మరంగా బీహార్ తొలి విడత పోలింగ్




- సాయంత్రం 5గంటల వరకు 60.13శాతం పోలింగ్
- ఓటు వేసిన జేడీయూ అధినేత, సీఎం నీతీశ్ కుమార్, విపక్ష సీఎం అభ్యర్థి, ఆర్జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్
- 14న కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందని తేజస్వీ ధీమా
- ఇద్దరు కొడుకులకు నా ఆశీర్వాదాలు ఉంటాయన్న రబ్రీ దేవి
- మోడీ , నీతీశ్ టీమే గెలుస్తుందంటూ సంజయ్ ఝూ వ్యాఖ్యలు

పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్లో జేడీయూ అధినేత, సీఎం నీతీశ్ కుమార్, విపక్ష సీఎం అభ్యర్థి, ఆర్జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ సహా పలు పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు ఓట్లు వేశారు. తన సొంత జిల్లా బఖ్తియార్పుర్లోని మంజు సిన్హా ప్రాజెక్ట్ గర్ల్స్ హైస్కూల్లో ఉదయం 10:05 గంటలకు ముఖ్యమంత్రి నీతీశ్ ఓటు వేశారు. అనంతరం తన పూర్వీకుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడి నుంచి పట్నాకు తిరిగి వెళ్లారు. ఓటు వేయడం అనేది హక్కు మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్యంలోని పౌరుడి బాధ్యత కూడా అని పేర్కొంటూ సీఎం నీతీశ్ ట్వీట్ చేశారు.పట్నా వెటర్నరీ కళాశాలలోని పోలింగ్ బూత్లో విపక్ష సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, లాలూ సతీమణి రబ్రీ దేవి, రోహిణి ఆచార్య, మీసా భారతి, తేజస్వి యాదవ్ సతీమణి రాజశ్రీ ఓట్లు వేశారు. ఈ సందర్భంగా తేజస్వి యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, ఈనెల 14న మహా కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. లాలూ ప్రసాద్ కుమార్తె రోహిణి ఆచార్య తన తండ్రి పక్కనే నిలబడి, ఆయన నీడలా వ్యవహరించారు. ఓటింగ్ తర్వాత మీడియాతో మాట్లాడకుండానే లాలూ ప్రసాద్ యాదవ్ వెళ్లిపోయారు. విపక్ష సీఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ భార్య రాజశ్రీ యాదవ్ తొలిసారిగా బిహార్లో ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో ఏమీ మాట్లాడలేదు."ఇద్దరు కుమారుల(తేజస్వీ, తేజ్ ప్రతాప్)కు నా ఆశీర్వాదాలు ఉంటాయి. తేజ్ ప్రతాప్ యాదవ్ సొంతంగా పోటీ చేస్తున్నాడు. నేను వాళ్లిద్దరి అమ్మను. ఇద్దరికీ మంచే జరగాలని కోరుకుంటాను. నా కొడుకులు ఇద్దరు కూడా విజయం సాధించాలి. మహిళలు సహా ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల నుంచి బయటకు వచ్చి ఓటు వేయాలని నేను కోరుతున్నాను. ఓటుహక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలి. ఈ సారి మార్పు వస్తుంది. ప్రజలు మార్పు తెస్తారు" అని లాలూ ప్రసాద్ యాదవ్ సతీమణి రబ్రీ దేవి అన్నారు.

**తల్లిదండ్రుల దీవెనలకు ప్రత్యేక స్థానం ఉంటుంది :** తేజ్ ప్రతాప్ తల్లి రబ్రీ దేవి వ్యాఖ్యలపై జనశక్తి జనతాదళ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు తేజ్ ప్రతాప్ యాదవ్ స్పందించారు. తనకు తల్లిదండ్రుల ఆశీర్వాదాలు సదా ఉంటాయన్నారు. తల్లిదండ్రుల దీవెనలకు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. ప్రజల దీవెనలకు సైతం ప్రత్యేకమైన స్థానం ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. బిహార్ ప్రజలంతా తప్పకుండా ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఓటూ ముఖ్యమైందే అని తెలిపారు.

**ఇది సీఎం నీతీశ్కు చివరి ఎన్నిక :** ముకేశ్ సహానీ, విపక్ష డిప్యూటీ సీఎం అభ్యర్థి "ఇది సీఎం నీతీశ్కు చివరి ఎన్నిక. అందుకే ఆయన ఇష్టం వచ్చినన్ని హామీలను ఇచ్చుకోవచ్చు. కానీ మా విపక్ష కూటమికి ఒక విజన్ ఉంది. మేం ప్రజలకు సేవ చేయాలని అనుకుంటున్నాం. అందుకే మేం చాలా బాధ్యతాయుతంగా హామీలు ఇచ్చాం" అని విపక్ష మహా కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి, వీఐపీ పార్టీ అధినేత ముకేశ్ సహానీ తెలిపారు. ఆయన తన కుటుంబంతో కలిసి గౌర బౌరంలో ఓటు వేశారు.

**ధరించిన మహిళలను చెక్ చేయడం తప్పేమీ కాదు:** కేంద్రమంత్రి గిరిరాజ్ "పోలింగ్ బూత్లలో బురా? ధరించిన మహిళలను చెక్ చేయడం తప్పేమీ కాదు. దానివల్ల ఓట్లచోరీ ఆగుతుంది. ఇది మతపరమైన వివక్ష కాదు. మనమేం పాకిస్థాన్లో లేం. కనీసం బిహార్లో తేజస్వి యాదవ్ ప్రభుత్వం కూడా లేదు. ఇక్కడ షరియా చట్టమేదీ అమలు కావడం లేదు" అని లఖీసరాయ్లో ఓటు వేసిన అనంతరం కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ వ్యాఖ్యానించారు.

**డెవలప్మెంట్కే ప్రజలు ఓట్లు వేయాలి :** డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి "సీఎం నీతీశ్ ఆరంభించిన బిహార్ వికాసం ఆగకూడదు. అది కొనసాగాలి. ఇప్పుడు బిహార్ ఇలా ఉందంటే దానికి కారకుడు సీఎం నీతీశే. డెవలప్మెంట్కే ప్రజలు ఓట్లు వేయాలి" అని తారాపుర్లో ఓటు వేసిన అనంతరం డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి పేర్కొన్నారు.

ఐదుసార్లు గెలిచా– ఇంకోసారి కూడా గెలుస్తా : రాష్ట్ర మంత్రి సునీల్ కుమార్ రాష్ట్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి, బీజేపీ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ బిహార్ షరీఫ్లో కుటుంబంతో కలిసి ఓటు వేశారు. తాను ఇప్పటివరకు ఐదుసార్లు ఎన్నికల్లో గెలిచానని, ఈసారి కూడా అత్యధిక ఓట్లతో గెలుస్తానని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. తనకు కచ్చితంగా ప్రజల ఆశీస్సులు ఉంటాయన్నారు."బిహార్ ప్రజలకు ఇంతకంటే మంచి అవకాశం ఎప్పుడూ రాలేదు. పోలింగ్ కేంద్రాలకు ఓటు వేయడానికి వస్తున్న ఓటర్ల సంఖ్యను చూస్తుంటే, ప్రధాని నరేంద్రమోదీ, సీఎం నీతీశ్ల టీమ్ విజయవంతం అవుతుందని స్పష్టంగా తెలుస్తోంది" అని జేడీయూ రాజ్యసభ ఎంపీ సంజయ్ ఝూ పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్, ఆయన సతీమణి మాయా శంకర్ కలిసి పట్నాలోని ఓ పోలింగ్ బూత్లో ఓటు వేశారు.లఖిసరాయ్ ఘటనపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం మరోవైపు లఖిసరాయ్ ఘటనపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిహార్ పోలింగ్ బూత్లలో బురా? ధరించిన మహిళలను చెక్ చేయడం తప్పేమీ కాదు. దానివల్ల ఓట్లచోరీ ఆగుతుంది. ఇది మతపరమైన వివక్ష కాదు. మనమేం పాకిస్థాన్లో లేం. కనీసం బిహార్లో తేజస్వి యాదవ్ ప్రభుత్వం కూడా లేదు. ఇక్కడ షరియా చట్టమేదీ అమలు కావడం లేదు" అని లఖీసరాయ్లో ఓటు వేసిన అనంతరం కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ వ్యాఖ్యానించారు.డెవలప్మెంట్కే ప్రజలు ఓట్లు వేయాలి : డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి "సీఎం నీతీశ్ ఆరంభించిన బిహార్ వికాసం ఆగకూడదు. అది కొనసాగాలి. ఇప్పుడు బిహార్ ఇలా ఉందంటే దానికి కారకుడు సీఎం నీతీశే. డెవలప్మెంట్కే ప్రజలు ఓట్లు వేయాలి" అని తారాపుర్లో ఓటు వేసిన అనంతరం డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి పేర్కొన్నారు.ఐదుసార్లు గెలిచా– ఇంకోసారి కూడా గెలుస్తా రాష్ట్ర మంత్రి సునీల్ కుమార్రాష్ట్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి, బీజేపీ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ బిహార్ షరీఫ్లో కుటుంబంతో కలిసి ఓటు వేశారు. తాను ఇప్పటివరకు ఐదుసార్లు ఎన్నికల్లో గెలిచానని, ఈసారి కూడా అత్యధిక ఓట్లతో గెలుస్తానని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. తనకు కచ్చితంగా ప్రజల ఆశీస్సులు ఉంటాయన్నారు."బిహార్ ప్రజలకు ఇంతకంటే మంచి అవకాశం ఎప్పుడూ రాలేదు. పోలింగ్ కేంద్రాలకు ఓటు వేయడానికి వస్తున్న ఓటర్ల సంఖ్యను చూస్తుంటే, ప్రధాని నరేంద్రమోదీ, సీఎం నీతీశ్ల టీమ్ విజయవంతం అవుతుందని స్పష్టంగా తెలుస్తోంది" అని జేడీయూ రాజ్యసభ ఎంపీ సంజయ్ ఝూ పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్, ఆయన సతీమణి మాయా శంకర్ కలిసి పట్నాలోని ఓ పోలింగ్ బూత్లో ఓటు వేశారు.లఖిసరాయ్ ఘటనపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘంమరోవైపు లఖిసరాయ్ ఘటనపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిహార్ ఆదేశించింది. ఎవరూ కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవటానికి అనుమతించబోమని జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు. దానివల్ల ఓట్లచోరీ ఆగుతుంది. ఇది మతపరమైన వివక్ష కాదు. మనమేం పాకిస్థాన్లో లేం. కనీసం బిహార్లో తేజస్వి యాదవ్ ప్రభుత్వం కూడా లేదు. ఇక్కడ షరియా చట్టమేదీ అమలు కావడం లేదు" అని లఖీసరాయ్లో ఓటు వేసిన అనంతరం కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ వ్యాఖ్యానించారు. బాధ్యులపై కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆదేశించింది. ఎవరూ కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవటానికి అనుమతించబోమని జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు. బాధ్యులపై కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# జంగిల్ రాజ్ హయాంలో అభివృద్ధి శూన్యం

- జంగిల్ రాజ్' పార్టీలు వేరు, మోడీ వేరు
- చొరబాటుదారులపై ఆర్జేడీ, కాంగ్రెస్ మెతక వైఖరి
- ఇండియా కూటగమిపై ప్రధాని మోడీ ఫైర్
- బీహార్లోని ఆరారియా ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రధాని మోడీ

పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ వేళ విపక్ష ఆర్జేడీపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫైర్ అయ్యారు. 15 ఏళ్ల ఆర్జేడీ జంగిల్ రాజ్ వల్ల రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. గురువారం రోజు బిహార్లోని అరారియాలో ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రసంగిస్తూ నిల్ బటే సన్నాటా అనే పదాన్ని ప్రధాని ప్రయోగించారు. 'సున్నాను సున్నాతో భాగిస్తే ఏమీ మిగలదు' అని దానర్థం. జంగిల్ రాజ్ కాలంలో ఎన్ని ఎక్స్ప్రెస్ వేలు, వంతెనలు, స్పోర్ట్స్ కాంప్లెక్సు్లు, టూరిస్ట్ సర్క్యూట్లు నిర్మించారు అంటే వచ్చే సమాధానం సున్నా అని మోదీ విమర్శించారు. 1990 నుంచి 2005 వరకు సాగిన జంగిల్ రాజ్ వల్ల యావత్ బిహార్ రాష్ట్రం నాశనమైందన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నామనే పేరుతో ఖజానాను ఆర్జేడీ లూటీ చేసిందని ఆరోపించారు.'15 ఏళ్ల జంగిల్ రాజ్లో కోసీ నదిపై ఎన్ని వంతెనలు కట్టారు ? సున్నా. కనీసం ఒక్కటి కూడా నిర్మించలేదు. అస్సలు రాష్ట్ర ప్రజలను పట్టించుకోలేదు. అప్పట్లో బిహార్ను పాలించిన జంగిల్ రాజ్ పార్టీలు తామే అంతిమ పాలకులం అని భావించేవి. కానీ నా దృష్టిలో ప్రజలే సుప్రీం. ఆనాడు రాష్ట్రాన్ని పాలించిన వాళ్లు తమను తాము 'మాయీ–బాప్' అని చెప్పుకునేవారు. తమను తాము చక్రవర్తులు అనుకునేవారు. కానీ మోదీ విభిన్నం. నాకు ప్రజలే మాయీ–బాప్. మీరే నా శక్తి. మీరే నా మార్గదర్శకులు. ప్రజల చేతిలోనే నా రిమోట్ కంట్రోల్ ఉంది. పెద్దసంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓట్లు వేస్తున్న ప్రజలకు నా అభినందనలు. అందరూ తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలి. మళ్లీ తప్పకుండా ఎన్డీఏ కూటమే గెలుస్తుంది. రాష్ట్ర ప్రజలంతా ఇదే అనుకుంటున్నారు. రాష్ట్ర ప్రజల స్వప్నాలను, లక్ష్యాలను సాకారం చేయడమే మోదీ పని. ఇది మోదీ గ్యారంటీ' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.'చొరబాటుదారులపై ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు మెతక వైఖరిని అవలంభిస్తాయి. కానీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం శ్రీరాముడు, ఛఠీ మయ్యాలను ఆ పార్టీలు ఇష్టపడవు. అయోధ్యతో పాటు నిశాద్ రాజ్, మాతా శబరి, మహర్షి వాల్మీకీల పుణ్య క్షేత్రాలను దర్శించేందుకు విపక్ష నేతలు రెడీగా లేరు. వాళ్లకు దళితులు, బీసీలు అంటే ద్వేషం. ఆర్జేడీ, కాంగ్రెస్లకు అధికారం వస్తే, వాళ్లు చొరబాటుదారులకు వెనుక తలుపు నుంచి ఎంట్రీ కల్పిస్తారు. ఓటు



బ్యాంకు రాజకీయాల కోసం ఇదంతా చేస్తారు. కానీ దీని ప్రతికూల ప్రభావం దేశ ప్రజలపై పడుతుంది. భారత పౌరులకు చెందాల్సిన ప్రతీ దానిలో చొరబాటుదారులు వాటాను అడుగుతారు. ఛఠీ మయ్యాపై ప్రజలకు ఉండే భక్తిని ఒక నాటకంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈ ఎన్నికల ఫలితాల ద్వారా బిహార్లోని విపక్ష కూటమిలో ఉన్న పార్టీలు ఒకరి తలలను మరొకరు పగలగొట్టుకుంటాయి. ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఘర్షణ పతాక స్థాయికి చేరింది. ఇప్పుడు వాళ్ల డిప్యూటీ సీఎం అభ్యర్థి కూడా జంగిల్ రాజ్కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు' అని ప్రధాని మోదీ చెప్పారు.

# ఫిలిప్పీన్స్‌లో ఎమర్జెన్సీ



- తుపాను బీభత్సానికి 114 మంది మృతి, 127మంది గల్లంతు
- వరదల్లో కొట్టుకుపోయిన 127 మంది
- అత్యవసర పరిస్థితిని ప్రకటించిన ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు


ఫిలిప్పీన్స్ ఫిలప్పీన్స్లో కల్మేగీ తుపాను బీభత్సం ఇంకా కొనసాగుతోంది. తుపాను కారణంగా సెంట్రల్ ప్రావిన్స్లో దాదాపు 114మంది మృతిచెందగా, 127 మంది వరదల్లో గల్లంతైనట్లు పిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ తెలిపారు. విపత్తుదళ అధికారులతో జరిగిన సమావేశంలో మార్కోస్ తుపాను పరిణామాల గురించి ప్రధానంగా చర్చించారు. అనంతరం దేశంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు ప్రకటించారు. తుపాను వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు విపత్తు ప్రతిస్పందన అధికారులతో సమావేశమైన తర్వాత ఈ నిర్ణయాన్ని అధ్యక్షుడు వెల్లడించారు. అత్యవసర నిధులను వేగంగా పంపిణీ చేయడానికి, ఆహార నిల్వలు, అధిక ధరలను నిరోధించడానికి ఇది వీలు కల్పిస్తుందని అధికారిక వర్గాలు తెలిపాయి.సెంట్రల్ ఫిలిప్పీన్స్లో కల్మేగీ తుపాను దాటికి భారీ వరద పోటెత్తిందని, పలువురు ఇళ్లలోనే చిక్కుకోగా, డజన్లకొద్దీ కార్లు కొట్టుకుపోయాయని అధికారులు తెలిపారు. ఇళ్లలోకి వరద చేరడంతో సహాయం కోసం ప్రజలు ఇళ్ల పైకప్పులు ఎక్కినట్లు తెలిపారు. సహాయక చర్యలు చేపట్టడానికి వెళ్లిన వైమానిక దళ హెలికాప్టర్ అగుసాన్ డెల్సర్ ప్రావిన్సులో మంగళవారం కూలిపోయింది. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. తపాను ప్రభావంతో వందల సంఖ్యలో ప్రజలు రక్షించండంటూ తమకు ఫోన్ చేసినట్లు రెడ్క్రాస్ ప్రతినిధులు వెల్లడించారు. తుపాను నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యగా 4 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. అలాగే దీవుల మధ్య నడిచే నౌకలు, చేపల పట్టేందుకు వెళ్లేవారిని నిలిపివేశారు.

**కోలుకునేలోపే మరో దెబ్బ!**

కల్మేగీ తుపాను శుక్రవారం ఉదయానికి వియత్నాం తీరాన్ని చేరుకుంటుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. థాయ్లాండ్ వాతావరణ విభాగం ఉత్తర, తూర్పు, మధ్య ప్రాంతాల్లో తీవ్ర వర్షాల హెచ్చరిక జారీ చేసింది. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు సంభవించే అవకాశం ఉందని సూచినలు జారీ చేసింది. వియత్నాం అధికార యంత్రాంగం ముందస్తు చర్యల్లో నిమగ్నమయ్యాయి.ఇదిలా ఉండగా సెప్టెంబర్ 30న ఫిలిప్పీన్స్లో 6.9 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ విపత్తులో 72 మంది ప్రాణాలు కోల్పోగా, 147 మంది గాయపడ్డారు. అనేక ఇళ్లు, బహుళ అంతస్తుల, భవనాలు ధ్వంసమయ్యాయి. ఈ భూకంపం ధాటికి దాన్బంటాయన్ సమీపంలో ఉన్న చారిత్రక రోమన్ కాథలిక్ చర్చి తీవ్రంగా దెబ్బతినట్లు అధికారులు పేర్కొన్నారు. భూకంపం నుంచి కోలుకునేలోపే తుపాను రూపంలో మరో విపత్తు ఫిలిప్పీన్స్ను మరింత దెబ్బతీసింది.

**అత్యధికంగా సిబూలో 49 మంది మృతి!**

మంగళవారం భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు కారణంగా నదులు, కాలువలు ఉప్పొంగాయని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అత్యధికంగా సిబూలో 49 మంది వరదల్లో మునిగి చనిపోయారని, మరికొందరు కొండచరియలు విరిగిపడి శిథిలాల కింద చిక్కుకుని ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. ఈ ప్రాతంలో 13 మంది వరకు అదృశ్యమైనట్లు పేర్కొన్నారు. తుపాను కోసం ముందస్తుగా చర్యలన్నీ తీసుకున్నామని సిబూ గవర్నర్ బారిక్వాట్రో తెలిపారు.




# ఓటర్ల జాబితాలో ఉన్నది నేను కాదు

- భారత రాజకీయాలతో నాకు పనిలేదు
- రాహుల్ గాంధీ ఆరోపణలపై స్పందించిన బ్రెజిలియన్ మోడల్
- భారత్‌లో ఓటు లేదని లారిస్సా స్పష్టీకరణ
- ప్రస్తుతం మోడలింగ్ చేయడం లేదని క్లారిటీ
- రాహుల్ వ్యాఖ్యలతో 'ఇన్స్టా' ఫాలోవర్లు పెరిగారని వెల్లడి

న్యూఢిల్లీ హరియాణా ఓటర్ల జాబితాలో ఒక బ్రెజిలియన్ మోడల్ ఫొటోతో 22 ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు కీలక మలుపు తీసుకున్నాయి. ఆశ్చర్యకరంగా ఈ అంశంపై ఆ బ్రెజిలియన్ మోడల్ లారిస్సా స్పందించారు. భారత్లోని ఓటర్ల జాబితాలో ఉన్న తన ఫొటో చాలా పాతదని, తాను మోడలింగ్ కెరీర్ను ఆరంభించిన తొలినాళ్ల నాటి ఫొటోను అక్కడ వినియోగించారని తెలిపారు. ప్రస్తుతం తాను మోడలింగ్ చేయడం లేదని లారిస్సా స్పష్టం చేశారు.డిజిటల్ ఇన్ఫ్లుయెన్సర్గా, హెయిర్ డ్రెస్సర్గా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. భారత రాజకీయాలతో తనకేం పని లేదని ఆమె తేల్చి చెప్పారు. ఒక స్టాక్ ఇమేజ్ వేదిక నుంచి తన ఫొటోను కొని, తన అనుమతి తీసుకోకుండానే వినియోగించారని లారిస్సా ఆరోపించారు. భారత్లోని ఓటర్ల జాబితాలో ఉన్నది తాను కానే కాదని, అక్కడికి తాను ఒక్కసారి కూడా వెళ్లలేదని పేర్కొన్నారు. ఈ మేరకు సందేశంతో ఆమె ఒక వీడియోను విడుదల చేశారు. భారత ప్రజలంటే తనకు ఇష్టమని వెల్లడించారు.

'ఇన్స్టాగ్రామ్లో నా ఫాలోవర్లు పెరిగారు' : "భారత్లోని ఓటర్ల జాబితాలో నా ఫొటో ఉందని రాహుల్ గాంధీ ప్రకటించిన తర్వాత, ఇన్స్టాగ్రామ్ ఖాతాకు మెసేజ్లు, కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. ప్రత్యేకించి భారతీయులు పెద్దసంఖ్యలో మెసేజ్లు చేస్తున్నారు. చాలామంది నా జాతీయతకు సంబంధించిన సమాచారాన్ని అడుగుతున్నారు. నా ఇన్స్టాగ్రామ్ ఖాతాలోకి భారతీయులకు స్వాగతం. ఇప్పుడు నా ఫాలోవర్ల సంఖ్య బాగా పెరిగింది. భారత్లో ఓటు ఉందా అని చాలామంది నన్ను అడుగుతున్నారు. అక్కడ ఓటర్ల జాబితాలో ఉన్నది నేను కాదు. నా ఫొటోను మాత్రమే అక్కడ వాడుకున్నారు" అని లారిస్సా స్పష్టం చేశారు.

**భారతీయులకు రుణపడిఉంటా!**

"ఇన్స్టాగ్రామ్లో నా స్టోరీస్ను చూస్తున్న, షేర్ చేస్తున్న భారతీయులకు ధన్యవాదాలు. నా ఇన్స్టా స్టోరీల ట్రాన్స్లేషన్ వర్షన్లను భారతీయులు వింటున్నారు. నాకు భారతీయుల భాష తెలియదు. అయినప్పటికీ నన్ను ప్రోత్సహిస్తున్నందుకు వారికి మనసారా రుణపడి ఉంటాను. నేను మెక్సికన్ పౌరురాలిలా కనిపిస్తానని అనుకునే దాన్ని. కానీ అకస్మాత్తుగా భారత్లో నాకు ఓటు ఉందనే తప్పుడు ప్రచారం జరిగింది" అని లారిస్సా పేర్కొన్నారు.

**భారతీయ జర్నలిస్టులు నన్ను సంప్రదించారు!**

"భారత్లో ఓటు అంశంపై నా వివరణ తీసుకునేందుకు చాలామంది భారతీయ జర్నలిస్టులు ట్రై చేశారు. ఒకప్పుడు నేను మోడల్ను. ఇప్పుడు ఆ పని చేయడం లేదని వారికి చెప్పాను. భారత్లో నా పాపులారిటీని పెంచుకునేందుకు కొన్ని భారతీయ భాషా పదాలను నేర్చుకోవాలని అనుకుంటున్నాను. 'నమస్తే' అనే పదం ఒక్కటే నాకు తెలుసు. ఇంకొన్ని పదాలు నేర్చుకోవాలి. త్వరలోనే మరిన్ని భారతీయ భాషా పదాలతో ఇంకో వీడియోను రిలీజ్ చేస్తా. భారత్లో ఫేమస్ అవుతా" అని లారిస్సా చెప్పారు.

**అసలేం జరిగింది– రాహుల్ గాంధీ ఏమని తేరోపించారు!**

హరియాణాలోని ఓటర్ల జాబితాలో లారిస్సా ఫొటోతో 22 ఓట్లు నమోదు కావడం వెనుక కేంద్రీకృత ప్లాన్ ఉందని బుధవారం రోజు రాహుల్ గాంధీ ఆరోపించారు. లారిస్సా ఫొటోను కలిగిన ఓటర్లకు సీమా, స్వీటీ, సరస్వతి అనే వివిధ పేర్లు పెట్టారని తెలిపారు. లారిస్సా ఫొటోతో ఓట్లు కలిగిన వాళ్లు రాయ్ అసెంబ్లీ స్థానంలోని 10 పోలింగ్ బూత్లలో 22 సార్లు ఓట్లు వేశారని తెలిపారు. ఈ మేరకు వివరాలతో కూడిన 'హెచ్–ఫైల్స్' తమ వద్ద ఉన్నాయని రాహుల్ చెప్పారు. హరియాణాలో 25.41 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారని చెప్పారు. వీరిలో 19.26 లక్షల మందికి ఒకటికి మించి ఓట్లు ఉండగా, 93వేల మందికి తప్పుడు అడ్రస్లతో ఓట్లు, 5.21 లక్షల మంది డూప్లికేట్ ఓటర్లు ఉన్నారని వివరించారు.

# మిస్ యూనివర్స్ పోటీల్లో హైడ్రామా

### అందాల తారలు వాకౌట్




థాయ్ థాయ్‌లాండ్‌లో జరుగుతోన్న 74వ మిస్ యూనివర్స్ పోటీల్లో హైడ్రామా చోటుచేసుకుంది . ఆతిథ్య దేశానికి చెందిన ఓ అధికారికి, మెక్సికో భామకు మధ్య చోటుచేసుకున్న వాగ్వాదం బహిరంగ క్షమాపణలకు దారితీసింది. వివాదం మొత్తం ఫేస్‌బుక్‌లో లైవ్‌స్ట్రీమ్ కావడంతో నెట్టింట్లో అదికాస్త వైరల్‌గా మారింది. ఇంతకీ ఏం జరిగిందంటే.మిస్ యూనివర్స్ పోటీల్లో భాగంగా మిస్ మెక్సికో ఫాతిమా బోష్ ఒక షూట్‌కు హాజరుకాలేదు మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ నేషనల్ డైరెక్టర్, మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవాత్ ఆమె గైర్హాజరుపై ప్రశ్నించారు. తెలివితక్కువ వ్యక్తి అనే అర్థం వచ్చేలా ఆమెను నిందించారు. దాంతో ఆమె మాట్లాడుతూ.. "మీరు మమ్మల్ని గౌరవించినట్లే మేము మిమ్మల్ని గౌరవిస్తాం. ఇక్కడ నేను నా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. నా దేశ సంస్థతో మీకు ఏదైనా సమస్య ఉంటే అందులోకి నన్ను లాగకండి" అని తీవ్రంగా స్పందించారు. "తొలుత నా మాట విని, తర్వాత వాదించండి" అంటూ నవాత్ బదులిచ్చారు. ఈ మాటలు ఇద్దరి మధ్య వాగ్వాదానికి దారితీశాయి. దాంతో ఫాతిమాతో పాటు మరికొన్ని దేశాలకు చెందిన పోటీదారులు వేదిక నుంచి వాకౌట్ చేశారు. తర్వాత ఆమె బయటకు వచ్చి తన అసహనాన్ని వెళ్లగక్కారు. ఈ వ్యవహారం ఫేస్‌బుక్‌లో లైవ్ స్ట్రీమింగ్ అయింది. దీంతో నవాత్‌పై విమర్శలు వ్యక్తమవడంతో ఆ డైరెక్టర్ క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది. దీనిపై మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ కూడా స్పందించింది. ఈ ఘటనను ఖండిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. జైపూర్ వేదికగా ఆగస్టు 18న జరిగిన 'మిస్ యూనివర్స్ ఇండియా 2025' పోటీల్లో మణిక విశ్వకర్మ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆమె ఈ యూనివర్స్ పోటీల్లో పాల్గొంటున్నారు. గత ఏడాది విశ్వసుందరి కిరీటాన్ని డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా కెజార్ హెల్విగ్ గెలుపొందారు.

# ఆసియాలో హ్యాపీయెస్ట్ సిటీగా ముంబై

### ముంబైలో సంతోషంగా ఉన్న 94 శాతం మంది ప్రజలు



న్యూఢిల్లీ : ఆసియాలో "అత్యంత సంతోషకరమైన నగరం"గా భారతీయ నగరం నిలిచింది. టైమ్ అవుట్ నిర్వహించిన కొత్త సర్వే ప్రకారం, ముంబై 2025గానూ ఈ టైటిల్ను గెలుచుకుంది. పట్టణవాసులు తమ పరిసరాలు, జీవనశైలి, సమాజాల గురించి ఎలా భావిస్తున్నారో అంచనా వేయడానికి ప్రధాన నగరాల్లో 18,000 మందికి పైగా నివాసితులను వార్షిక సర్వే చేసింది. కల్చర్, ఆహారం, నైట్ లైఫ్, జీవన నాణ్యతతో సహా అనేక అంశాల ఆధారంగా సర్వేలో పాల్గొన్న వారు తమ నగరాలకు రేటింగ్ ఇచ్చారు.ముంబైలోని నివాసితులు 94 శాతం మంది తమ నగరం తమకు ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. 89 శాతం తాము ఇంతకుముందు నివసించిన ప్రాంతం కన్నా ముంబై సంతోషంగా ఉందని వెల్లడించారు. 88 శాతం మంది నగరంలో ప్రజలు సంతోషంగా ఉన్నట్లు భావిస్తున్నారు. 87 శాతం మంది ఇటీవల కాలంలో నగరంలో ఆనందం పెరిగిందని చెప్పారు. ముంబైలో అభివృద్ధి చెందిన ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీ, కెరీర్ అవకాశాలు, ఉత్సాహభరితమైన స్ట్రీట్ ఫుడ్ కల్చర్ నగరాన్ని ఈ టైటిల్ రేసులో ముందుంచింది.

**టైమ్ అవుట్ ప్రకారం 2025కి తేసియాలోని టాప్ 10 సంతోషకరమైన నగరాలు:**

1. ముంబై, భారతదేశం,2. బీజింగ్, చైనా,3. షాంఘై, చైనా,4. చియాంగ్ మై, థాయిలాండ్,5. హనోయ్, వియత్నాం,6. జకార్తా, ఇండోనేషియా,7. హాంకాంగ్ 8. బ్యాంకాక్, థాయిలాండ్,9. సింగపూర్,10. సియోల్, దక్షిణ కొరియా

అనూహ్యంగా ఆసియాలో అతిపెద్ద నగరాలైన సియోల్, సింగపూర్, టోక్యోతో సహా అనేక సిటీలు ఈ జాబితాలో చోటు సంపాదించుకోకపోవడం గమనార్హం.

# బీహార్ డిప్యూటీ సీఎం కాన్వాయ్‌పై దాడి

- ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని బీజేపీ ఆరోపణ
- అధికారంలోకి వచ్చిన తర్వాత ఛాతిపై బుల్డోజర్ ఎక్కిస్తామని వార్నింగ్



పట్నా: బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి తొలి దశ పోలింగ్ గురువారం జరుగుతోంది. అయితే, రాష్ట్రంలోని లఖిసరై జిల్లాలో పోలింగ్ రోజున ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌పై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లతో, ఆవు పేడతో, చెప్పులతో దాడులు చేశారు. లఖిసరై నుంచి మూడు సార్లు ఎమ్మెల్యే అయిన సిన్హా, ఖోరియారి గ్రామాన్ని సందర్శించకుండా అడ్డుకునేందుకు ఆర్జేడీ మద్దతుదారులే ఈ దాడికి పాల్పడినట్లు బీజేపీ ఆరోపించింది. అనేక మంది సిన్హా కారును అడ్డుకుని "ముర్దాబాద్" అంటూ నినాదాలు చేశారు. గ్రామంలోకి ప్రవేశించకుడా ఆపేశారు."వీరంతా ఆర్జేడీ గుండాలు, ఎన్డీయే అధికారంలోకి వస్తుందని వారికి తెలుసు. అందుకే వారు గుండాయిజానికి పాల్పడుతున్నారు. వారు నా పోలింగ్ ఏజెంట్‌ను తిప్పిపంపారు. అతడిని ఓటు వేయనీయలేదు. జిల్లా పోలీసులు పిరికివారు. కేంద్ర బలగాలను మోహరించాలి." అని సిన్హా అన్నారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత, వారి ఛాతీలపై మేము బుల్డోజర్లు ఎక్కిస్తామని హెచ్చరించారు. కొన్ని బూతుల్లో బూత్ క్యాప్చరింగ్ జరిగిందని డిప్యూటీసీఎం ఆరోపించారు.

# న్యూయార్క్‌కు సాయం చేస్తాం

వాషింగ్టన్ : న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో జొహ్రాన్ మమ్దానీ గెలిస్తే నగరానికి అందించే ఫెడరల్ నిధులను తగ్గిస్తానని గతంలో హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫలితాల తర్వాత కొంతమేర వెనక్కి తగ్గారు.మమ్దానీ గెలిస్తే న్యూయార్క్ సిటీకి ఫెడరల్ ఫండింగ్ తగ్గించే అవకాశముందని ఎన్నికల ముందు ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే, మమ్దానీ విజయం అనంతరం మయామిలో జరిగిన అమెరికా బిజినెస్ ఫోరమ్లో మాట్లాడిన ట్రంప్ న్యూయార్క్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇందుకోసం వారికి తాను కొంతైనా సాయం చేస్తానని ప్రకటించారు.అలాగే, జొహ్రాన్ మమ్దానీ, డెమోక్రాట్లపై మాత్రం ట్రంప్ తన విమర్శలను కొనసాగించారు.

# ఆంధ్రా కురియన్ మండవ జానకీ రామయ్య మృతి

● విజయ డెయిరీ విస్తరణకు విశేష కృషి ● మొవ్వ అభివృద్ధికి బాటలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయ డెయిరీ మాజీ చైర్మన్ మండవ జానకి రామయ్య (93) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం ఉదయం గన్నవరం శివారులోని రుషి వాటిక వృద్ధుల నిలయంలో తుదిశ్వాస విడిచారు. 27 సంవత్సరాలపాటు విజయ డెయిరీ చైర్మన్ గా పని చేశారు. "ఆపరేషన్ ఫ్లడ్" ద్వారా డాక్టర్ వర్గీస్ కురియన్ భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగాని తయారు చేశారు. అరుదైన దార్శనికత కలిగిన డాక్టర్ కురియన్ తన జీవిత కాలాన్ని భారతదేశ రైతులను శక్తిమంతం చేయడం కోసం అంకితం చేశారు. అందుకే ఆయనను "శ్వేత విప్లవ పితామహుడు" గా పిలుస్తారు.అదే రీతిలో మండవ జానకీ రామయ్య విజయ డెయిరీ పరిధిలోని రైతులను ఆర్థికంగా శక్తిమంతులను చేశారు. రాజకీయాలకు అతీతంగా డెయిరీలోని పాలనా వ్యవహారాలను కొనసాగించారు. పాల ఉత్పత్తిదారులకు మెరుగైన సేవలు అందించేందుకు జానకిరామయ్య చాలా కృషి చేశారు. విజయ డెయిరీని విస్తరించడంలో జానకిరామయ్య చేసిన కృషి అసామాన్యం. పాడి పరిశ్రమ అభివృద్ధికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా డాక్టర్ కురియన్ అవార్డు లభించింది.

**మండవ ప్రస్థానం**

మండవ జానకి రామయ్య ప్రస్థానం ఇంతింతై ఓటుడింతై అన్న చందంగా సాగింది. 1981 పూర్వం తెలంగాణలో, విశాఖ స్టీల్ ప్లాంట్ లో క్లాస్ 1 కాంట్రాక్టర్. 1981లో మొవ్వ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి ఏకగ్రీవానికి రాజీ చేయించాలని గ్రామస్తులు ఆయన్ని పిలిపించారు. అయితే రాజీ కుదరక పోవటంతో ఆయన్నే రంగంలోకి దించగా అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. అప్పటి నుండి మొవ్వ గ్రామ అభివృద్ధి మొదలైంది. గ్రామంలో సుమారు 21 ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయించారు. కేవలం 5000 జనాభా ఉన్న గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, వేమూరి సుందర రామయ్య ఆర్థిక తోడ్పాటుతో డిగ్రీ కళాశాల, పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెంటర్ స్థాపించటంలో విశేష కృషి చేశారు. గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రవాస భారతీయుడు మండవ కనకయ్య కుమారుడు బాబూరావు ఆర్థిక తోడ్పాటు అందించగా జానకి రామయ్య రికార్డు సమయంలో నిర్మాణం పూర్తి చేశారు. తద్వారా పంచాయతీకి సంవత్సరానికి సుమారు 20 లక్షల రూపాయిల ఆదాయం లభిస్తోంది. అంతే కాకుండా కృష్ణా జిల్లా పాల ఉత్పత్తి దారుల పరస్పర సహకార సంఘం అధ్యక్షుడిగా 27 సంవత్సరాలు ఏకగ్రీవంగా ఎన్నికై తీవ్ర



నష్టాల్లో ఉన్న సంస్థని లాభాలు బాట పట్టించారు. 5 సంవత్సరాలపాటు ఉమ్మడి రాష్ట్ర డెయిరీ ఫెడరేషన్ చైర్మన్ గా పని చేసి అత్యుత్తమ సేవలు అందించారు. ప్రతీ ముఖ్యమంత్రి వద్ద అనేక ప్రశంసలు అందుకున్నారు. తన 94 వ ఏట అనారోగ్య కారణంగా గురువారం ఉదయం 7గం.లకి తుది శ్వాస విడిచారు. అంత్యక్రియలు గురువారం సాయంత్రం జరిగాయి. వారి భార్య 6 సంవత్సరాల క్రితం పరమపదించారు. వారికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు. కుమారుడు ఆయన వద్దనే ఉంటున్నారు.

# పీపీపీ విధానంలో స్టార్ హెూటళ్ల నిర్మాణం

● పెట్టుబడులు, హెూటల్ గదుల నిర్మాణం ఆధారంగా స్థలాల కేటాయింపు ● విధి విధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ



అమరావతి : పెట్టుబడులు, హెూటల్ గదుల నిర్మాణం ఆధారంగానే స్టార్ హెూటళ్లకు స్థలాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు స్థలాల కేటాయింపులపై అనుసరించాల్సిన విధి విధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ స్థలాల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం కింద హెూటళ్ల నిర్మాణానికి పెట్టుబడి దారుల నుంచి పోటీ రావడం వల్ల దీనికోసం ప్రత్యేక నిబంధనలతో మార్గదర్శకాలను ప్రభుత్వం సిద్ధం చేసి ప్రకటించింది. రాష్ట్ర పర్యాటక విధానం 2024-29 లో పీపీపీ విధానంలో స్టార్ హెూటళ్ల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని నిర్ణయించారు.పెట్టుబడిదారుల నుంచి సమగ్ర ప్రాజెక్టు నివేదికలు ఎక్కువగా రావడం , పలు ప్రాంతాల్లో కొన్ని స్థలాలకు అత్యధికులు పోటీ పడుతుండటంతో వీటి కేటాయింపుల్లో తలెత్తే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఒకే ప్రాంతంలో స్థలానికి ఎక్కువ ప్రతిపాదనలు వచ్చినపుడు అధిక పెట్టుబడి , సమర్ధ భూ వినియోగం ఆధారంగా స్థలాలు కేటాయించాలని ఆదేశించారు. సంస్థ విశ్వసనీయత, అనుభవం, అధిక ఆదాయ భాగస్వామ్యం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని టూరిజం సీఈవోను ఆదేశిస్తూ పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఆదేశాలిచ్చారు.ఇదిలా ఉండగా పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి తమ ప్రభుత్వం అనేక రాయితీలు అందిస్తోందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పెట్టుబడిదారులను ప్రోత్సహించేలా నూతన పర్యాటక విధానం, పారిశ్రామికహెూదా వంటివి కల్పించామని ఆయన వివరించారు. లండన్లో నిర్వహిస్తున్న ప్రపంచ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం) -2025 ఎగ్జిబిషన్లో పాల్గొన్న మంత్రి యూకే లీడింగ్ ఏషియా ట్రావెల్స్ నిపుణుడు హరి దగ్గుబాటి, ఏకే ట్రావెల్స్ ఏజెన్సీ వ్యవస్థాపకులు ఆంథోనీ కింగ్స్, సీఎంసీవో సంస్థ మైస్ నిపుణుడు క్రిష్ పోర్ట్, తమిళనాడు పర్యాటక మండలి డైరక్టర్ జెక్కు కురియన్ కురియాకోస్ తదితరులతో భేటీ అయ్యారు. ఏపీలో పర్యాటక రంగంలో ఎందుకు పెట్టుబడులు పెట్టాలని వచ్చిన ప్రశ్నకు రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతలు, పెట్టుబడిదారులకు ప్రభుత్వం తరఫున కల్పించే రాయితీలు తదితర విషయాలను మంత్రి వివరించారు.

**కార్తిక మాసం ప్రత్యేకం - తక్కువ ఖర్చుతో 'పంచభూత శివలింగాల' దర్శనం**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వంజంగి మేఘాలకొండ పర్యాటకులకు ఎంతో ప్రసిద్ధమైంది. కొండ పైనుంచి మంచు అందాలను ఆస్వాదిస్తూ సూర్యోదయాన్ని తనివితీరా వీక్షించేందుకు ఏటా సీజన్లో వేలాదిగా సందర్శకులు తరలి వస్తుంటారు. నవంబరు మొదలు జనవరి నెలాఖరు వరకు రద్దీ అధికంగా ఉంటోంది. ఇంతటి విశిష్ట కలిగిన మేఘాలకొండ అభివృద్ధి విషయంలో ఇప్పటివరకు కొంత గందరగోళం ఉండేది. ఐటీడీఏ, అటవీ శాఖల మధ్య సమన్వయం కొరవడటం, సాంకేతిక కారణాలతో ఈ ప్రాంత అభివృద్ధి ముందు సాగలేదన్న విమర్శలున్నాయి. కానీ ఇప్పుడు అక్కడ అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి.

## రైతులందరికీ తుఫాన్ పరిహారం అందించాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ - క్రాప్ నమోదుతో నిమిత్తం లేకుండా గ్రామసభల ద్వారా వాస్తవ సాగుదారులను గుర్తించి తుఫాన్లో నష్టపోయిన కౌలు రైతులందరికీ పరిహారం అందించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది. ఈ- క్రాప్ నమోదు చేసుకున్నవారికే తుఫాన్ సహాయం అందించాలనే ప్రభుత్వ నిర్ణయం వల్ల అత్యధికమంది కౌలుదారులు నష్టపోతున్నారు. దరఖాస్తులు పెట్టుకున్నవారికి కూడా నిరాకరిస్తున్నారు. ప్రభుత్వ దరఖాస్తు ఫారంలో "వాస్తవ సాగుదారు" అనే కాలమ్ ఉన్నప్పటికీ చాలా చోట్ల ఉద్యోగులు దానిని రికార్డు చేయడం లేదు. దీనివల్ల కౌలుదార్లకు నష్టం జరుగుతుంది. పెట్టుబడిపెట్టి నష్టపోయిన కౌలుదారులకు బదులుగా ఏ పెట్టుబడి పెట్టని భూయజమానులకు నష్టపరిహారం చెల్లించడం అన్యాయం. ఆ పేరుతో కౌలుదారులకు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. ఎన్యూమరేషన్ పూర్తయిందని ప్రకటించడంతో కౌలురైతులు నిరాశ చెందారు. ఇప్పటికే జరిగిన నష్టంతో బేజారయిపోయిన కౌలు రైతులకు ఇది ఆశనిపాతం.కౌలురైతులతో పాటు అనేకమంది పేద, మధ్యతరగతి రైతుల నష్టం వివరాలను కూడా నమోదు చేయలేదు. రైతుల ఆందోళనతో మరో రెండురోజులు ఎన్యూమరేషన్ గడువు పొడిగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ దశలోనైనా కౌలుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి, పరిహారం చెల్లించే ఏర్పాటు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. కౌలు రైతులు ప్రభుత్వ నిర్ణయంతో నిరాశ పడకుండా దరఖాస్తులు పెట్టుకుని పరిహారం కోసం పోరాడాలని సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది.

### గుంటూరు బంగారం దుకాణాల్లో అధికారుల సోదాలు..

**నకిలీ హాల్ మార్క్ గుర్తింపు**



గుంటూరు: నగరంలోని లాలాపేట ప్రాంతం లోని పలు బంగారం దుకాణాల్లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. హాల్మార్క్ లేకుండా నగలు విక్రయిస్తున్న దుకాణాలను గుర్తించిన అధికారులు.. ఆభరణాల నాణ్యతను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా తక్కువ నాణ్యత గల బంగారు నగలను వినియోగదారులకు విక్రయిస్తున్నట్టు సోదాల్లో గుర్తించారు. నకిలీ హాల్ మార్క్లను సైతం దుకాణదారులు వేస్తున్నట్లు అధికారులు నిర్ధరించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా బంగారు ఆభరణాలను విక్రయించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జాయింట్ డైరెక్టర్ టి.అర్జున్ తెలిపారు.

# మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సీజ్..




విశాఖపట్నం : విశాఖ మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. బుధవారం సోదాలు చేసిన ఏసీబీ అధికారులు పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. దాంతో ఇవాళ కార్యాలయాన్ని సీజ్ చేయడంతో రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. మరోవైపు జాయింట్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్లో డిజిటల్ పేమెంట్లపై దృష్టి సారించింది ఏసీబీ. ప్రస్తుతం దీనిపై విచారణ కొనసాగిస్తూ ఉన్నారు. సమాచారం మేరకు, మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో.. పత్రాల రిజిస్ట్రేషన్లలో భారీ స్థాయిలో అవినీతి జరుగుతోందనే ఫిర్యాదులు ఏసీబీకి అందాయి. ఆ ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ అధికారులు ఉదయం నుంచే సడెన్ రైడ్స్ చేపట్టారు. కార్యాలయంలో ఉన్న రికార్డులు, రిజిస్టర్ పుస్తకాలు, సర్వర్ డేటా, ఫైల్ మూమెంట్ వివరాలు, ఆన్లైన్ లావాదేవీలను ఒక్కొక్కటిగా పరిశీలించారు.సోదాల సందర్భంగా అధికారులు పలు కీలక పత్రాలు, అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పత్రాల పరిశీలనలో అక్రమ రిజిస్ట్రేషన్లు, బెనామీ లావాదేవీలు, పన్ను ఎగవేతకు సంబంధించిన కొన్ని అంశాలు బయటపడినట్లు తెలుస్తోంది. కొంతమంది సిబ్బంది హాజరుకాకుండా పారిపోవడంతో.. ఏసీబీ అధికారులు వారిని వెతికే ప్రయత్నం చేస్తున్నారు.ప్రాథమిక విచారణ అనంతరం అధికారులు మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సీజ్ చేశారు. కార్యాలయ తాళాలను సీల్ చేస్తూ, ఎవ్వరూ లోపలికి వెళ్లకూడదని సూచించారు. విచారణ పూర్తయ్యే వరకు ఆ కార్యాలయంలో అన్ని కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయం నగరంలో చర్చనీయాంశంగా మారింది.ఏసీబీ దాడుల ప్రభావంతో విశాఖలోని పలు దస్తావేజుల లేఖరి కార్యాలయాలు కూడా తాత్కాలికంగా మూతపడ్డాయి. అధికారులు ఎప్పుడైనా సోదాలు నిర్వహిస్తారనే భయంతో లేఖరులు కార్యాలయాలను మూసి వేసినట్లు తెలిసింది. పత్రాల రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.విశాఖ నగరంలో గత కొద్ది నెలలుగా పలు రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పత్రాల రిజిస్ట్రేషన్లో లంచాలు, మధ్యవర్తిత్వం, తప్పుడు పత్రాలు, భూముల దందాలు తరచుగా వినిపిస్తున్నాయి.అధికారులు ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న పత్రాలను విశ్లేషించడానికి ప్రత్యేక బృందం ఏర్పాటుచేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యాలయాలపై సోదాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# జూదరులకు శ్రీకాకుళం కోర్టు ఊహించని ట్విస్ట్!




శ్రీకాకుళం: జూదం ఆడటం, మద్యపానం సేవించటం వంటి చెడు వ్యసనాల బారినపడిన వారికి పోలీసులు తరచూ కౌన్సిలింగ్ ఇస్తుంటారు. ఇలాంటి అలవాట్లు మానేయాలని చెప్తుంటారు. కానీ వాళ్లు మాత్రం వాటిని పెడచెవిన పెట్టి మళ్లీ అదే అలవాట్లకు వెళ్తారు. ఈ నేపథ్యంలో పేకాట ఆడుతూ పట్టుబడిన వారి విషయంలో కోర్టు వినూత్న తీర్పు ఇచ్చింది. శ్రీకాకుళం వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతూ పట్టుబడిన ఐదుగురు వ్యక్తులకు జరిమానాతో పాటు సామాజిక సేవా కార్యక్రమం చేయాలని నిర్దేశించించింది. జూదం, మద్యపానం వలన వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితాలు దెబ్బతింటున్న నేపథ్యంలో పేకాట ఆడుతూ పట్టుబడిన ఐదుగురు వ్యక్తులపై నమోదు చేసిన కేసుపై విచారణ జరిపిన శ్రీకాకుళం సెకండ్ క్లాస్ కోర్టు మెజిస్ట్రేట్ కె. శివరామకృష్ణ బుధవారం తీర్పు వెలువరించారు.సామాజిక సేవలో భాగంగా పేకాటలో పట్టుబడిన ఐదుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా తోపాటు పది రోజులు శ్రీకాకుళం పట్టణము నందు గల ముఖ్యమైన కూడలిలో, జూదం నిషేధము, బహిరంగ ప్రదేశంలో మద్యపానం నిషేధము, వంటి ప్లకార్డులు ఉదయం సాయంత్రం ప్రదర్శించాలని మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారు. కోర్టు తీర్పుననుసరించి గురువారం శ్రీకాకుళం పిఎస్ఆర్ కూడలి వద్ద శ్రీకాకుళం %ఇుూా% వివేకానంద, వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో జూదం ఆడటం చట్ట రీత్యా నేరం,బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం నిషేదం అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు ఐదుగురు ముద్దాయిలు.జూదం, మద్యపానం వంటివి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతాయిని,ప్రతి ఒక్కరూ జూదం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని,చట్టాన్ని గౌరవించాలని ఈ సందర్భంగా శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పైడిపు నాయుడు, టూ టౌన్ సీఐ ఈశ్వరరావు,ట్రాఫిక్ సిఐ నాగరాజు ,వన్ టౌన్ ఎస్సై హరికృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.బహిరంగ మద్యపానం కేసులో మందుబాబుకి 30రోజుల జైలు శిక్ష శ్రీకాకుళంలోని మిల్లీ జంక్షన్ వద్ద బుధవారం సాయంత్రం బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ, వచ్చి పోయే ప్రజలకు ఇబ్బంది కలిగించిన కాగన గణేష్ (మండల వీధి నివాసి.)అనే వ్యక్తిని శ్రీకాకుళం వన్ టౌన్ పోలీసులు పట్టుకుని శ్రీకాకుళం వన్టౌన్ పోలీస్ స్టేషన్లో సెక్షన్ 294 ప్రకారం ఓపెన్ డ్రింకింగ్ కేసు నమోదు చేశారు. నమోదైన కేసులో నిందితుడిని గురువారం శ్రీకాకుళం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, మెజిస్ట్రేట్ కె. శివరామక్రిష్ణ 30 రోజుల సాధారణ జైలు శిక్ష విధించారు.

# ఢిల్లీ పర్యటనకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

● 52 మందిని ఎంపిక చేసిన సమగ్ర శిక్ష అభియాన్ ● మూడు రోజుల సైన్స్ ఎక్స్పోజర్ పర్యటన
● సైన్స్ మ్యూజియం, ప్లానెటేరియం, రష్యన్ కల్చర్ సెంటర్ సందర్శన




విజయవాడ : ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఏపీ సైన్స్ సిటీ, సమగ్ర శిక్ష అభియాన్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 52 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు ఎంపికయ్యారు. సైన్స్, టెక్నాలజీ పరిజ్ఞానాన్ని ప్రత్యక్ష అనుభవంతో నేర్చుకునేందుకు వీరంతా మూడు రోజుల సైన్స్ ఎక్స్పోజర్ పర్యటన కోసం ఢిల్లీకి బయలుదేరారు.జిల్లాకు ఇద్దరు చొప్పున ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసిన ఈ విద్యార్థులు నవంబర్ 6 నుంచి 8 వరకు వివిధ శాస్త్రీయ పరిశోధనా కేంద్రాలు, సైన్స్ మ్యూజియాలు, రాకెట్ పరిశోధన కేంద్రాలను సందర్శించనున్నారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల్లో సైన్సు ఆసక్తి, పరిశోధనా ధోరణి పెంచేందుకు రూపొందించారు. పాఠ్యపుస్తకాల్లో ఉన్న శాస్త్ర విషయాలను కేవలం క్లాసు గదుల్లో నేర్చుకోవడం కాకుండా, ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవాల్సిన అవసరం ఉందనే భావనతో ఈ టూర్కు రూపకల్పన చేశారు.టూర్ తొలి రోజున విద్యార్థులు ఘజియాబాద్లోని కైట్ ఇంజినీరింగ్ కాలేజీని సందర్శించారు. అక్కడ రాకెట్ ఎలా నిర్మిస్తారు, ప్రయోగంలో ఏ సూత్రాలు పనిచేస్తాయి, ఇంధన వినియోగం, నావిగేషన్ వ్యవస్థలు ఎలా పని చేస్తాయి వంటి అంశాలపై కాలేజీ ప్రొఫెసర్లు విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. రాకెట్ నమూనాలను చూపిస్తూ వాటి రూపకల్పనలోని శాస్త్రీయ అంశాలపై వివరణ ఇచ్చారు. ఈ అవకాశంతో విద్యార్థుల్లో పరిశోధనకు ఆసక్తి మరింతగా పెరిగిందని కైట్ కాలేజీ అధ్యాపకులు పేర్కొన్నారు.సాయంత్రం సమయంలో విద్యార్థులు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ అయ్యేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రితో జరిగే సంభాషణలో విద్యార్థులు తమ లక్ష్యాలు, భవిష్యత్తు ప్రణాళికలు, సైన్స్ రంగంపై ఉన్న ఆసక్తిని వివరించనున్నారు.ఈనెల 7న విద్యార్థులు ఢిల్లీలోని రష్యన్ సైన్స్ అండ్ కల్చర్ సెంటర్ని సందర్శించనున్నారు. అక్కడ రష్యాతో భారతదేశం కలిగిన అంతరిక్ష సహకారం, స్పుత్నిక్ ఉపగ్రహ ప్రయోగాలు, అంతరిక్ష సాంకేతికతలో ఇరు దేశాల పరిశోధనా ప్రయాణాలపై అక్కడి నిపుణులు విద్యార్థులకు వివరించనున్నారు.ఇక ఈనెల 8న జాతీయ సైన్స్ మ్యూజియం, నెహ్రూ ప్లానెటేరియం, రాకెట్ నిర్మాణ వర్క్షాప్ను సందర్శిస్తారు. మోడల్ రాకెట్ తయారీ కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా రాకెట్ నమూనాలను తయారుచేసి వాటి ప్రయోగ పద్ధతులపై అవగాహన పొందనున్నారు. అంతేకాకుండా నాసా ఇంజినీర్ గేబేతో విద్యార్థులు ఆన్లైన్ ఇంటరాక్షన్ చేయడం ఈ పర్యటనలో ముఖ్య ఆకర్షణగా నిలవనుంది. శాస్త్రవేత్తలు అంతరిక్ష పరిశోధనలో ఎదుర్కొనే సవాళ్లు, వాటి పరిష్కారాలు, భవిష్యత్ టెక్నాలజీలపై సూచనలు ఇవ్వనున్నారు.విజయనగరం జిల్లాలోని అక్కివరం ఆదర్శ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి పతివాడ భానుప్రసాద్, వియ్యంపేట గురుకులం తొమ్మిదో తరగతి విద్యార్థిని తెర్లంగి సంజన ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఇదే విధంగా ప్రతి జిల్లా నుంచి ఇద్దరిని ఎంపిక చేశారు. సైన్స్ ప్రదర్శనలు, ప్రాజెక్ట్ నమూనాల్లో చూపిన ప్రతిభ ఆధారంగా వీరిని ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ పర్యటన విద్యార్థుల్లో శాస్త్రీయ పరిశోధనా ఆలోచనను పెంపొందించనుందని ఆయన పేర్కొన్నారు.

## కార్తీక దీపాల కాంతిలో మెరిసిన ఇంద్రకీలాద్రి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కార్తీక పౌర్ణమిని పురస్క రించుకుని శ్రీ దుర్గా మల్లేశ్వరులకు ఈరోజు ప్రదోషకాలంలో దీపోత్సవ ం వైభవంగా జరిగింది.కార్తీక దా మోదరునికి ప్రీతిపాత్రమైన దీపోత్సవ దీప కాంతితో ఇంద్రకీలాద్రి మెరిసిం ది.శ్రీ అమ్మవారి పంచహారతులు అన ంతరం ఆలయప్రధాన రాజగోపురం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయచైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ(గాంధీ) దంపతులు, ఈవో వీకే శీనానాయక్ దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు కోటి వత్తుల దీపాన్ని వెలిగించి హర హర మహా దేవ అంటూ మల్లేశ్వరస్వామిని కీర్తించారు.ప్రధాన ఆలయం ప్రాంగణం, ఘాట్ రోడ్ వినాయక స్వామి ఆలయం, సుబ్రహ్మణ్యస్వామి, నటరాజస్వామిఆలయప్రాంగాణాల్లో, మల్లేశ్వరస్వామి ఆలయప్రాంగణం, మహా మంటపం ముందు నుండి కనక దుర్గా నగర్ వరకు ఏర్పాటు చేసిన దీపాలను మొదటగా ఆలయఅర్చకులు పూజాకార్యక్రమం నిర్వహించి వెలిగించగా, భక్తులు మిగతా దీపాలు వెలిగించి దుర్గా మల్లేశ్వరులకు ప్రణతులు సమర్పించారు.భక్తుల భద్రత రీత్యా దేవస్థానంలో నాలుగు ప్రదేశాల్లో ప్రత్యేక వైద్య శిభిరాలు, అగ్నిమాపకశాఖ వారి ఆధ్వర్యంలో యంత్రాలు ఏర్పాటు చేసినట్టు, వైదిక శాస్త్రోక్తంగా కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ (గాంధీ)తెలిపారు.కార్తీక మాసంలో భక్తులకు విశేషఫలం అందించే దీపోత్సవం కార్యక్రమం ను ఆధ్యాత్మిక వైశిష్యం తో, ఆలయ స్థానాచార్య, వైదిక కమిటీ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించినట్లు ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలమండలి సభ్యులు శ్రీ బడేటి ధర్మారావు, శ్రీమతి గూడపాటి సరోజినీ దేవి, శ్రీ అవ్వారు శ్రీనివాసరావు, శ్రీమతి మోరు శ్రావణి, శ్రీ పి. రాఘవరాజు, శ్రీమతి ఎస్. సరిత, ప్రధాన అర్చకులు శ్రీ ఎల్. దుర్గా ప్రసాద్, ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ వెలగపూడి శంకరబాబు, స్థానాచార్య శ్రీ వి. శివ ప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు శ్రీ శ్రీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది వేడుకలకు

**మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఆహ్వానం**



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : ఈనెల 23న శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించే భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి (శతాబ్ది) వేడుకలకు నిర్వాహకులు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ను ఆహ్వానించారు. సత్య సాయి సెంట్రల్ ట్రస్టు ఏపీ అధ్యక్షుడు ఆర్. లక్ష్మణరావు సూచన మేరకు ఆహ్వాన పత్రికను ట్రస్టు ప్రతినిధులు గురువారంనాడు ఏపీ సచివాలయంలోని కార్యాలయంలో మంత్రికి అందజేశారు. రాష్ట్ర కార్యక్రమంగా సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకలు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకల్ని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు గతనెల 30న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర టూరిజం, యువజన సర్వీసుల శాఖ నేతృత్వంలో ఈ వేడుకల్ని నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

## ఐకానిక్ టవర్ల నిర్మాణ పనులు శరవేగం

● పనులు పరిశీలించిన అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవతేజ
● సైట్‌లో కార్మికుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు
● నిర్దేశించిన లక్ష్యం ప్రకారం నిర్మాణాలు పూర్తికావాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : ప్రజారాజధాని అమరావతిలోని కీలక భవన సముదాయాల నిర్మాణ పనులు జరుగుతున్న అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్, ఏపీ సెక్రటేరియట్, ఐకానిక్ టవర్లను సిఆర్డిఏ అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవతేజ పరిశీలించారు. టవర్లు నిర్మిస్తున్న ప్రాంతంలో పనుల పురోగతిని చీఫ్ ఇంజినీర్ ఎం.వీ.రావు, ఇంజినీరింగ్ విభాగంలోని ముఖ్య అధికారులు..అడిషనల్ కమిషనర్ కి వివరించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇంటిగ్రేటెడ్ ఏపీ సెక్రటేరియట్ ఐకానిక్ టవర్ల వద్ద పనులు పూర్తవ్వాలని అడిషనల్ కమిషనర్ గుత్తేదారులను, సంబంధిత అధికారులను ఆదేశించి టవర్ల వద్ద వినియోగిస్తున్న మెటీరియల్ను ఆయన పరిశీలించి పలు కీలక సూచనలు ఇచ్చారు. అలాగే టవర్లు నిర్మిస్తున్న సైట్లో కార్మికుల భద్రతకు చేపట్టాల్సిన అంశాలను సమీక్షించారు. అలాగే నవంబర్ 10న చెన్నై ఐఐటీ మద్రాస్ సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ల బృందం అమరావతిలో..ఏపీ సెక్రటేరియట్ ఐకానిక్ టవర్ల రాఫ్ట్ ఫౌండేషన్ను సందర్శించనుంది. బృందం పర్యటనకు ముందుగా, అదనపు కమిషనర్ గారు నిపుణులకు అవసరమైన అన్ని పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసి, వచ్చిన ఫలితాలను సమీక్ష కోసం సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పరీక్షల ఫలితాల ఆధారంగా రీట్రోఫిటింగ్ చర్యలు చేపట్టే అంశంపై తగిన నిర్ణయం తీసుకోనున్నట్లు అడిషనల్ కమిషనర్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ సంతకాల సేకరణ

**బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా ట్రక్‌కు జెండా ఊపి ప్రారంభం**

**ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ సంతకాల సేకరణ చేపట్టింది. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను హస్తం నేతలు ట్రక్కుల్లో ఢిల్లీకి పంపించారు. గురువారం) కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి.. ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. ఓట్ చోర్... గద్దీ చోర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నిన్న హైడ్రోజన్ బాంబ్ పేల్చారని.. దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా రాహుల్ గాంధీ బయటకు తీస్తున్నారని తెలిపారు. హర్యానాలో రెండు కోట్ల ఓట్లు ఉంటే.. 25 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని.. ఎనిమిది మందికి ఒక దొంగ ఓటు చేర్చారని అన్నారు. లక్షా 18 వేల ఓట్ల తేడాతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని షర్మిల అన్నారు.అయితే 25 లక్షల దొంగ ఓట్లు చేర్చారు కాబట్టే బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అంటే దొంగ ఓట్లు లేకుంటే బీజేపీకి అధికారంలేదన్నారు. హర్యానాలో కాంగ్రెస్‌కే ప్రజలు పట్టం కట్టారని తేలిందని షర్మిల తెలిపారు. సర్వేలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చాయని గుర్తుచేశారు. అయినా బీజేపీ ఎలా గెలిచిందో ఇప్పుడు రాహుల్ గాంధి బయట పెట్టారన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఆర్ఎస్ఎస్‌గా పని చేస్తోందని ఆరోపించారు. బీజేపీ అన్ని వ్యవస్థలను ఇప్పటికే భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా భ్రష్టు పట్టేలా చేసిందని మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేశారని విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడటానికి పోరాటం చేశారన్నారు.దేశ వ్యాప్తంగా ఆయన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఓటర్ల జాబితా డిజిటల్ రూపంలో ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. కాంగ్రెస్‌కు బలం ఉన్న ప్రాంతాల్లో దొంగ ఓట్లు ఎక్కించారని ఆరోపించారు. ఇలా అనేక రాష్ట్రాల్లో దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు.అన్ని రాష్ట్రాల సంతకాలను రామ్ లీలా మైదానానికి తెస్తామన్నారు. అక్కడ నుంచి రాష్ట్రపతికి అందజేయనున్నట్లు వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.



# వందేమాతరం గేయానికి 150 ఏళ్లు

**దేశ వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు**
**నవంబర్ 7న సామూహికంగా వందేమాతరం ఆలపించాలని ఆదేశం**
**- గవర్నర్, సీఎం ల నేతృత్వంలో రాష్ట్రస్థాయి కార్యక్రమం**

భారత మాతను గొప్పగా కీర్తించే అమోఘమైన గేయం 'వందేమాతరం'. ఇది మన దేశ జాతీయ గేయం. దీన్ని 1875లో నవంబరు 7న బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ కూర్చారు. ఆయన రచించిన బెంగాలీ నవల 'ఆనంద్ మఠ్'లో ఈ గేయాన్ని పొందుపరిచారు. వందేమాతర గేయం 150వ వార్షికోత్సవం ఈ ఏడాది నవంబరు 7న జరగబోతోంది. ఈ వేడుకను అధికారికంగా నిర్వహించేందుకు మహారాష్ట్రలో పెద్దఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. వందేమాతర గేయం రచన కోసం బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్కు స్ఫూర్తినిచ్చిన అంశం ఏమిటి? ఆయన నేపథ్యం ఏమిటి? ఈ గేయానికి భారత రాజ్యాంగం కల్పించిన స్థానం ఏమిటి? తెలుసుకుందాం.



వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో నవంబర్ 7న ఉదయం 10 గంటలకు దేశవ్యాప్తంగా అందరూ ఒక నిర్ణీత సమయంలో వందేమాతరం గేయం ఆలపించాలని తెలిపింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఆ రోజున పౌరులు, విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీసులు, వైద్యులు, ఉపాధ్యాయులు, దుకాణదారులు, ఇతర వర్గాల ప్రజలంతా పాల్గొనాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది.

**హిందూ సన్యాసులు, ముస్లిం ఫకీర్ల తిరుగుబాటు :** మనందరికీ వందేమాతర గేయం తెలుసు. కానీ దాని రచన కోసం బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్కు స్ఫూర్తినిచ్చిన ఘన నేపథ్యం గురించి చాలామందికి తెలియదు. దాని గురించి తెలుసుకుంటే ఎన్నో అపోహలు పటాపంచలు అయిపోతాయి. చరిత్రపుటల్లోకి వెళితే, 1769 నుంచి 1773 మధ్యకాలంలో బంగాల్లో దారుణమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. నాటి బంగాల్ ప్రాంతం భౌగోళికంగా చాలా పెద్ద సైజులో ఉండేది. తూర్పు భారత్లోని పలు రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్ కూడా అప్పటి బంగాల్లోనే భాగంగా ఉండేవి. ప్రత్యేకించి 1770లో కరువుతో బంగాల్ ప్రజానీకం అల్లాడిపోయారు. ఈ పరిస్థితుల్లో దాదాపు కోటి మందికిపైగా చనిపోయారు. ఈనేపథ్యంలో 1770 నుంచి 1775 వరకు బ్రిటీష్ పాలకులు, భూస్వాములపై హిందూ సన్యాసులు, ముస్లిం ఫకీర్లు ఎక్కడికక్కడ తిరుగుబాటు చేశారు. బ్రిటీష్ పాలకులకు చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీ ఆహార గోదాములు, కోశాగారాలు, సంపన్న ఉన్నతాధికారుల ఇళ్లపై తిరుగుబాటుదారులు దాడులు చేశారు. అక్కడి నుంచి సేకరించిన డబ్బు, ధాన్యాలను పేదలకు పంచారు. 'ఆనంద్ మఠ్' నవలను బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ రచించేందుకు హిందూ సన్యాసులు, ముస్లిం ఫకీర్ల తిరుగుబాటు ఉద్యమమే స్ఫూర్తిని ఇచ్చింది. దేశ భక్తిని, జాతీయతా వాదాన్ని రగిల్చేలా సాగిన ఆ ఉద్యమ ఘటనల గురించి 'ఆనంద్ మఠ్' నవలలో కళ్లకు కట్టేలా ఎన్నో ప్రస్తావనలు ఉన్నాయి. బంగాలీ భాషలోని ఈ నవలలోనే వందేమాతర గేయం ఉంది.

**1875 నవంబరు 7న వందేమాతర గేయం కూర్పు:** భారత మాతను, దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని కీర్తిస్తూ వందేమాతర గేయాన్ని 1875 సంవత్సరం నవంబరు 7న బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ కూర్చారు. అయితే 'ఆనంద్ మఠ్' నవల 1882లో ప్రచురితమైంది. 'వందేమాతరం' అంటే 'మాతృభూమికి నమస్కారం' అని అర్థం. 'ఆనంద్ మఠ్' రచన ద్వారా ఆధునిక భారతీయ నవలా సాహిత్యానికి బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ బలమైన పునాదులు వేశారు. సామాజిక, కుటుంబ, చారిత్రక అంశాలపైనా ఆయన పలు నవలలు రాశారు. అయితే 'ఆనంద్ మఠ్'లోని వందేమాతర గేయమే బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్కు విశేషమైన ఖ్యాతిని ఆర్జించి పెట్టింది. 1905లో జరిగిన బంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమానికి కూడా వందేమాతర గేయమే స్ఫూర్తిని ఇచ్చింది. నాడు జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లోనూ వందేమాతర గేయాన్ని ఆలపించారు. అది భారతీయులందరి మదిలో దేశభక్తి భావాన్ని రగిల్చింది.

**బ్రిటీష్ సర్వీసులో ఉండగానే 'బంకిమ్' జాతీయతావాద రచనలు :** బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ 1838 సంవత్సరం జూన్ 26న కోల్కతా సమీపంలోని నహాతీ పట్టణంలో జన్మించారు. ప్రఖ్యాత కోల్కతా యూనివర్సిటీ తొలి గ్రాడ్యుయేట్లలో ఆయన కూడా ఒకరు. 1858లో ఆయన గ్రాడ్యుయేషన్ పూర్తయింది. లా కోర్సు చేసిన అనంతరం బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్కు బ్రిటీష్ ప్రభుత్వంలో డిప్యూటీ మెజిస్ట్రేట్గా ఉద్యోగం వచ్చింది. దాదాపు 30 ఏళ్ల పాటు(1891 వరకు) ఆయన ప్రభుత్వ సర్వీసుల్లో కొనసాగారు. అయినప్పటికీ జాతీయతా వాదంతో రచనలు చేయడాన్ని బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ ఆపలేదు. బ్రిటీష్ ప్రభుత్వ సర్వీసులో ఉండగానే, వందేమాతర గేయంతో కూడిన ఆనంద్ మఠ్ నవలను రాయడం, ప్రచురించడం వంటి వ్యవహారాలన్నీ ఆయన పూర్తిచేయడం గమనార్హం. మన భారత దేశానికి, యావత్ భారతీయులకు గొప్ప గేయాన్ని అందించి 1894 ఏప్రిల్ 8న బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ తుదిశ్వాస విడిచారు. 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ 'వందేమాతరం'ను జాతీయ గేయంగా అధికారికంగా స్వీకరించింది.



**వందేమాతరానికి ఎన్నో ప్రత్యేకతలు:** బంకిమ్చంద్ర 1875, నవంబరు 7న 'వందేమాతరం' రాశాడని అంటారు. అప్పటికే అతను బెంగాల్లో ఆధునిక సాహితీ సమ్రాట్టుగా సుప్రసిద్ధుడు, వచన రచనలో సిద్ధహస్తుడు. భారతదేశానికి నవలా ప్రక్రియను పరిచయం చేసినవాడిగానూ సుపరిచితుడు. బంకిమ్చంద్ర రాసిన 'దుర్గేశనందిని', 'అనుశీలన మిత్ర' వంటి నవలలు బెంగాల్లో కొత్తతరం పాఠకులను ఆకట్టుకుంటున్న సమయం అది. 1947 ఆగస్టు 15 మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన రోజున ప్రఖ్యాత సంగీతకారుడు ఓంప్రకాశ్ వందేమాతర గీతాన్ని పార్లమెంటులో ఆలపించారు. ఏ వాద్య సంగీతమూ లేకుండా అచ్చమైన గాత్రంతో పాడి వినిపించారు. పాటలోని మాధుర్యం, పదాల్లోని భావతీవ్రత సంగీతం మాటున మిగిలిపోకూడదని అలా పాడించారని చెబుతారు ఆనాటి మహనీయులుదూరదర్శన్లో ప్రతిరోజూ సుప్రభాత గీతంగా వినిపించే వందేమాతరానికి నేపథ్య సంగీతం ఉండదు. దానికి కూడా ఇదే కారణమని అంటారు. బీబీసీ వరల్డ్ సర్వీస్ నిర్వహించిన అంతర్జాతీయ పోల్లో ప్రపంచ ప్రసిద్ధ జాతీయ గేయాల్లో రెండో స్థానం అందుకుంది వందేమాతరం. మొదటి స్థానం ఐర్లాండ్ స్వాతంత్ర్య దినోత్సవ గీతానికి దక్కింది. 1906లో పాథేఫోన్స్ కంపెనీ వందేమాతర గీతాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ గళంలో గ్రామఫోన్ రికార్డుగా తెచ్చింది! ఆ తర్వాతి సంవత్సరమే ఆ కాపీలన్నింటినీ బ్రిటిష్ పోలీసులు ధ్వంసం చేసేశారు. దానికి సంబంధించిన ఒరిజినల్ ప్రతి చాలారోజులు పారిస్లోనే ఉండిపోయింది. 1966లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ దాన్ని మళ్లీ కాపీచేయించి మనదేశానికి తెప్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గీతం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చింది. సామాన్యులనూ సమరయోధులుగా మార్చింది. బెంగాల్ సాయుధ పోరాట దళం నుంచి ఉరిశిక్షకి గురైన తొలి యోధుడు కుదిరామ్ బోస్. బ్రిటిష్ మేజిస్ట్రేట్ కింగ్స్ఫోర్డ్ హత్యాయత్నం కేసులో అతను దోషిగా అరెస్టయ్యాడు. 1908, ఆగస్టు 11న ఉరిశిక్ష ఖరారైంది. ఆ సందర్భంగా న్యాయమూర్తి, 'నువ్వేమైనా చెప్పదలచుకున్నావా?' అని అడిగాడు. తల అడ్డంగా ఊపి, 'వందేమాతరం!' అంటూ చిరునవ్వుతో ఉరికొయ్య వైపు నడిచాడు కుదిరామ్. అప్పటికి అతని వయసు పద్దెనిమిదేళ్లే! ఆ వీరుడి భౌతికకాయాన్ని తీసుకెళ్తుంటే కోల్కతా వీధులు ప్రజలతో కిక్కిరిసిపోయాయి. అందరి నినాదం వందేమాతరం.

**అన్ని రాష్ట్రాలలోనూ కార్యక్రమాలు :** నవంబర్ 7న అన్ని రాష్ట్రాల్లో గవర్నర్, సీఎం నేతృత్వంలో రాష్ట్రస్థాయి కార్యక్రమం నిర్వహించాలని తెలిపింది. విద్యాలయ్యాల్లో, జిల్లాల్లో, మండలస్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించింది. కేంద్ర ఆదేశాలతో నవంబర్ 7న రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సైతం చర్యలు తీసుకుంది. దీనికోసం రాష్ట్ర నోడల్ అధికారులను కూడా నియామించింది. ఏర్పాట్ల కోసం మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్ని రాష్ట్రాల నోడల్ అధికారులతో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. అన్ని రాష్ట్రాల అధికారులతో సమావేశమై నిర్దిష్ట కార్యాచరణ రూపొందించనున్నారు. తదుపరి చర్యలు తీసుకోవాలని నోడల్ ఆఫీసర్కు రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు జీఏడీ పొలిటికల్ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు విడుదల చేశారు.

## వందే మాతరం జాతీయ భక్తికి నిత్య స్వరంగా నిలిచిన గానం

వందే మాతరం ఇది కేవలం ఒక పదబంధం కాదు. ఇది భారతాత్మ యొక్క నిత్యస్పందన. ఈ పవిత్ర భూమి చైతన్యంలో నూరున్నర సంవత్సరాలుగా నిరంతరం మార్మోగుతున్న హృదయధ్వని. ఇది కేవలం ఒక గీతం కాదు. ఇది జాతీయ చైతన్యాన్ని మేల్కొలిపిన దివ్య మంత్రం. బానిసత్వపు సంకెళ్లలో కూరుకుపోయిన దేశాన్ని వెలుగులోకి తెచ్చింది, నిరాశలో మనసాక్షిని మళ్లీ జ్వలింపజేసింది. ప్రతిఘటనలో ధైర్యాన్ని నింపింది, చివరికి స్వాతంత్ర్యానికి స్వరూపాన్ని ఇచ్చింది. ఈ గీతం అధికార ఆకర్షణను గానీ, జాతి, మతం, ప్రాంతీయ పక్షపాతాన్ని గానీ మోసుకురాదు. ఇది భారతదేశపు సమిష్టి చైతన్యానికి ప్రతీక. అనేక వేల సంవత్స రాల నాగరికత, సంస్కృతి, ఆధ్యాత్మిక పరంపరల ద్వారా మలచబడిన అవగాహనను మనకు గుర్తుచేస్తుంది. ఒక దేశం కేవలం భౌగోళిక పరిధి మాత్రమే కాదు. అది జీవంతో నిండిన, పోషించే, సజీవమైన తల్లి. ఆమె పట్ల మన గౌరవం, భక్తి, విశ్వాసమే మన అసలైన వ్యక్తిత్వాన్ని నిర్ధారిస్తాయి. "వందే మాతరం" భారత జీవన తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఇక్కడ దేశభక్తి రాజకీయాలకు పరిమితం కాదు. అది తల్లిదేశం పట్ల భక్తి, నియమశీలత, నిస్వార్థ సేవ రూపంలో వ్యక్తమ వుతుంది. "వందే మాతరం" సృష్టి కేవలం సాహిత్య ఘట్టం మాత్రమే కాదు. అది ఆధ్యాత్మిక, సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఆరంభం. బ్రిటిష్ పాలన భారత దేశపు సంస్కృతిని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని అణచివేయాలనుకున్న కాలంలో, బంకిమ్ చంద్రచట్టోపాధ్యాయ్ తన ఆనందమఠం నవలలో ఈ గీతాన్ని అల్లడం ద్వారా దేశాత్మకు కొత్త ప్రాణం పోశారు. "వందే మాతరం" అంటూ ఆనందమఠంలోని సన్యాసులు ఆలపించినప్పుడు, అది కేవలం భూమికి వందనం కాదు స్వాతంత్ర్యానికి పిలుపు. అదే గీతం సన్యాసి ఉద్యమానికి ప్రేరణగా మారింది. వలస పాలన ఎదురుగా భారతదేశం తన ఆత్మవిశ్వాసాన్ని మొదటిసారిగా వ్యక్తప రిచిన సంఘటిత ప్రకటనగా నిలిచింది. 1875లో బంకిమ్ చంద్రుడు "సుజలాం సుఫలాం మలయజ శీతలాం శస్యశ్యామలం మాతరం" అని రాసినప్పుడు, ఆయన కవిత రాయలేదు, ఆయన భారతదేశం నిద్రలో ఉన్న ఆత్మను మేల్కొలిపారు. ఆ పంక్తులలో భారతదేశపు ప్రకృతి, సౌభాగ్యం, సౌందర్యం, శక్తిఅన్నీ సజీవంగా స్ఫురించాయి.



1905లో బెంగాల్ విభజన ఉద్యమం సమయంలో, "వందే మాతరం" ఒక గీతం నుండి భారత జాతీయ చైతన్యానికి ఆత్మగా పరిణమించింది. స్వాతంత్ర్య స్వప్నం మేల్కొన్న ప్రతి వీధిలో, పాఠశాలల్లో, సభల్లో, ర్యాలీల్లో ఈ గీతం ప్రతిధ్వనించింది. "వందే మాతరం" స్వరాజ్యసంకల్పంతో ఉరితీయబడ్డ విప్లవ వీరుల చివరి నినాదమైంది. గురుదేవ రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గీతాన్ని ఆలపించినప్పుడు, అది సంగీతాన్ని మించి ఆధ్యాత్మిక అనుభూతిగా మారింది. ఆ యుగంలో ఈ గీతం మతం మరియు దేశభక్తిని, భక్తి మరియు కర్తవ్యాన్ని ఒక పవిత్ర ప్రవాహంగా కలిపింది. స్వాతంత్ర్య యజ్ఞంలో తాము నైవేద్యమయ్యేందుకు అనేక మంది భారతీయులను ఇది ప్రేరేపించింది. వారి త్యాగాగ్నిలోనే స్వాతంత్ర్య ఉదయం ప్రకాశించింది. తన లోతైన ఆత్మను గుర్తించి, స్వతంత్ర భారత దేశ నిర్మాణకర్తలు "వందే మాతరం"ను దేశ ఆత్మకు ప్రతీకగా గౌరవించారు. నేటికీ, ఇది తరాల తరాలు భారతీయులలో గౌరవం, ప్రేమ, ఐక్యతను ప్రేరేపిస్తుంది. ఇది కాలానికి, భూభాగానికి పరిమితం కానిది. నిత్యముగా కొనసాగే స్వరూపం, భారత్ మాత యొక్క దివ్యత్వాన్ని ప్రతిబింబిస్తుంది. కేవలం భూమి కాదు, అది నాగరికత, సంస్కృతి, శాశ్వత చైతన్యం యొక్క జీవంత రూపం. మనం "వందే మాతరం" 150వ వార్షికోత్సవాన్ని గౌరవిస్తూ, ఇది కేవలం స్మరణాపరమైన క్షణం మాత్రమే కాదు, అది ఆలోచనల క్షణం. అసలు, అనేక దేశభక్తులు తమ ప్రాణాలను అర్పించడానికి ప్రేరేపించిన ఆ ఆత్మతో మనం నిజంగా జీవిస్తున్నామా? మన ప్రవర్తనలోనే తల్లిదేశం పట్ల అదే భక్తి, నియమశీలత, సమర్పణను మిళితం చేసుకున్నామా?

ఇప్పటి రోజులలో, కొన్ని స్వయం ప్రఖ్యాత మేధావులు, తాత్త్వికులు ఈ పవిత్ర గీతానికి పవిత్రత్వాన్ని ప్రశ్నించడం కష్టకరమే. కొన్నిసార్లు వారు దీన్ని సాంప్రదాయికంగా మాత్రమే చూడమని తిరస్కరిస్తారుబీ మరికొన్నిసార్లు దీని విశ్వవ్యాప్తతను క్షేత్రపరిమితులలో పరిమితం చేయాలనుకుంటారు. ఇలాంటి ధోరణులు అజ్ఞానం మరియు చారిత్రక జ్ఞాన విరోధితత నుండి ఉద్భవిస్తాయి, ఇది కేవలం జాతీయ భావనకు విసుగు మాత్రమే కాకుండా, భారతదేశ సాంస్కృతిక ఐక్యత మరియు ఆధ్యాత్మిక వారసత్వానికి ఘోరంగా అపమానంగా కూడా ఉంటుంది. నిజానికి, "వందే మాతరం" ఏ ఒక మతం, సంప్రదాయం, లేదా సమాజానికి మాత్రమే చెందిన గీతం కాదు. ఇది భారతాత్మ యొక్క స్వరమే. ఇది తల్లిదేశం పట్ల గౌరవం వ్యక్తం చేసే భక్తిగీతం, అందరి అస్తిత్వానికి దానిచే కృప లభిస్తుంది. అందుకే, 1950 జనవరి 24న, భారత రాజ్యాంగ సభా వందే మాతరంను జాతీయ గీతంగా ఏకఘటితంగా ఆమోదించింది. ఇది కేవలం ఒక రూపకల్పిత తీర్మానమే కాదు, వందే మాతరం భారతదేశాన్ని నిర్వచించే ఐక్యత, గౌరవం, స్వాభిమానం వంటి శాశ్వత ఆత్మను ప్రతిబింబిస్తున్నదని నిర్ధారణ చేసేది. మన గౌరవనీయ ప్రధాన మంత్రి, శ్రీ నరేంద్ర మోడీ మాటలలో:"ఈ గీతం భక్తి మరియు శక్తి శాశ్వత సందేశం ద్వారా దేశాన్ని ఏకతాబద్ధం చేస్తుంది. తర తరాలుగా, కోట్లాది భారతీయులు 'వందే మాతరం' పాటిస్తూ అపారమైన దేశభక్తి జ్వాలను అనుభవించారు. ఈ గీతం పదాల ద్వారా మనం ఒక ప్రాణవంతమైన, గొప్ప, ఆత్మవిశ్వాసంతో నిండిన భారతదేశాన్ని ఊహించాము."ఈ రోజు, భారత్ స్వావలంబన మరియు అభివృద్ధి మార్గంలో ధైర్యంగా అడుగులు వేస్తున్నప్పుడు, ఈ ప్రయాణాన్ని మార్గనిర్దేశం చేసే ప్రేరణ అదే ఆత్మ బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ్ ఒక శతాబ్దం మరియు సంవత్సరాల క్రితం ప్రేరేపించిన ఆత్మ, తల్లిదేశంపై గౌరవం, ప్రతి చర్యను సేవగా మార్చే సంకల్పం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, దేశం "ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్" మంత్రంతో ముందుకు పోతూ, వందే మాతరం మన ఐక్యత భావాన్ని మరింత బలపరుస్తుంది. ఈ గీతం మనకు గుర్తుచేస్తుంది. భారతదేశ నిజమైన శక్తి దాని వైవిధ్యంలో, భాషలు, సంస్కృతులు, జీవన శైలుల మధ్య సమరస్యంలో ఉందని. వందే మాతరం కేవలం తల్లిదేశానికి నమస్కారం తెలియజేసే ప్రకటన మాత్రమే కాదు, అది తల్లిదేశాన్ని రక్షించాలన్న, దానిని సుసంపన్నంగా చేయాలన్న, దాని గౌరవాన్ని నిలుపుకోవాలన్న ప్రతిజ్ఞ. ఒక రైతు తన క్షేత్రంలో కృషి చేసినప్పుడు, సైనికుడు దేశ సరిహద్దులను రక్షించినప్పుడు, ఉపాధ్యాయుడు యువ మేధావులను తీర్చిదిద్దినప్పుడు, లేదా ఒక యువకుడు నవవిద్య ద్వారా గౌరవాన్ని తీసుకొచ్చినప్పుడు, వందే మాతరం వారి కార్యాల్లో జీవంత స్వరూపం పొందుతుంది. యువత ఈ గీతంలోని ఆత్మను అంగీకరించి, దానిని వారి రోజువారీ జీవితంలో భాగంగా చేసుకోవాలి. వేగంగా మారుతున్న సాంకేతిక యుగంలో కూడా, తల్లిదేశం పట్ల ప్రేమ మరియు కర్తవ్య భావన మన హృదయాల్లో స్థిరంగా ఉంటే, వందే మాతరం శాశ్వతంగా ప్రతిధ్వనిస్తుంది. మనం ఈ అమర గీతం 150వ వార్షికోత్సవాన్ని గౌరవిస్తున్నప్పుడు, కేవలం ఒక సాహిత్య సృష్టిని మాత్రమే జరుపుకుంటున్నాం కాదంటూ, భారతదేశపు గుర్తింపును రూపొందించిన జాతీయ చైతన్య మూలాన్ని శ్రద్ధాభావంతో నమస్కరిస్తున్నాం. ఈ గీతం మనకు గుర్తుచేస్తుంది. తల్లిదేశం ఒక భావనాత్మక సంకలిత భావంకాదు, అది జీవిస్తున్న శక్తి. ఆమెకు గౌరవం చూపడం జీవన అత్యున్నత కృత్యాలలో ఒకటిగా ఉంటుంది. వందే మాతరం మనకు తెలియజేస్తుంది. దేశభక్తి కేవలం క్షణిక భావోద్వేగం కాదు, అది జీవనాంతా భక్తి మరియు కర్తవ్య క్రియ. వందే మాతరం

**యోగి ఆదిత్యనాథ్, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి**

# 467 వికెట్లు తీసినా నోప్లేస్



స్వదేశంలో సౌతాఫ్రికాతో ఆడనున్న టెస్టు సిరీస్కు భారత జట్టును బీసీసీఐ బుధవారం ప్రకటించింది. శుభ్మన్ గిల్ నాయకత్వంలోని 15 మందితో కూడిన జట్టును బీసీసీఐ అనౌన్స్ చేసింది. అయితే కొన్ని నెలలుగా జట్టుకు దూరంగా ఉంటున్న సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి మరోసారి నిరాశే మిగిలింది. అతడిని సెలక్టర్లు ఈ సిరీస్కు కూడా పక్కన పెట్టేశారు. గాయం నుంచి కోలుకున్నప్పటికీ షమీకి వరుసగా నాలుగో టెస్టు సిరీస్లోనూ చోటు దక్కలేదు.

**రంజీలో రాణించినా :** జాతీయ జట్టులో స్థానం కోల్పోయిన షమీ ప్రస్తుతం రంజీల్లో ఆడుతున్నాడు. బంగాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న షమీ ఆడిన రెండు మ్యాచ్లోనూ రాణించాడు. నాలుగు ఇన్నింగ్స్లో షమీ 15 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. దీంతో షమీ ఈసారి జట్టులోకి రావడం పక్కా అని అభిమానులు అనుకున్నారు. సౌతాఫ్రికా టెస్టు సిరీస్లో షమీ పేరు ఉండడం ఖాయమని భావించారు. కానీ మరోసారి అతడికి నిరాశ ఎదురైంది. ఈసారి కూడా సెలక్టర్లు మొండి చేయి చూపారు.

**ఆఖరి మ్యాచ్ అదే :** 2023 నవంబర్లో జరిగిన వన్డే ప్రపంచ కప్ ఫైనల్ తర్వాత షమీ గాయంతో జట్టుకు దూరమయ్యాడు. చాలా కాలం క్రికెట్కు దూరంగా ఉన్న అతడు ఈ ఏడాది వన్డే సిరీస్లోనే రీ ఎంట్రీ ఇచ్చాడు. మార్చిలో దుబాయ్ లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ప్రచారంలో భాగమయ్యాడు. ఇక దుబాయ్ వేదికగా మార్చి నెలలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో షమీ చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ఇక టెస్టుల్లో అయితే షమీ 2023లో ఆస్ట్రేలియాపై తన చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు.

**లోనూ బెంచ్కే!**

గతేడాది సన్రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ షమీని మెగావేలంలో భారీ ధరకే కొనుగోలు చేసింది. అయితే 2025 ఐపీఎల్లో ప్రారంభంలో పలు మ్యాచ్లో షమీ బరిలోకి దిగినా, ఆ తర్వాత బెంచ్కు పరిమితమయ్యాడు. దీంతో అతడు ఫిట్నెస్ సమస్యలు ఎదుర్కొంటున్నాడమో అన్న ప్రచారం సాగింది. ఇక ఆ తర్వాత జూన్లో ఇంగ్లాండ్ పర్యటనకు షమీని ఎంపిక చేయలేదు.

ఇక రిటైర్మెంటేనా?

వరుస సిరీస్లకు షమీ ఎంపిక కాకపోవడంతో అసలు అతడు ఇప్పట్లో జట్టులోకి వస్తాడా? అని ఫ్యాన్స్ అంటున్నారు. ఎందుకంటే ప్రస్తుతం షమీ వయసు 36ఏళ్లు. ఈ ఏడాది భారత్ ఆడనున్న ఆఖరి టెస్టు సిరీస్ ఇదే. సుదీర్ఘ ఫార్మాట్లో టీమ్ఇండియా ఆడేది మళ్లీ వచ్చే ఏడాదే. 2026 జూలై-ఆగస్టులో భారత్ శ్రీలంకతో, ఆ తర్వాత న్యూజిలాండ్తో టెస్టు సిరీస్లు ఆడనుంది. ఈ లెక్కన అతడు జట్టులోకి రావలంటే ఐపీఎల్లో అదిరే ప్రదర్శన చేయాల్సిందే. లేదంటే జట్టులోకి రావడం ఇక కష్టమే! ఈ క్రమంలోనే అతడు రిటైర్ అవుతాడని సోషల్ మీడియాలో ప్రచారం ప్రారంభమైంది.కాగా, 2013లో షమీ అంతర్జాతీయ అరంగేట్ర చేశాడు. ఈ 12ఏళ్ల కెరీర్లో అతడు టెస్ట్, వన్డే, టీ20ల్లో మొత్తం 197 మ్యాచ్లు ఆడాడు. ఈ మూడు ఫార్మాట్లలో కలిపి అతను 467 వికెట్లు (టెస్టుల్లో 229, వన్డేల్లో 206, టీ20ల్లో 27) పడగొట్టాడు.

**పంత్ వచ్చేశాడోచ్!**

ఇక నాలుగు నెలల విరామం తర్వాత రిషభ్ పంత్ మళ్లీ జట్టులోకి రానున్నాడు. ఈ సంవత్సరం జూన్లో ఇంగ్లాండ్ సిరీస్లో గాయపడ్డ పంత్ పూర్తిగా కోలుకొని ఇప్పుడు ఇండియా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. సౌతాఫ్రికా జట్టుతో అనధికార టెస్టు మ్యాచ్ ఆడుతున్నాడు. దీంతో అతడిని సెలక్టర్లు సౌతాఫ్రికా టెస్టుకు ఎంపిక చేశారు.

**సౌతాఫ్రికా టెస్టు సిరీస్కు టీమ్ఇండియా :** శుభమన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, ఆకాశ్ దీప్

# మహిళా జట్టుతో ముర్ము



తొలిసారి వన్డే ప్రపంచకప్ సాధించిన భారత మహిళా క్రికెటర్లు గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిశారు. నేడు రాష్ట్రపతి భవన్కు వెళ్లిన టీమ్ఇండియా సభ్యులు ప్రథమ పౌరురాలితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రపంచకప్తో సరికొత్త చరిత్ర సృష్టించిన అమ్మాయిలను ద్రౌపదీ ముర్ము అభినందించారు. యువ తరానికి ముఖ్యంగా బాలికలకు రోల్ మోడల్ నిలిచారని ప్రశంసించారు."మన అమ్మాయిల జట్టు భారత మహిళా క్రికెట్ను భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని విశ్వసిస్తున్నా. క్రికెట్ ప్రయాణంలో మీరు ఎన్నో కఠిన సవాళ్లను ఎదుర్కొని ఉంటారు. అవన్నీ దాటుకుని ఇప్పుడు ఈ స్థాయికి రావడం ఆనందంగా ఉంది. మీరు సాధించిన ఈ విజయాన్ని కోట్లాది మంది భారతీయులు వేడుకగా చేసుకున్నారు. ఈ జట్టు భారత వైవిధ్యతను ప్రతిబింబిస్తోంది. విభిన్న ప్రాంతాలు.. భిన్న పరిస్థితులు.. విభిన్న సామాజిక నేపథ్యాలు ఉన్న వారంతా ఒక జట్టుగా సమష్టి విజయం సాధించారు. రాబోయే తరాలకు మీరంతా స్ఫూర్తిదాయకంగా నిలిచారు" అని రాష్ట్రపతి ప్రశంసించారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులంతా సంతకాలు చేసిన జెర్సీని కెప్టెన్ హర్మన్ప్రీత్ రాష్ట్రపతికి బహూకరించింది.

సర్.. మీ స్కిన్కేర్ రహస్యం ఏమిటి ?: ప్రధానిని అడిగిన హర్లీన్ డియోల్ భారత మహిళల జట్టు సభ్యులు, ప్రధాన కోచ్ అమోల్ మజుందార్ బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వారిని ప్రధాని అభినందించారు. టోర్నీలో మూడు మ్యాచ్ల్లో ఓడిపోయిన తర్వాత భారత జట్టు పుంజుకున్న తీరును ఆయన మెచ్చుకున్నారు. ఫిట్ ఇండియా సందేశాన్ని జనాల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ప్రధాని క్రికెటర్లను కోరారు. ఊబకాయ సమస్య పెరిగిపోతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలకు వెళ్లి క్రీడలను ఎంచుకునేలా యువతకు ప్రోత్సాహన్నివ్వాలని మోదీ సూచించారు.

# ఐపీఎల్ 2026 కాస్ట్లీ ప్లేయర్ కామెరాన్



ఐపీఎల్ 2026 మినీ వేలానికి రంగం సిద్ధమవుతోంది. అయితే, ఈసారి ఎవరిపై కోట్ల వర్షం కురవనుంది, ఐపీఎల్ హిస్టరీ మార్చే జాక్ పాక్ కొట్టేది ఎవరో తెలుసుకోవాలని అంతా కోరుకుంటున్నారు. ఈ క్రమంలో ఇద్దరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.ఐపీఎల్ 2026 వేలంలో అత్యంత కాస్ట్లీ ప్లేయర్స్ ఈ ఇద్దరే. హిస్టరీ బ్రేక్ చేసే లిస్టో టీమిండియా బ్యాడ్లక్ ప్లేయర్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఘనంగా ముగిసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఉత్కంఠభరితమైన ఫైనల్లో పంజాబ్ కింగ్స్ను ఓడించి టైటిల్ను గెలుచుకుంది. కానీ, అనేక జట్లు ప్లేఆఫ్లకు కూడా చేరుకోలేకపోయాయి. అయితే, ఐపీఎల్ 2026 వేలం డబ్బుల వర్షం కురిపిస్తోంది. ఈ లిస్టో ఇద్దరు ఆటగాళ్ల జాతకం మారనున్నట్లు తెలుస్తోంది. ఈ జాబితాలో మొదటి పేరు ఆస్ట్రేలియాకు చెందిన కామెరాన్ గ్రీన్ కావడం విశేషం. ఫ్రాంచైజీలు ఈ ఆస్ట్రేలియా ఆటగాడి కోసం కోట్లు ఖర్చు చేయడానికి వెనుకాడదం లేదు. ఏ జట్టు అతన్ని సొంతం చేసుకోవడానికి ఆసక్తి చూపుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

# ఏపీలో ఖేలో ఫుట్‌బాల్

- ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ ఉద్యమానికి శ్రీకారం
- వైజాగ్ నుంచి బయలుదేరిన టైగర్స్ ఐకెఎఫ్ స్కౌట్ ఆన్‌వీల్స్




తీరప్రాంత నగరం విశాఖపట్నం నుండి, టైగర్ క్యాపిటల్ మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మద్దతుతో, ఇండియా ఖేలో ఫుట్బాల్ "టైగర్ ఐకెఎఫ్ స్కౌట్ ఆన్ వీల్స్" కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా భారత ఫుట్బాల్ చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఈ 45 రోజుల ఫుట్బాల్ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ అంతటా ఆశ, ప్రతిభ, మరియు సాధికారతను పునరుద్ధరించే లక్ష్యంతో సాగనుంది.ఈ ప్రారంభ కార్యక్రమం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా 160 మందికి పైగా యువ క్రీడాకారులు ఫుట్బాల్ ట్రయల్స్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు, అలాగే 360 అవగాహన ప్రచారంలో భాగమయ్యారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్లో కెరీర్ అవకాశాలు, బాలికల ఆరోగ్యం మరియు శ్రేయస్సు, అలాగే టైగర్ క్యాపిటల్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల కోసం ఆర్థిక అక్షరాస్యత వర్క్షాపులు నిర్వహించబడ్డాయి. విశ్వవిద్యాలయ ప్రాంగణం ఉత్సాహం మరియు ఉత్సుకతతో నిండిపోయింది, ఫుట్బాల్ కేవలం ఒక క్రీడగా మాత్రమే కాకుండా అవకాశాలు, ఆత్మవిశ్వాసం మరియు సాధికారతకు దారితీసే మార్గాన్ని ప్రతిబింబించింది.వైజాగ్ నుండి ప్రారంభమైన "స్కౌట్ ఆన్ వీల్స్" వ్యాన్, ప్రాప్యత మరియు అవకాశానికి ప్రతీకగా నిలుస్తోంది. వచ్చే 45 రోజుల పాటు, ఇది ఏడు ప్రధాన నగరాలు మరియు పది పట్టణాల గుండా ప్రయాణించి, ఫుట్బాల్ ట్రయల్స్, అవగాహన క్లినిక్లు, మరియు సమాజ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనుంది. విశాఖపట్నం నుండి తిరుపతి వరకు సాగనున్న ఈ యాత్ర, వేలాది మంది యువ ఆటగాళ్లు, తల్లిదండ్రులు మరియు స్థానిక సమాజాలతో మమేకమవుతుంది. వీరిలో అనేకమందికి ఇది మొదటిసారిగా ఫుట్బాల్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశంగా మారనుంది.ఆంధ్రప్రదేశ్ ఇప్పటివరకు భారత ఫుట్బాల్ అభివృద్ధిలో పెద్దగా గుర్తింపు పొందలేదు. కానీ ఐకెఎఫ్ మాత్రం సంఖ్యల్లో కనిపించని సామర్థ్యాన్ని చూసింది. "ఇక్కడ అపారమైన సహజ ప్రతిభ ఉంది," అని మిస్టర్. ఫణి భూషణ్, వ్యవస్థాపకుడు, ఇండియా ఖేలో ఫుట్బాల్ అన్నారు. "మేము ర్యాంకింగ్స్ ఆధారంగా కాదు, వాంఛ, పట్టుదల మరియు ఎదగాలనే తపన ఆధారంగా ముందుకెళ్తాం. ఆంధ్రప్రదేశ్ భారత ఫుట్బాల్ పటంలో ఒక గుర్తింపుగా కాకుండా, ఒక ప్రేరణాత్మక ఉద్యమంగా నిలవాలి."ఈ ప్రచారం మూడు ముఖ్య భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది ఎ ఆర్థిక అక్షరాస్యత మరియు కెరీర్ సిద్ధత వర్క్షాప్లకు నాయకత్వం వహించిన టైగర్ క్యాపిటల్, స్థానిక వ్యాప్తిని బలోపేతం చేస్తూ రాష్ట్ర యువత స్ఫూర్తిని ప్రోత్సహించిన ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, మరియు ఆశ, మార్పు కథలను ప్రతి గమ్యస్థానంలోనూ ప్రజలతో పంచుకుంటున్న రాజ్ న్యూస్.ఈ చొరవలో టైగర్ క్యాపిటల్ పాత్రపై మాట్లాడుతూ, మిస్టర్. గౌరవ్ గుప్తా, వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ, టైగర్ క్యాపిటల్: "ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ఆర్థిక స్వేచ్ఛ ద్వారా కమ్యూనిటీలను శక్తివంతం చేయడం.ఈ ప్రచారం సందర్భంగా మా బ్రాంచ్ వాలంటీర్లు తల్లిదండ్రులు మరియు ఆటగాళ్లతో నేరుగా మమేకమై, ఆర్థిక అక్షరాస్యత, యువతకు అప్రెంటిస్షిప్లు మరియు కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలను అందించడానికి కృషి చేస్తున్నారు. ఇది కేవలం రుణాల గురించి కాదు, కుటుంబాలకు 'కలలు కనే స్వేచ్ఛ' ఇవ్వడం గురించినది," అని గుప్తా వివరించారు.ప్రచారం యొక్క ప్రతి స్టాప్లో బాలురు మరియు బాలికల కోసం ఫుట్బాల్ ట్రయల్స్ మరియు క్లినిక్లు, ఫుట్బాల్ మరియు జీవిత మార్గాలపై కెరీర్ 360 వర్క్షాప్లు, బాలికల సాధికారత సెషన్లు మరియు తల్లిదండ్రుల భాగస్వామ్య కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఆటగాళ్ల మొత్తం డేటా, %×ఖఖీ% యొక్క సాంకేతిక భాగస్వామి అయిన మైఫస్టిక్ ద్వారా డిజిటల్గా సమీకరించబడింది, ఇది పారదర్శక స్కౌటింగ్ మరియు దీర్ఘకాలిక ప్రతిభ ట్రాకింగ్ను నిర్ధారిస్తుంది.వైజాగ్లో ప్రారంభమైన తరువాత, టైగర్ స్కౌట్ ఆన్ వీల్స్ ప్రచారం నవంబర్ 2న రాజమండ్రి చేరుకుంది, అక్కడ భారీ సంఖ్యలో మహిళా క్రీడాకారిణులు పాల్గొనడం ద్వారా ఈ ప్రాంతంలో మహిళల ఫుట్బాల్ అభివృద్ధికి కీలక ముందడుగు వేసింది. 100 మందికి పైగా క్రీడాకారులు ట్రయల్స్లో పాల్గొనగా, 360 అవగాహన ప్రచారంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజ సభ్యులు చురుకుగా పాల్గొని, ఫుట్బాల్ ద్వారా అవకాశాలు మరియు సాధికారతపై అవగాహన పెంచారు.ఈ చొరవకు ఒక ప్రత్యేకమైన స్పర్శను జోడిస్తూ, భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ , వైజాగ్ మరియు రాజమండ్రి ఈవెంట్ల నుండి అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన వారికి పర్యావరణ అనుకూల ఇ-సైకిళ్లను బహుమతిగా అందించింది." లో, చురుకైన మరియు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచుకోవడంలో తదుపరి తరానికి ప్రేరణ ఇవ్వడం పట్ల మేము ఆత్మీయంగా కట్టుబడి ఉన్నాము. ఇండియా ఖేలో ఫుట్బాల్లో మా భాగస్వామ్యం ద్వారా, యువ అథ్లెట్లు తమ పరిమితులను అధిగమించి, తమ కలల దిశగా ధైర్యంగా అడుగులు వేయాలని ప్రోత్సహించాలనుకుంటున్నాము. అత్యుత్తమ ప్రదర్శకులకు మా ఎలక్ట్రిక్ సైకిళ్లను బహుమతిగా అందించడం ద్వారా, వారు మైదానంలో చూపించే అదే శక్తి మరియు ఉత్సాహంతో ప్రపంచాన్ని అన్వేషించాలనే స్ఫూర్తి కలిగించాలని మేము కోరుకుంటున్నాము ఎ ఈ క్రమంలో స్థిరత్వం, వినోదం, మరియు ప్రేరణను సమన్వయపరుచుకుంటూ," అని మిస్టర్. కునాల్ గుప్తా, సహ వ్యవస్థాపకుడు %ఇ జఙబూ, అన్నారు.వినూత్న ఆన్లైన్ లెర్నింగ్ సిస్టమ్ల ద్వారా విద్య మరియు క్రీడలను సమతుల్యం చేసే మార్గాలను శ్రీ సంజు, ప్రోస్ ఎద్యు వ్యవస్థాపకుడు ప్రత్యేక సెషన్ను నిర్వహించారు. అవగాహన ప్రచారంలో భాగంగా జరిగిన ఈ సెషన్లో, ఆయన మాట్లాడుతూ, "ప్రోస్ ఎద్యు కోర్సులు ప్రత్యేకంగా యువ అథ్లెట్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపకల్పన చేయబడ్డాయి. వీటి ద్వారా విద్యార్థులు తమ విద్యా మరియు క్రీడా లక్ష్యాలను ఒకదానితో రాజీ పడకుండా రెండింటినీ కొనసాగించగలరు" అని ఆయన హైలైట్ చేశారు.ఫుట్బాల్ జీవితాలను మార్చగలదని నిరూపించడం-రైతు బిడ్డ అందరిలాగానే పెద్ద కలలను కనగలరని, తల్లిదండ్రులు క్రీడను నిజమైన వృత్తి మార్గంగా చూడగలరని, అబ్బాయిల మాదిరిగానే అమ్మాయిలు కూడా మైదానంలో ఉండగలరని చూపించడం ఈ ఉద్యమం యొక్క ప్రధాన దృష్టి. 45 రోజుల్లో, ఈ ప్రచారం ఏడు నగరాలకు చేరుకోవడం, 5,000 మందికి పైగా తల్లిదండ్రులు మరియు కమ్యూనిటీ సభ్యులను నిమగ్నం చేయడం, 1,500 మంది ఆటగాళ్లను స్కౌట్ చేయడం, 500 మంది బాలికలను శక్తివంతం చేయడం మరియు మీడియా, డిజిటల్ మరియు గ్రౌండ్ యాక్టివేషన్ల ద్వారా 15 మిలియన్లకు పైగా ముద్రలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.భారతదేశంలోని అతిపెద్ద ఫైజిటల్ ఫుట్బాల్ స్కౌటింగ్ మరియు కెరీర్ ఎకోసిస్టమ్ అయిన ఇండియా ఖేలో ఫుట్బాల్ ) ఇప్పటివరకు 297 పట్టణాలను కవర్ చేసి, 35,000 మందికి పైగా ఆటగాళ్లను నిమగ్నం చేసింది, అలాగే -లీగ్ మరియు అంతర్జాతీయ అకాడమీల్లో ప్లేస్మెంట్లను సులభతరం చేసింది. దాని నినాదానికి అనుగుణంగా ఎ "అప్ ఖేలో, మౌకా హమ్ దేంగే" ఎ ప్రతి ఆటగాడికి, వారి నేపథ్యాన్ని పక్కనపెట్టి, ఎదగడానికి న్యాయమైన అవకాశాలు అందించే మార్గాలను సృష్టిస్తోంది.ప్రస్తుతం, స్కౌట్ ఆన్ వీల్స్ ప్రచారం ఆంధ్రప్రదేశ్ అంతటా తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. రాబోయే వారాల్లో ఇది మరిన్ని పట్టణాలు, ఆటగాళ్లు, కుటుంబాలను చేరుకుంటూ, ఫుట్బాల్ పర్యావరణ వ్యవస్థలో భాగమవ్వడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తూనే ఉంటుంది. ఈ స్ఫూర్తిదాయక ఉద్యమం నవంబర్ 30 నాటికి తిరుపతిలో ముగియనుంది, రాష్ట్రవ్యాప్తంగా ఫుట్బాల్ మరియు కమ్యూనిటీ సాధికారతకు చిహ్నంగా నిలుస్తుంది.

# నాలుగో టీ20 భారత్‌దే



క్వీన్స్‌లాండ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20లో 48 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో వెళ్లింది. భారత్ నిర్దేశించిన 168 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక కంగారూలు చతికలపడ్డారు.లక్ష్య ఛేదనలో ఆసీస్ 18.2 ఓవర్లలో 119 పరుగులకే కుప్పకూలింది. ఆసీస్ ఓపెనర్లు మిచెల్ మార్ష్(30), మాథ్యూ షార్ట్(25) ఘనమైన ఆరంభాన్ని ఇచ్చినప్పటికీ మిడిలార్డర్ విఫలం కావడంతో ఆస్ట్రేలియా ఓటమి చవిచూడాల్సి వచ్చింది. అక్షర్ మ్యాజిక్..భారత స్పిన్నర్ అక్షర్ పటేల్ బంతితో మ్యాజిక్ చేశాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 20 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లను పడగొట్టాడు. అక్షర్ దూకుడుగా ఆడుతున్న షార్ట్‌ను బౌల్డ్ చేసి భారత్‌కు తొలి వికెట్‌ను అందించాడు. అతడితో పాటు శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్ రెండు, వరుణ్ చక్రవర్తి, బుమ్రా అర్ష్‌దీప్ సింగ్ తలా వికెట్ సాధించారు.రాణించిన గిల్.అంతకుముందు బ్యాటింగ్ టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ 46 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కానీ అతడు 120 కంటే తక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఇక గిల్‌తో పాటు అభిషేక్ శర్మ(28), అక్షర్ పటేల్(21) రాణించారు.ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా మూడేసి వికెట్లతో సత్తాచాటారు. ఇక ఇరు జట్ల మధ్య ఐదో టీ20 బ్రిస్బేన్ వేదికగా శనివారం జరగనుంది. ఈ మ్యాచ్‌లో భారత్ విజయం సాధిస్తే 3-1తో సిరీస్ సొంతం? చేసుకుంటుంది. ఒకవేళ ఓడిపోతే 2-2 సిరీస్ సమంగా ముగుస్తుంది.భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్ల %%20 ఇంటర్నేషనల్ సిరీస్లో నాల్గవ మ్యాచ్ నేడు జరుగుతోంది. ఈ మ్యాచ్లో ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. దీంతో టీమ్ ఇండియా మొదట బ్యాటింగ్ ప్రారంభించనుంది. సిరీస్ ప్రస్తుతం మూడు మ్యాచ్ల తర్వాత 1-1 సమంగా ఉండటంతో ఈ మ్యాచ్ ఫలితం అత్యంత కీలకం కానుంది. ఈ పోరులో గెలిచే జట్టు సిరీస్ను కోల్పోకుండా ఉండే అవకాశం లభిస్తుంది. అంటే కనీసం 2-2తో సిరీస్ సమంగా ముగిసే అవకాశం ఉంటుంది. ఓడిపోయిన జట్టు మాత్రం సిరీస్ గెలిచే అవకాశాన్ని పూర్తిగా కోల్పోతుంది. ఈ నేపథ్యంలో ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగనుందని అభిమానులు భావిస్తున్నారు.



# పొంగల్‌కి తలైవా

కమల్ హాసన్ ప్రజెంట్స్, సూపర్‌స్టార్ రజనీకాంత్, సుందర్ సి 173 అనౌన్స్‌మెంట్, 2027 పొంగల్ కి గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా, కమల్ హాసన్ నిర్మాణ సంస్థ రాజ్‌కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ పతాకం బ్యానర్ పై భారత సినీ రంగంలో మైలు రాయిగా నిలిచే మహత్తరమైన ప్రాజెక్ట్ ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి సుందర్ సి దర్శకత్వం వహిస్తున్నారు.ఇది ఇద్దరు మహానటుల మధ్య ఐదు దశాబ్దాల స్నేహం, సహోదర బంధాన్ని సెలబ్రేట్ చేసుకునే బిగ్ సినిమాటిక్ ఈవెంట్. రజనీకాంత్ కమల్ హాసన్‌ల అనుబంధం తరతరాల కళాకారులకు, ప్రేక్షకులకు స్ఫూర్తినిస్తుంది.రాజ్‌కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ 44 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పురస్కరించుకొని రూపొందుతున్న 173 సూపర్‌స్టార్ రజనీకాంత్ మాగ్నటిక్ స్క్రీన్ పవర్, సుందర్ సి డైరెక్షన్ కలిపి ప్రేక్షకులకు విశేషమైన అనుభూతిని అందించబోతుంది.కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం రెడ్ జెయింట్ మూవీస్ ద్వారా పొంగల్ 2027 సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది.

# ‘ఫంకీ’ నవ్వుల తుఫాను



మాస్ కా దాస్ విశ్వక్ సేన్, కె.వి. అనుదీప్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ‘ఫంకీ’ ఏప్రిల్ 3, 2026న విడుదల వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో రూపొందుతోన్న చిత్రం ‘ఫంకీ’. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్ర విడుదల తేదీ వచ్చేసింది. ఇటీవల విడుదలైన టీజర్‌కు ప్రేక్షకులు ఇచ్చిన అద్భుతమైన స్పందనతో ఉత్సాహంలో ఉన్న ‘ఫంకీ’ చిత్ర బృందం, ఈ సినిమాను 2026 ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. టీజర్ తో వినోదాల విందుకి హామీ ఇచ్చిన ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. అందరూ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న వినోదభరిత చిత్రాలలో ఒకటిగా ‘ఫంకీ’ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ‘ఫంకీ’ సినిమా కోసం స్వచ్ఛమైన వినోదాన్ని అందిస్తూ, ప్రేక్షకులను నవ్వులతో ముంచెత్తే అద్భుతమైన బృందం ఒకచోట చేరింది. దర్శకుడు కె.వి. అనుదీప్ తన శైలి కామెడీ విందుతో తిరిగి వచ్చారు. ఈసారి రెట్టింపు నవ్వులతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడానికి సిద్ధమవుతున్నారు. అనుదీప్ దర్శకత్వం అంటే వినోదం ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. ‘జాతిరత్నాలు’ సినిమాతో సంచలనాలు సృష్టించిన ఆయన.. మరోసారి విభిన్నమైన కథాంశం, కట్టిపడేసే హాస్యంతో ప్రేక్షకుల మనసు దోచుకోనున్నారు.

‘ఫంకీ’ చిత్రంలో విశ్వక్ సేన్ సినీ దర్శకుడి పాత్రను పోషిస్తుండటం విశేషం. కొత్త లుక్, కొత్త యాటిట్యూడ్‌తో ప్రేక్షకులను సరికొత్తగా అలరించనున్నారు. ఇప్పటికే టీజర్‌లో ఆయన నటన, ఎనర్జీ, కామెడీ టైమింగ్ కి ప్రశంసల వర్షం కురిసింది. ఈ సినిమాలో కయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్నారు. టీజర్ లో తన అందంతో కట్టిపడేశారు. తెరపై విశ్వక్-కయాదు జోడి కొత్తగా, అందంగా కనిపిస్తూ.. యువత మనసు దోచుకుంటోంది. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో సంగీతం ఈ చిత్రానికి అదనపు ఆకర్షణగా నిలవనుంది. అద్భుతమైన గీతాలు, నేపథ్య సంగీతంతో భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకి ప్రధాన బలంగా నిలవనున్నారు.

శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఎక్కడా రాజీ పడకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాలను అందించిన నిర్మాణ సంస్థల నుంచి వస్తున్న సినిమా కావడంతో, ‘ఫంకీ’పై సహజంగానే అంచనాలు ఎక్కువగా ఉంటాయి. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ‘ఫంకీ’ చిత్రం ప్రేక్షకులకు నవ్వుల విందుని అందిస్తుందని చిత్ర బృందం హామీ ఇచ్చింది.

# భిన్నమైన చిత్రంగా టాక్సిక్



‘టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్’ ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్ మీద చూడనటువంటి భిన్నమైన చిత్రంగా ఉంటుంది – రుక్మిణి వసంత్ ఇండియన్ సినిమా హద్దుల్ని చెరిపేసి, అంతర్జాతీయ స్థాయిలో మన సత్తాను చాటేందుకు రాకింగ్ స్టార్ యష్ ప్రస్తుతం ‘టాక్సిక్ – ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్’ పనుల్లో బిజీగా ఉన్నారు. యాక్షన్-ప్యాక్డ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం మార్చి 19, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశ బెంగళూరులో జరుగుతోంది. నూతన సంవత్సరం సందర్భంగా జనవరిలో భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. వచ్చే ఏడాది రిలీజ్ కానున్న చిత్రాల్లో ఆడియెన్స్ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్‌ల్లో ‘టాక్సిక్’ ఒకటిగా నిలుస్తుంది. క్రేజీ అండ్ సెన్సేషనల్ హీరోయిన్ రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో జరిగిన చిట్ చాట్‌లో ‘టాక్సిక్’ గురించి ఆమె ప్రస్తావించారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం పట్ల రుక్మిణి వసంత్ తన ఉత్సాహంగా ఉన్నానంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆమె మాటల్లో చెప్పాలంటే.. “టాక్సిక్’ అనేది ఇప్పటివరకు కన్నడ లేదా భారతీయ సినిమాల్లో మనం చూసిన వాటన్నంటికంటే భిన్నంగా ఉంటుంది. ఇది రా అండ్ రస్టిక్‌గా ఎన్నో లేయర్స్‌తో అద్భుతంగా ఉండబోతోంది. దర్శకురాలు గీతు విజన్ ఎంతో బోల్డ్‌గా ఉంటూనే.. అదే సమయంలో ఎంతో హృద్యంగానూ ఉంటుంది’ అంటూ రుక్మిణి చెప్పిన మాటలతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. కన్నడ, ఆంగ్ల భాషలలో చిత్రీకరించబడుతున్న ఈ భారీ సినిమా తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషలలో అనువాదం చేసిన రిలీజ్ చేస్తున్నారు. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ, యష్ సంయుక్తంగా నిర్మిస్తున్న ‘టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్’ చిత్రానికి అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన మేకర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సన్‌డాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జాతీయ అవార్డు, గ్లోబల్ ఫిల్మ్ మేకింగ్ అవార్డుతో సహా అనేక ప్రశంసలను అందుకున్న గీతు మోహన్‌దాస్ మరోసారి వండర్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు.

# యూనిక్ సీట్‌ఎడ్జ్ థ్రిల్లర్ ‘ఆర్యన్’



‘ఆర్యన్’ యూనిక్ సీట్‌ఎడ్జ్ థ్రిల్లర్. తమిళ్ లో సూపర్ హిట్ అయ్యింది. తెలుగు ఆడియన్స్ కి కూడా ఖచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది: ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో హీరో విష్ణు విశాల్

విష్ణు విశాల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ‘ఆర్యన్’, ప్రవీణ్ కె దర్శకత్వంలో విష్ణు విశాల్ స్టూడియోజ్, శుభ్రా, ఆర్యన్ రమేష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రేష్ట్ మూవీస్ అధినేత సుధాకర్ రెడ్డి ఈ సినిమాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో విడుదల చేయనున్నారు. ఇప్పటికే తమిళ్ లో విడుదలైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకుంది. నవంబర్ 7న తెలుగులో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో హీరో విష్ణు విశాల్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. తెలుగు ఆడియన్స్ అందరికీ నా హృదయపూర్వక నమస్కారం. మీరు నా సినిమాలు రాక్షసన్, ఎఫ్ఐఆర్, మట్టి కుస్తీ చాలా ప్రేమతో సపోర్ట్ చేశారు. రాక్షసన్ స్ట్రాంగ్ థ్రిల్లర్. ఎఫ్ఐఆర్ యాక్షన్ ఎమోషనల్ జర్నీ. మట్టి కుస్తీ ఫన్ ఎంటర్టైనర్. ఇప్పుడు ఆర్యన్ తో మళ్ళీ మీ ముందుకు వస్తున్నాను. యూనిక్ థ్రిల్లర్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది. తెలుగు ఆడియన్స్ నాకు ఎప్పుడు చాలా గొప్ప ప్రేమను అందించారు.మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇలాంటి సినిమా చేయడం చాలా చాలెంజింగ్. తప్పకుండా ఆడియన్స్ కి సీట్ ఎడ్జ్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది. ఈ సినిమా తమిళ్ లో చాలా అద్భుతమైన విజయాన్ని సాధించింది. తెలుగు ఆడియన్స్ కూడా ఈ సినిమా నచ్చుతుందని కోరుకుంటున్నాను. డిస్ట్రిబ్యూటర్స్ శ్రేష్ఠ మూవీస్ సుధాకర్ గారికి, మా ఫ్రెండ్ నితిన్ గారికి థాంక్యూ. మా టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

# డివైన్ నేచురల్ ఎలిమెంట్స్ ఆడియన్స్‌ని థ్రిల్ చేస్తాయి



నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మించారు. ఈ చిత్రంలో శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషించారు. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సుధీర్ బాబు అరోరా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

జటాధర కథ ఫస్ట్ టైం మీ దగ్గరికి వచ్చినప్పుడు ఎలా ఫీలయ్యారు?

-చిన్నప్పుడు మనం జానపద, చందమామ కథలు వినుంటాం.’ బ్యాంకులో లేని సమయంలో ధనాన్ని భూమిలో పాతి ఒక బంధనం వేసి దానికి ఒక పిశాచి కాపలాగా ఉంటుంది’ అని ప్రచారంలో ఒక కథ ఉండేది. ఈ కథకు అలాంటి ఒక జానపదం ఆధారం. అలాంటి కథని ప్రజెంట్ టైం లోకి వచ్చి తీసుకొచ్చి చాలా ఇంట్రెస్టింగ్గా ప్రజెంట్ చేశారు.

-సినిమాలో డిఫరెంట్ ప్లేయర్స్ ఉంటాయి. బాలీవుడ్ స్త్రీ సినిమా వచ్చింది. నిజానికి అది మన సౌత్ ఇండియాలో ‘ఓ స్త్రీ రేపు రా’ అన్న జానపదం లాంటి కథ. ఈ కథ విన్నప్పుడు కూడా నాకు ఇంట్రస్టింగ్ గా అనిపించింది. బిగ్ స్క్రీన్ మీద చూడదగ్గ కథ అనిపించింది.

-ఘోస్ట్ హంటింగ్, ఫ్యామిలీ ఎమోషన్, డివోషనల్, శివుడు గురించి కథలు. ఇలా చాలా లేయర్స్ వున్నాయి. అరుణాచల ప్రస్తావన కూడా వుంది. సినిమాలో ఉన్న కాన్ఫ్లిక్ట్ కి కి మన పురాణాల్లో ఉన్న కొన్ని కథలు సొల్యూషన్ గా ఈ కథను చేయడం జరిగింది.ఈ సినిమా చేయడానికి ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ నాకు చాలా ఎక్సైట్ చేసింది. యాక్షన్, ఫ్యామిలీ, మైథలాజి అన్ని ఎమోషన్స్ కుదిరిన సినిమా ఇది.

ప్రీరిలీజ్ ఈవెంట్లో మీరు చాలా ఎమోషనల్ గా మాట్లాడారు.. అలా ఎప్పుడు చెప్పలేదు కదా.. ప్రత్యేకమైన కారణం ఉందా?

-ఎప్పుడు అలా చెప్పలేదు కాబట్టి చెప్పాను( నవ్వుతూ) ఇండస్ట్రీలో చాలా మందికి తెలుసు. అయితే తెలియని వాళ్ళకి తెలుస్తుందని అలా చెప్పాను. నేను కొన్ని ఈవెంట్స్ కి కొత్తవారిని సపోర్ట్ చేయడానికి వెళుతున్నప్పుడు అక్కడ కూడా నాకు నాకైతే ఈజీగా ఉంటుంది, కొత్త వాళ్లకి ఇండస్ట్రీ బ్యాక్గ్రౌండ్ లేనివారికి కష్టం అన్న కామెంట్స్ వినిపిస్తుంటాయి. నిజానికి ఇక్కడ వాళ్లకి నాకు అందరికీ కష్టమే. ఆ ఉద్దేశంతో అలా చెప్పాను.

జటాధర మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?

-ఇందులో ఘోస్ట్ హంటర్ గా కనిపిస్తా. అయితే తనకి దెయ్యాలు వున్నాటంటే నమ్మకం వుండదు. దేవునిపై నమ్మకం వుంటుంది. సైన్స్ ని నమ్ముతాను. అలా ఎందుకనేది సినిమాలో చాలా ఆసక్తికరంగా వుంటుంది.

మైథాలజీ జానర్ సినిమాలకి చాలా మంచి రెస్పాన్స్ వస్తుంది కదా.. ఈ సినిమా చేయడానికి అదే కారణమా?

-లేదండి. ఇప్పుడున్న ట్రెండు రెండేళ్ల తర్వాత ఉంటుందో లేదో చెప్పలేం. దాన్నిబట్టి ఒక సబ్జెక్టు సెలెక్ట్ చేసుకోవడం అనేది ఉండదు. నా కెరీర్ లో ఎప్పుడూ అలా చేయలేదు. కో ఇన్సిడెంట్ ఇప్పుడీ జానర్ ట్రెండ్ లో వుంది. టీజర్ ట్రైలర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. బిజినెస్ కూడా చాలా బాగుంది. జి స్టూడియోస్ లాంటి సంస్థ నిర్మాణంలో వుంది. అంతా పాజిటివ్ గా ఉంది. ఏ, బి, సి సెంటర్ అనే తేడా లేకుండా అందరికీ నచ్చే సినిమా.

# పాత్రల మధ్య సంఘర్షణే “ది గర్ల్ ఫ్రెండ్”



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా “ది గర్ల్ ఫ్రెండ్”. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ నెల 7న హిందీతో పాటు తెలుగులో.. ఈ నెల 14న, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో ఈ చిత్రానికి పనిచేసిన ఎక్స్పీరియన్స్ తెలియజేశారు మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వహాబ్.

– తెలుగులో నేను ఒప్పుకున్న మొదటి సినిమా “ది గర్ల్ ఫ్రెండ్”. ఈ సినిమా తర్వాత ఖుషి, హాయ్ నాన్న సినిమాలు చేశాను. ఇవన్నీ ప్రేమ కథా చిత్రాలే. వీటిలో “ది గర్ల్ ఫ్రెండ్” కథలో ఇంటెన్సిటీ ఎక్కువగా ఉంటుంది. వరుసగా ప్రేమ కథా చిత్రాలకు సంగీతాన్ని అందిస్తూ వచ్చాను. ఇప్పుడు వేరే జానర్ మూవీస్ కు ఆఫర్స్ వస్తున్నాయి. కొన్ని ప్రేమ కథా చిత్రాలకు సంగీతాన్ని అందించాను అనే సంతృప్తి ఉంది.

– ఈ సినిమా రిలీజ్ అవడం లేట్ అయ్యింది. నేను ఈ సినిమాకు బీజీఎం స్టార్ట్ చేశా. అయితే కొన్ని కారణాలతో మూవీ లేట్ అవుతూ వచ్చింది. ఆ టైమ్ లో బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కు ప్రశాంత్ విహారిని తీసుకున్నారు. సాటి మ్యూజిక్ డైరెక్టర్ గా ప్రశాంత్ ఈ సినిమాకు పనిచేయడం హ్యాపీగా ఫీలయ్యా. అతను చాలా మంచి బీజీఎం ఇచ్చాడు. నేను అనుకున్న ఫీల్ అతని బీజీఎంలో కూడా కనిపించింది.

– “ది గర్ల్ ఫ్రెండ్” సినిమాలో నాలుగు సాంగ్స్ ఉంటాయి. వాటిలో నాలుగో పాట నీదే నీదే కథా రీసెంట్ గా రిలీజ్ చేశాం. ఈ పాట కంపోజింగ్ కోసం ఎక్కువ కష్టపడ్డాను. ఈ పాట చేసేముందు రాహుల్ నాకు చెప్పిందేంటంటే ఇది ప్రతి అమ్మాయి ఆంథెమ్ గా ఉండాలి, భూమా ఆంథెమ్ గా ఉండాలి అన్నారు. కష్టపడి ఈ పాట చేశా. మొత్తం ఆల్బమ్ కు రాహుల్ ఇండియన్, వెస్ట్రన్ కలిసిన మ్యూజిక్ కావాలని అడిగాడు. అందుకే మన రాగాలు, వెస్ట్రన్ ఇన్ స్ట్రుమెంట్స్ ఉపయోగించాం.

– సినిమాలో విక్రమ్, భూమా పాత్రల మధ్య ఉండే సంఘర్షణే నేను ఈ సినిమాకు మంచి పాటలు చేసేందుకు స్ఫూర్తినిచ్చింది. ఇది ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా. నేనూ ఈ సినిమా చూసి ఆలోచనలో పడ్డాను. మీరంతా మూవీ చూసి అప్రిషియేట్ చేస్తారనే నమ్మకం ఉంది. ఈ క్రెడిట్ అంతా డైరెక్టర్ రాహుల్ కే దక్కుతుంది. ఈ చిత్రంలోని పాటలన్నీ కథలో సరైన సందర్భంలో వచ్చేలా రాహుల్ డిజైన్ చేసుకున్నాడు.

– ఒక మంచి పాట చేసేందుకు ప్రతి సమయం సరైనదే. నాకు కంపోజింగ్ కు ప్రత్యేకంగా ఒక సమయం పెట్టుకోను. నాకు ఇష్టమైన మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్. ఆయన దిల్ సే సినిమా పాటలను నేను చదువుకునేప్పుడు పాడేవాడిని. ఐఫా వేడుకల్లో ఆయన సమక్షంలో నేను కంపోజ్ చేసిన హాయ్ నాన్న పాటలు పాడటం మర్చిపోలేని సందర్భం. తెలుగులో కీరవాణి ఇష్టం. అలాగే థమన్, దేవిశ్రీ ప్రసాద్, భీమ్స్...వీళ్ల మ్యూజిక్ అన్నా ఇష్టపడతాను.

– నేను సింగర్ నుంచి మ్యూజిక్ డైరెక్టర్ గా మారాను. అందుకే నా సినిమాల్లో ఒక పాటైనా పాడమని మేకర్స్ అడుగుతుంటారు.

# సంతాన ప్రాప్తిరస్తు ట్రైలర్



”సంతాన ప్రాప్తిరస్తు” సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకుని మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా – ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ లో ప్రొడ్యూసర్ దిల్ రాజు “సంతాన ప్రాప్తిరస్తు” ట్రైలర్ ప్రామిసింగ్ గా ఉంది, సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది – హీరో ఆనంద్ దేవరకొండ విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా “సంతాన ప్రాప్తిరస్తు”. ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. “సంతాన ప్రాప్తిరస్తు” సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, యంగ్ టాలెంటెడ్ హీరో ఆనంద్ దేవరకొండ అతిథులుగా “సంతాన ప్రాప్తిరస్తు” సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డైలాగ్ రైటర్ కల్యాణ్ రాఘవ్ మాట్లాడుతూ – ట్రైలర్ లో ఎంత ఎంటర్ టైన్ మెంట్ ఉందో అంతకు రెట్టింపు వినోదాన్ని సినిమాలో చూస్తారు. సినిమా చూసిన తర్వాత మళ్లీ మళ్లీ గుర్తు తెచ్చుకుని నవ్వుకునేలా సన్నివేశాలు ఉంటాయి. మా “సంతాన ప్రాప్తిరస్తు” చిత్రాన్ని మీ ఫ్రెండ్స్ ఫ్యామిలీతో కలిసి చూడాలని కోరుతున్నా. అన్నారు.

స్క్రీన్ ప్లే రైటర్ షేక్ దావూద్.జి. మాట్లాడుతూ – దిల్ రాజు గారు, ఆనంద్ దేవరకొండ గారు మా మూవీ ట్రైలర్ లాంఛ్ కు రావడం హ్యాపీగా ఉంది. ఈ రోజు నుంచే మా మూవీ ప్రేక్షకుల్లోకి వెళ్లడం మొదలవుతుందని భావిస్తున్నా. నేను, కల్యాణ్ ఈ మూవీకి బాగా స్క్రిప్ట్ చేసేలా కావాల్సినంత సపోర్ట్ మా ప్రొడ్యూసర్స్, డైరెక్టర్ ఇచ్చారు. “సంతాన ప్రాప్తిరస్తు” ఒక మంచి ఎంటర్ టైనింగ్ మూవీ. మీ అందరికీ నచ్చుతుంది. అన్నారు.డైరెక్టర్ సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ – “సంతాన ప్రాప్తిరస్తు” ఒక ప్యూర్ లవ్ స్టోరీ. ఈ కథకు ఫ్యామిలీ ఎమోషన్స్, ఎంటర్ టైన్ మెంట్ తో పాటు ఒక చిన్న సోషల్ ఇష్యూను కూడా జతచేసి రూపొందించాం. మనం బయటకు వెళ్లి చూస్తే చాలా ఫెర్టిలిటీ సెంటర్స్ కనిపిస్తున్నాయి. ప్రపంచంలో చూస్తే మన దేశంలోనే ఎక్కువ సంఖ్యలో ఫెర్టిలిటీ సెంటర్స్ ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఈ నెల 14న రిలీజ్ అవుతున్న మా చిత్రాన్ని చూసి ఆదరించాలని కోరుతున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్ నిర్వి హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ – మా టీమ్ ను బ్లెస్ చేసేందుకు వచ్చిన దిల్ రాజు గారికి, ఆనంద్ గారికి థ్యాంక్స్. ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాం.

# ‘ది గ్రేట్ ప్రీ-వెడ్డింగ్ షో’ ప్రీమియర్లకి అద్భుతమైన స్పందన

వెర్సటైల్ హీరో తిరువీర్, టీనా శ్రావ్య జంటగా ‘ది గ్రేట్ ప్రీ-వెడ్డింగ్ షో’ సినిమాను సందీప్ అగరం, అష్మిత రెడ్డి సంయుక్తంగా 7%ఆవీ% ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మించారు. ఈ చిత్రానికి రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, కల్పనా రావు సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రం నవంబర్ 7 న గ్రాండ్ విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో గురువారం నాడు ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..

హీరో తిరువీర్ మాట్లాడుతూ .. “ప్రీ వెడ్డింగ్ షో’కి సపోర్ట్ చేసిన ఇండస్ట్రీకి థాంక్స్. నవంబర్ 7న ఈ చిత్రం రాబోతోంది. ‘జార్జి రెడ్డి’, ‘మసూద’ కూడా ఇదే నెలలో రిలీజ్ అయ్యాయి. విలన్ నుంచి కో ప్రొడ్యూస్ చేసే స్థాయికి నేను ఎదిగాను. ఇచ్చిన ప్రేమ, సపోర్ట్ వల్లే ఇదంతా సాధ్యమైంది. కథ మీద, సినిమా వచ్చిన తీరు మీదున్న నమ్మకం, ధైర్యంతోనే రెండ్రోజుల ముందే ప్రీమియర్లు వేశాం. అలా నమ్మకంతో వేసిన ప్రీమియర్లకు అద్భుతమైన స్పందన వచ్చింది. మూవీకి వస్తున్న స్పందన చూస్తుంటే ఆనందంగా ఉంది. ఈ పాజిటివ్ టాక్‌ను మరింతగా జనాల్లోకి తీసుకెళ్లేలా ప్రమోషన్స్ ప్లాన్ చేస్తున్నాం. చెప్పింది చెప్పినట్టుగా తీసి రాహుల్ విజయం సాధించారు. సురేష్ గారి మ్యూజిక్ ఈ మూవీకి ప్రాణంగా నిలిచింది. మంచి చిత్రాలను ఆడియెన్స్ ఎప్పుడూ ఆదరిస్తారు. నవంబర్ 7న వస్తున్న చిత్రాలన్నీ పెద్ద విజయాన్ని సాధించాలి’ అని అన్నారు.

దర్శకుడు రాహుల్ శ్రీనివాస్ మాట్లాడుతూ .. ‘గత ఏడాది నవంబర్ 7న ఫస్ట్ షాట్ చిత్రీకరించాం. ఇప్పుడు నవంబర్ 7న సినిమాను రిలీజ్ చేస్తున్నాం. ఈ ఏడాదిలో టీం అంతా కలిసి ఫ్యామిలీలా పని చేశాం. గత రెండు నెలలుగా నేను చాలా టెన్షన్ పడ్డాను. భారీ ఓపెనింగ్స్ రావు.. జనాలు ఎలా రిసీవ్ చేసుకుంటారని అనుకుంటూ ఉండేవాడిని. కానీ ప్రీమియర్లకు అద్భుతమైన స్పందన రావడం, మీడియా, ఆడియెన్స్ నుంచి పాజిటివ్ టాక్ రావడంతో ఆనందంగా అనిపించింది. ‘ప్రీ వెడ్డింగ్ షో’ సినిమాకు ఆడియెన్స్ పెట్టే ఖర్చుకు ఏ మాత్రం నిరాశచెందరు. ఈ మూవీని ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఇలా అందరితో కలిసి చూస్తే మరింతగా నచ్చుతుంది. ఈ ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన తిరువీర్ గారికి, నిర్మాతలకు, నా టీంకి థాంక్స్’ అని అన్నారు.

నిర్మాత సందీప్ అగరం మాట్లాడుతూ .. ‘మా డైరెక్టర్ రాహుల్ నన్ను నిర్మాతగా మార్చారు. ఈ కథే మా అందరినీ వెతుక్కుంటూ వచ్చింది. నాకు ఏ మాత్రం కష్టం తెలియకుండా ఈ మూవీని రాహుల్, తిరువీర్ భుజానికి ఎత్తుకున్నారు. నేను చేసే ప్రతీ సినిమాకు సురేష్ బొబ్బిలి అన్ననే తీసుకోవాలని అనుకుంటున్నాను’ అని అన్నారు.

హీరోయిన్ టీనా శ్రావ్య మాట్లాడుతూ .. “ప్రీ వెడ్డింగ్ షో’ చిత్రానికి మీడియా మంచి సపోర్ట్ ఇస్తోంది. మాకు అండగా నిలిచిన నిర్మాతలందరికీ థాంక్స్. నాకు హేమ అనే మంచి పాత్రను ఇచ్చిన రాహుల్ గారికి థాంక్స్. తిరువీర్ గారి సహకారం నేను ఎప్పటికీ మర్చిపోను. ఈ మూవీలో నాకు సపోర్ట్ ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. సురేష్ గారి పాటలకు నేను పెద్ద ఫ్యాన్‌ని. ప్రీమియర్లకు అద్భుతమైన స్పందన వచ్చింది.’ అని అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044